REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 23-10-40 బుధవారము MADRAS, WEDNESDAY OCTOBER 23, 1940 { No. 198

WANTED

Candidates for Electrical Engineering, Radio Engineering and Radio Manufacturing, Wireless Telegraphy, and Cinematography. Short Periods. Moderate Fees. Government Recognised India's leading Institute associated with Radio Manufacturing concern. Ample practicals. Hostel accommodation. Good prospects of Railways and Government Employment. New Session commencing in November, 1940. Fully illustrated prospectus Free. Apply,
BOMBAY TECHNICAL INSTITUTE,
MAZGAON, BOMBAY—10.

కావలెను

మంచి మట్టు గుడ్డలు, సూటు గుడ్డలు, చీరలు, ఉన్ని గుడ్డలు అమ్ముటకు రూ. 100/- లు వెల జేతముమీద ఏజంట్లు కావలెను. తక్కువ వెల, మక్కని నాణెత, ఉచిత కాంపిల్సుకు వ్రాయండి.
Golden Eagle Knitting, Ludhiana.

నాజూకైన 4-వ వారము
శ్రీ దుర్గా కళామందిరము,
లెజవాడ.
18-10-40 శుక్రవారం
మొదలు

ఇందిరావారి క్రొత్త తెలుగు టాకీఫిల్ము
"ఇల్లాలు"

మిస్టర్ ఉమామహేశ్వర్, సీతాపతి రావు, రాజేశ్వరరావు, మిస్ కాంచన మాల, లక్ష్మీరాజ్యం, బాలసరస్వతి, వరలక్ష్మి వగైరా.

1000 తునుకలు

మా ప్రఖ్యాత సిల్కు మల్లిను, మీగడ తెల్పు, మెత్తగా అందముగా నుండి చాల కాలము మనునట్టి 9 గ × 54 అంగి లుండి 6 మర్యాదలకు సరిపోయే వెయ్యి తునుకలు తునుక 1-కి రూ 5/4/- చొప్పున చౌకగా అమ్ముచున్నాము. పోస్టేజి లేదు. పసందుకాకపోయినచో డబ్బు వాపసు. మద్రాసు, 'హిందూ' పత్రికా మేనేజరుగారికి ఒక తునుక మేము మోస్తరుకు పంపగా అందలి ఉద్యోగస్తులు దాని నాణెత గమనించి 18 తునుకలు తెప్పించుకొనిరి. ఒకసారి తెప్పించి చూడండి.
జాబులు ఇంగ్లీషునందే వ్రాయ ప్రార్థన.
JAGANNATH CHANANRAM,
Ludhiana. A 43.

"బ్రోలక్ పెయింటులో మాత్రమే హానికోల్ చేరియున్నది"
ఇది చాలప్రధానమైనది. ఎందుచేత ననగా ఇందుమూలమున సర్వసామాన్యమైన పెయింటులకంటె రెట్టింపుకాలము బ్రోలక్ పనిచేయును. శాశ్వతముగా నుండు లక్కరంగులకు పైనవారు వాడిట్టియు, శాస్త్రీయమైన కొయ్య సంబంధమగు నూనె ఎక్కువగా హాన్కోల్లో యున్నది.
భారతదేశ వాతావరణ స్థితులకు బ్రోలక్ చాల శ్రేష్ఠమైన పెయింటు దీని వర్ణము వెడెగు, పసులు చూపదు. పొక్కదు. బ్రోలక్ టీర్లు కాలము విసియోగపడును.

Brolac
DOUBLE PROTECTION PAINT WITH THE ENAMEL FINISH

అందమైన 40 రంగు లున్న కార్డుకు వ్రాయండి.
ADDISON & Co., LTD.,
MADRAS.

B. 1. A:

ప్రమేహారి
జీర్ణించిన సెగ, సవాయి వ్యాధులను, మచ్చలను, అతిమూత్రము, కష్టమును త్వరలో పోగొట్టును.
శ్రీకృష్ణ ఆయుర్వేదఫార్మసీ ఏలూరు

ఏజంట్లు కావలెను

మా బొమ్మల కాలెండర్లకు ఆర్డర్లు తెచ్చిపెట్టుటకు ఏజంట్లు కావలెను. సుబ్బులక్ష్మి, అశ్వత్థమ్మ, బేబిసరోజ, విజయాశ్, నబితా దేవి, నసీమ్, దేవికారాణి, శాంతాఆప్టే మున్నగు సినిమాతారలయొక్కయు, జాతీయనాయకులయొక్కయు నవీన చిత్రాలు, చారిత్రక, పౌరాణిక చిత్రాలుకలవి. ఏమాత్రం పెట్టుబడి, నష్టం లేకుండా నెలకు రూ 100/- సంపాదించండి. మా మరతులకు, ఉచితముగా నిచ్చు అందమైన కాంపెల్ సెట్టునకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే ఉండాలి.
THE FINE CALENDAR & PICTURE MFG. Co., (Sec. 91) Post Box 11202, Calcutta.

విటిలస్
ఒరిమంటల్ బామ్
అన్ని విధములయిన నొప్పులను బాధలను పోగొట్టును.

ఒకనెలవరకు మాత్రమే-ఒకొక్క గడియారం రు. 4-/0-

క్రొత్త డిజైనులు, అందమైన ఆకారములు. ఒక్కొక్క రిస్టు వాచికి 5 సం॥ పూచీ. సరిగా టైము చూపును. మంచి క్రోమియం కేసుతో, ఏ గడియారమైనను రూ. 4-0-0. రోల్డుగోల్డు 10 సం॥ పూచీ. 4 జ్యాయలు రూ. 6-0-0. పోస్టేజి, ప్యాకింగు 0-10-0. మూడు గడియారములు ఒకేసారి ఆర్డరిస్తే పోస్టేజి ఉచితము. ఆరు గడియారములకు ఒక రిస్టు వాచి ఉచితము. మీ ఆర్డరు రిచ్చే గడియారము నెంబరు వ్రాయండి. సంతృప్తిగా లేనిచో ఒక వారములో తిరిగి పంపితే వెల వాపసు చేయబడును.
PARKER WATCH CO., 166, Harrison Road, Calcutta.

ఉబ్బసము

ఉబ్బసమునకు అమోఘముగా గుణ మొసగు దివ్యౌషధము. ఉచితముగా యొసంగబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

ASTHMA

Most efficacious remedy for Asthma. Given Free. Apply.
CHUNILAL SHAH & CO., 24 Church Gate Street, Fort, Bombay.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

ది బాంబే మ్యూచుయల్

లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871)
భారతదేశమున అనాదిగా నున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు
గత 69 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

1939 అత్యధిక అభివృద్ధిగాంచిన మరొక సంవత్సరం
ఉద్దేశించిన వ్యాపారము రు. 2,58,25,000
చెల్లించిన వ్యాపారము రు. 2,07,15,000

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
11, లింగిశెట్టి వీధి, మదరాసు.

కుష్టు, బొల్లి వగైరా

పేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

వసంతకుసుమాకరము
రసాయనము, మధుమేహరోగములకుండేది
ఆంధ్రరసాయనశాలమచ్చాల

ప్రతాప కస్తూరిమాత్రలు

మిక్కిలి ఘాటు, సువాసన గలవి. 1-2 మాత్రలను పుచ్చుకొనిన అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దగ్గు, ఉబ్బసము, కలరా, మొదలగు వానిని అద్భుతముగా ఖండించును.
300 మాత్రల సీసా రు 0-4-0
డజన్ సీసాలు రు 2-8-0
పోస్టేజి ప్రత్యేకము.
(2) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

...చూపునకు మెంచి రమ్యంగా ఉంది.....
.....చూపునకే గాక, నాదము కూడ రమ్యమైనదే!

దీపావళికి సంగీత శ్రవణానంద మొసగూర్చు
"హిస్ మాస్టర్స్ వాయ్స్"
గ్రామఫోనులు

"HIS MASTER'S VOICE"

మీ రికార్డు సంగీతాన్ని సహజ మాధుర్యంతో ప్రతిఫలించే టందుకు "హిస్ మాస్టర్స్ వాయ్స్" గ్రామఫోను ఉపయోగించండి.

పోర్టబిల్
నెం. 88 రు
వెల రూ 60/-

"హెచ్ ఎం. వి." వ్యాపారులయొద్ద నేడే మాచి, కొనండి.

హిస్ మాస్టర్స్ వాయ్స్

డిస్ట్రిబ్యూటర్లు:
మహమ్మద్ యిబ్రహీం అండ్ కంపెనీ,
26/27 రత్నబజారు, మద్రాసు.

ఆంధ్రవిజ్ఞానసర్వస్వము

(రెండు సంపుటములు)

వీనిలో 'అ' మొదలు 'అశ్విని' వరకును గల సమస్తవిషయములను గురించిన వ్యాసములు గలవు. ఏకవర్ణ, ద్వివర్ణ, త్రివర్ణ చిత్రపటములుగూడ అనేకము లున్నవి.

ఒక్కొక్క సంపుటములోను 600 పుట లున్నవి.

సంపుటము 1-కి వెల 10-0-0

భగవద్గీత

సంస్కృతము

శ్రీశంకరభాష్యమును, దానికి కీ॥ శే॥ బెల్లంకొండ రామారావుగారిచే వ్రాయబడిన భాష్యార్క ప్రకాశ మను విపుల సంస్కృతవ్యాఖ్యానమును గలవు. నాలుగు సంపుటములు. వెల రూ. 6-0-0.

ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మదరాసు.

సంపూర్ణ మగు చికిత్స
అతిమూత్రమునకు
పండిత స్వామి
శ్రీనివాస అయ్యంగార్ వారి
మయూర కాయకల్పం
ఉచితకరపుస్తకమునకు వ్రాయండి
స్కందాశ్రమము, ఎగ్మూరు,
మదరాసు.

WANTED

Wanted paid apprentices for Radio Engineering including Radio Manufacturing, Repairing etc., No charge will be made for training and while undergoing training the selected candidates will be paid Rs. 50/- per month. On satisfactory completion of six months training the candidates will be confirmed on Rs. 125/- per month. Matrics and undermatrics may also apply. No previous experience necessary. No correspondence will be entered into nor will any interviews be granted before selection and any applicant bringing direct or indirect influence will be disqualified. Application form and full particulars can be had on payment of Rs. 2/8/- by Money order.
Hindustan Radio Manufacturing Company,
Mazgaon, Bombay-10.

విశాఖపట్నం జిల్లాజడ్జీ కోర్టు

O. P. No. 75 of 1940.

Between:—

పిటిషనరు: వక్కలంక శ్రీనివాసరావు.

and

కౌంటర్ పిటిషనర్లు:
1. దేవసుప్తాపు రమణమ్మ,
2. దేవసుప్తాపు నరసమ్మ,
3. మైనూరు రాఘవమ్మ,
4. కొమరదోపు నూరమ్మ.

నోటీసు

పిటిషనరు వక్కలంక శ్రీనివాసరావు ఆయన తల్లిగారు రసు వక్కలంక భీ)ము రాంబగారికి తాను వారసు అనియు మరి యెవరు వారసులు లేరనియు, విశాఖపట్నం Imperial Bank fixed deposit లో యున్న మొత్తము రు 5075-0-0 లు తాను వసూలుచేసుకొనుటకు గాను Succession Certificate యిప్పించ మని పయి కోర్టులో పిటిషను దాఖలు చేసి యున్నాడు. సదరు పిటిషను 11-11-1940 తేదికి విచారణ నిమిత్తము వాయిదా అయి యున్నది. కాన యెవరికయిన ఆక్షేపణ యున్న యెడల 11-11-1940 తేదిని పగలు 11 గంటలకు పయి కోర్టువారియెదుట హాజరయి వారికి గల ఆక్షేపణలు తెలియజేసుకోవలయును.

ఇ. రామచంద్రరావు,
పిటిషనరు తరపున అడ్వొకేటు.

అళియరామభూపాలుడు

టి. శివశంకరముగారు రచించినది. విజయనగరపు రాజగు అళియరామరాయల సమగ్ర జీవితచరిత్ర. త్రివర్ణ, ద్వివర్ణ, ఏకవర్ణ, చిత్రములతో సర్వాంగసుందరముగా ప్రకటితమైన చరిత్ర గ్రంథము. వెల 1-0-0

ఆంధ్రగ్రంథమాల,
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

Best Quality For Your Perfect Satisfaction.

18 ct. Golden Case Lever Wrist Watch, Round Rs. 4/15 Chromium Case Rs. 4/12. all Lever movement. New pattern. Correct time. Gntd. 5 Years. Try once. Never miss.
NOBLE WATCH CO.,
(P. K.) BOMBAY. No. 19.

మూలవ్యాధి

ఒక యోగిపుంగవునిచే ప్రసాదింపబడిన అద్భుతమగు ఔషధరాజము.

రక్తము కారుచున్నను కారకపోయినను, నూతనముగా కలిగినదైనను, చిరకాలమునుండి ఉన్నదైనను, పైభాగమున నున్నను, లోపలి భాగమున నున్నను, ఎట్టి స్థితిలో నున్నను అర్ధమాత్ర ఒక సారి పూసినచో అమోఘముగా పనిచేయును. బాధ, దురద, మంట, చీము, నెత్తురుకారుట, వెంటనే ఆగిపోవును. మూడుదినములు వాడినచో యెంతటి మొండిదైన మూలశంఖు గాని, భగందరము గాని శస్త్రచికిత్స లేకయే పూర్తిగ నయమగును. నయమగకపోయినచో, సొమ్ము వాపసు చేయబడును. ఖరీదు రు. 2/-
ఆరోగ్యసదన్, దుర్గాదేవివీధి, బొంబాయి.

బిరుసుగానున్న వెండ్రుకలను
మృదువుగా చేయుడు

తాతావారి

లెమ్ము అండ్ గ్లిసరిన్ తో

తాతావారి మరికొన్ని కేశసౌందర్యోపకరణములుగలవు. అవి సువాసనవారికేశ కేశతైలము, కొబ్బెరనూనెసెంపూ, జైసాధకములు, తాతా బ్రిలియంటైన్, గొప్ప అంగళ్లలో నెల్లదొరకును. ఎల్లప్పుడు దొరకుస్థలము

టామ్‌కో నేల్సు డిపార్టుమెంటు,
19 ఎ, వానియర్ వీధి, మద్రాసు.

A TATA PRODUCT

దితాతా ఆయిల్ మిల్స్ కంపెనీలి
బాంబేహౌస్, బ్రూస్‌వీధి, బొంబాయి

దయచేసి మీ కేశసౌందర్యోపకరణముల నమూనాలను నాకు ఉచితముగా పంపుడు. తపాలాఖర్చుకుగాను ఒక అణాబిళ్ల నుదీనితో సహా పంపియున్నాను.

పేరు.....
విలాసము.....
.....
.....కి. నం॥.....A.P.7

WANTED AGENTS! ఏజంటులు కావలియును.

క్యాలండర్లు



దాగినంగా మీ ప్రదేశమందున్న పాఠకులకు పదములయొక్క దినుసులు మీయొక్క చిరునామాకు తయారులో నున్నవి.....
మీ నమ్మకస్తుడు న్యాయకళ్ళ సర్దారు, మూర్తివారు

సముద్రమునుండి క్రొత్త జీవితము

క్రొత్తగా కనిపెట్టిన సముద్రపు మొక్క ప్రధానమైన ఖనిజములను, విటమిన్లను విస్తారముగా ప్రపంచమునకు ప్రసాదించు ఉత్పత్తి స్థానము. మీకు నూతన ధాతుపుష్టి, దేహదార్ఢ్యమును చేకూర్చును

శరీరమున లోపించిన కొన్ని అమూల్యమైన ఖనిజములను, విటమిన్లను మీరు కలిగియున్న చాలును: వ్యసనము, మితిమించినపని, నరములకు ఎక్కువ పరిశ్రమ నొసంగుటవలన గోల్పోయిన దేహదార్ఢ్యము, ధాతుపుష్టి, సంపూర్ణారోగ్యమును మరల మీరు బడయగలరు

క్రొత్తగా కనిపెట్టబడిన అత్యద్భుతమైన సముద్రపు మొక్క మానవకోటికి వరప్రసాదము మాదిరిగా నున్నది. ఇందు అమూల్యమైన ఈ ఖనిజములున్నవి:—లోహము, సోడియం, గంధకము, ఫాస్పరస్, కాల్షియం, ఇంకా 4 ప్రధానమైన ఖనిజములు. ఇందు ఆహారమునకు అనుకూలించు అయోడిన్ విస్తారముగా నున్నది. విటమిన్ 'బి' కూడ యిందు చేరియున్నది. ఇవన్నియు వైకల్పులో చేర్చబడియున్నవి. ఆరోగ్యము, బలమునకు అనుకూలించురీతిగా ఈ అమూల్యమైన ఖనిజములు, విటమిన్లు ఇందున్నవి జీవితమునకివి ప్రధానమైనవి.

నేటినుండియే వైకల్పుతో మీ శరీరమునకు నూతనశక్తిని ప్రసాదింపుడు. గోల్పోయిన ఖనిజములను, విటమిన్లను తిరిగి చేకూర్చుడు. తప్పక ఫలితము గమనింపుడు. ఉత్సాహము, దేహదార్ఢ్యము మీకు చేకూరును. శరీరమునకు నూతనశక్తి ఏర్పడును. జీవితయాత్రలో వివిధ కార్యములను ఎక్కువ సమర్థతతో నిర్వహించుదురు

హెచ్చరిక! "నూతన ఆరోగ్యము, శక్తి, బలము బడయుటెట్లు" అను 50 పేజీల పుస్తకమునకు వ్రాయుడు. ఉచితముగా పంపబడును

Muller & Phipps (India) Ltd,
Dept 5327 L,
15, Sunkurama Chetty St. Madras.

నిర్మాణ కార్యక్రమము

(*)

డా॥ పట్టాభిగారి ఉద్బోధం

ప్రపంచ కల్యాణానికే ఈ సత్యాగ్రహం

ధర్మవరం సభలో ఉపన్యాసములు

(స్వకీయవిలేఖిని)

అక్టోబరు 21:— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశమును ముగించుకొని యవంతపురమునుండి శ్రీయుత భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు అనంతపురమండల కాంగ్రెసు సంఘ్యక్షులు శ్రీ కట్లూరు సుబ్బారావుగారితోను శ్రీ హట్టి శంకరరావుగారితోను కలసి చేటియుదయమిచటికి వచ్చిరి. స్థానిక కాంగ్రెస్ సంఘపు వారతిథులను తగు రీతి సన్మానించిరి. వీరి రాకనుగూర్చి నిన్ననే పుస్తకములో ప్రకటింపబడినందున అధికసంఖ్యాకులగు జనులు రామకృష్ణ టాకీవారి డేరాలో సమావేశమైరి. నేటి సమావేశమునకు శ్రీ వా. శంకరరావుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ రాప్తాటి సుబ్బదాసుగారు శ్రీ పట్టాభిగారిని గూర్చి సభ్యులకు కొన్ని యంశములు చెప్పి వారు చెప్పబోవు నుపన్యాసమే వారి ప్రతిభకు తార్కాణమనిరి. తర్వాత అధ్యక్షుడు కొంతి ముచ్చటించి శ్రీ సీతారామయ్యగారి నుపన్యసింపగోరిరి.

డా॥ పట్టాభిగారి ఉపన్యాసం

డా॥ పట్టాభిగారు ఉపన్యాసమున ప్రథమమున సమగ్ర భారతదేశమునకు ప్రాతినిధ్యము వహించియున్న కాంగ్రెస్ పుట్టుపూర్వోత్తరముల దెల్పి నేడు గాంధిమహాత్ముని నాయకత్వమున నెట్లు సత్య అహింసలపై నాధారపడి నడుచుచున్నదో వివరించిరి.

జమీందారి పద్ధతి

ఆంతట కాంగ్రెసు విదేశప్రభుత్వాన్నుంచి దేశాన్ని తప్పించటానికి చేసిన ప్రయత్నాలన్ని చెప్పి మద్రాసులో చేయవలసిన సంస్కరణాలలో జమీందారీపద్ధతి పోయేటట్టు చేయటయొకటన్నారు. ప్రకాశంగారు చెవిటిల్లు కట్టుకొని పోరాడుతూవున్నా చెవికేకొన్నవారులేరు. మొన్ననే లండనులో గత మద్రాసుగవర్నరు శ్రీ ఎరస్కిన్‌ప్రభువు జమీందారీ పద్ధతిలోపభూయిష్టమని యీ యిరువదవ శతాబ్దమున దానికి చోటులేదనీ చెప్పినాడు. కాంగ్రెసువారు దీనిని సంస్కరింపవలెనంటూవుంటే పిచ్చియన్నవారు ఇప్పుడేమంటారన్నారు.

నిర్మాణ కార్యక్రమము

ఇక స్వరాజ్యోద్యమాన్నిగురించి చెపుతూ ఒక వేళ గవర్నమెంటువారు యుద్ధానంతరం స్వరాజ్యం ఇస్తామని వాగ్దానంచేసినా, అప్పుడైనా ఇద్దరు గృహపరిశ్రమలు వృద్ధిచేయవలసిందేకాని నుల్లా మాంచెట్టరు బట్ట కట్టుకొనవలసిందేనా? (నవ్వు) అంటూయిట్లా చెప్పారు. కానక్కే సత్యాగ్రహముతోపాటు నిర్మాణ కార్యక్రమమనుకూడ సాగించి తీరవలెనని గాంధి గారంటున్నారు. కనీసము 50లక్షలు మగ్గాలు మనదేశంలోనుండవలె. వానికి 10కోట్ల రాట్నాలు నూలుపస్తయి చేయవలె అందఱు స్లీపర్లు, అందఱూ ఉద్యోగులుకారు. మగ్గాలపై రాట్నాలపై ఆధారపడి బ్రతికేవాండ్లెందరో యున్నారు. ఒకదంపుడు బియ్యమే 2 కోట్ల మంది కన్నము పెట్టుతుంది. ఖద్దరో 12 కోట్ల మందికి ఒక బట్టలమర వెల్వడిన 1000 మంది సాలీలకు నష్టం. ఇంకొక దుఃఖమేమంటే మన దేశంలో అన్నివృత్తులు నేర్పుతో చేయువారు తాము తయారుచేయు వస్తువుల విడిచి విదేశీయము లుపయోగించుతారు. సాలెవాడు వట్లు, కమ్మరివాడు జర్మనికత్తులు, మ్యాడిగ రబ్బరు చెప్పులు, యిస్లేందలో ఇదేమంటే మావా డింగులీషు చదువుకున్నాడు. వానికొఱకై తెచ్చినవివాడు పారవేసినవి వ్యర్థముగా పోనీయక యిట్లుపయోగించుతామంటారు. (నవ్వు) చెప్పవచ్చిన దేమంటె నిర్మాణకార్యక్రమము సాగించుకొనకున్న స్వరాజ్యం వచ్చినా నిల్వలేదు.

సాంఘిక ఐకమత్యము

మహమ్మదీయులకు మనకు ఐక్యముకలుగకుండ ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ మహమ్మదీయులెవరు? అందరు లక్కినుండి యూడిపడినవారా! మన రక్తబంధువులే వారు. మహమ్మదీయ రాజులకాలములో మతాంతరమవలంబించినవారే! కాన గాంధి స్వరాజ్యమునకు హిందు ముస్లిమైక్యతను తప్పక సాధింపవలెనంటున్నారు. స్వరాజ్యసాధనములో అస్పృశ్యతా నివారణమొకటి ఎన్నడో 16 వేల యేండ్లక్రింద నస్పృశ్యులైనవారి నిపుడుకూడ నస్పృశ్యులుంచినా, వారికి మనము స్వాతంత్ర్యమీయకున్న 150 ఏండ్లక్రిందనుండి మన స్వాతంత్ర్యమును హరించినవారినది యిమ్మని యడుగవలెట్లనుట? ఈమాట చెప్పిన బ్రాహ్మణులకు కోపము రావచ్చును. గాంధిమాటలలో నొక్కొక్కటి యొక్కొక్కరికి కోపకారణమగును అంతయేల? మదరాసు కాంగ్రెసు ప్రభుత్వమువారు క్రొత్తగా వచ్చునుద్యోగులకు గ్రేడు తగ్గించినపుడు నా మఱదలే నన్ను అందఱు ఉండగా మేమే మీ కండ్లబడితిమా? మీగ్రేడుమూలాన మావారి కాదాయము తగ్గిపోవును. క్రొత్త గ్రేడువచ్చి యాదాయము హెచ్చునని మురియుదుంటిమి" అన్నది. (నవ్వు) కాని యెవరికి కోపమువచ్చినను సత్యాన్ని మఱుగు పఱుపలేనుగా?

కాన అందఱు త్యాగముచేయ సిద్ధంగా ఉండవలె తమవంతు త్యాగము తాను చేయక స్వరాజ్యము కావలెనన్న సంపాదించి యిచ్చువారెవరు? సత్యాగ్రహము చేయలేకున్నను ఖద్దరు నైన నేల కట్టకూడదు. గ్రామములో 5 మందితో పంచాయతి స్థాపించి వ్యాజ్యములు కోర్టులకు పోకుండ ఏల చేయగూడదు? ఈ పంచాయతులనే తీర్కాలు, తాలూకా, జిల్లాల వారీగా బలపఱచి నట్లయిన నవియే స్వరాజ్యమునకు బునాదులు కావా?

కాంగ్రెసు సభ్యత్వం

7 లక్షల గ్రామాలలో కాంగ్రెస్ సంఘము లేర్పడవలెను. అందఱు కాంగ్రెస్ మెంబర్లు కావలెను. పై రీతిగా కార్యము నడపవలెను. అప్పుడు పై చెప్పిన రీతిగ కాంగ్రెస్ బందోబస్తు చేస్తుంది. పూర్తిగా నింకను అన్ని గ్రామములలో కాంగ్రెస్ సంఘము లేర్పడకున్నను, దేశములో నేమూల నేమి జరిగినను చాలమాత్రము గాంధి చెవికెక్కుచునేయున్నది. సమగ్ర కాంగ్రెస్ సంఘ నిర్మాణము జరిగిన నెట్లుండునో యాలోచింపుడు. "ఇంటికొక పొగై తే యిల్లాల కొక చీర" యన్నట్లు ఒక్కొక్క గ్రామానికి జనసంఖ్యకు తగినట్లయిన కొంతమంది కాంగ్రెస్ సభ్యులైన నెంతయో పని జరుగును. కాంగ్రెస్ సంఘములకు ఖర్చెంతయోయున్నది. దీనికెక్కడి నుండి డబ్బు రావలెను. మీరు కాంగ్రెసు చందాగా పావలా యిచ్చినచందాయే పైవారికి పోదు. తెర తెముములుగా నది ఖర్చు చేయబడును. ఇంకొక మనవి చేయుచు నాయపన్యాసము ముగించుచున్నాను. స్వరాజ్యం కావలెనని మీ కందఱికి కోరిక కలదుగదా (అవునని కేకలు) ఐతే దంచినబియ్యము, వడికిన నూలు, తీసినట్టు, చేసిన కాగితాలు, వండినబెల్లము, ఆడిన నూనె, మున్నగునవి యుపయోగించి నిర్మాణ కార్యక్రమము నిర్వర్తింపండి (దీర్ఘహర్షధ్వనులు)

శ్రీ కట్లూరి సుబ్బారావుగారు

అధ్యక్షుని కోరిక మేరకు శ్రీ కట్లూరు సుబ్బారావుగారు తర్వాత "వనుకటి సత్యాగ్రహము ఇప్పటి సత్యాగ్రహము" అనునంశముపై మాట్లాడిరి. కడచిన సత్యాగ్రహములకాలములో నీ ధైర్యం కొంతకుగొంత జనులలో గల్గినది. కాననే యిన్ని యో యపూర్వకార్యములు జరిగినవి దానివలననపుడు స్వరాజ్యం పూర్తిగా రాకపోయినను భావస్వరాజ్యం వచ్చింది. దీనిని జూచి గవర్నమెంటువారు దేశభక్తుల జైళ్లలో బెట్టసాగిరి. 5 వేలమంది యిట్లు జైళ్లకు వెళ్లిరి. కాని పూర్తిగా నహింసాపద్ధతి జనులకు పట్టుబడలేదని తెలసి చౌరీచౌరా దుస్సంఘటనలతో గాంధి సత్యాగ్రహము నిల్పివేసెను. ఏలనని సత్యాగ్రహపద్ధతి నేటి పాశ్చాత్యనాగరికతా వ్యామోహిత ప్రపంచమునకు క్రొత్తపద్ధతి. దీనిని ఒక్క భారతదేశకల్యాణమునకే కాక సమస్త ప్రపంచకల్యాణమునకు మన మిని యోగింపవలెనని గాంధియాశయము. ఇది భారతదేశమునకు మాత్రము క్రొత్తదికాదు. ప్రహ్లాదుడు ప్రచండుడగునట్టియు సూర్యచంద్రాదులనగూడ విధేయులు జేసికొన్నట్టియు హిరణ్యకశ్యపు నెదురొక్కన్న పద్ధతియేది. (ఈ సందర్భమున భాగవత పద్యములు జెప్పిరి.) కృష్ణుడు ఇంద్రయాగము మాన్పుటకై గోవర్ధనగిరెత్తి యాదవుల యిక్కట్లు తీర్చిన పద్ధతియేగదా? రామాయణగాథలో సత్యాగ్రహపద్ధతి లేదా? మన మూరకవానిని పారాయణము చేయుదుము, కాని సూక్ష్మదృష్టితో నాలోచించిన సత్యము తెలియును. కాన సత్యాగ్రహము మనకు క్రొత్తపద్ధతి కాదు. కానే గాంధి మహాత్ముడు మనకదియే శరణ్యమన్నాడు. ఇంతకుముందు రెండు తూరులు దీని ప్రభావాన్ని చాటినాడు. మూడవతూరి యిపుడు క్రొత్తపోకడతో దీనిని ప్రారంభించినాడు. ఇది యిపుడల్పముగా కనబడవచ్చుగాని యిది రానురాను విజృంభింపవచ్చును. నిర్మాణకార్యము నిరవేర్పకున్న సత్యాగ్రహము జయప్రదము గాదని మహాత్ముని నిశ్చితాభిప్రాయము. అందరును సత్యాగ్రహముచేయు వీలు లేకున్నను నిర్మాణకార్యమునైన నెరవేర్చిన గాంధికొంతయైనా తోడ్పడినట్లగును. ఇందుకై మీరు నడుముకట్టుదురు గాక! ప్రపంచములో భారతదేశ ప్రతిష్ఠ నినుమడింపజేయుదురు గాక! ఇదే మహాత్ముని సందేశము

తర్వాత శ్రీ పల్లెము వెంకటేశము (బి. ఏ.) గారు సోషలిజమును గూర్చి శ్రీ పట్టాభి సీతారామయ్యగారిని కొన్ని ప్రశ్నములడిగిరి పట్టాభిగారు సోషలిజము గాంధి సందేశములో నిమిడియున్నదనియు, కాని యిందు హింసకుబదులు అహింస, వినాశమునకుబదులు, నిర్మాణము ముఖ్యములగుచు ప్రశ్నలకు దగురీతి సమాధానము లిచ్చిరి. పండితారాధ్యులతో సభ ముగింపబడెను. శ్రీ పట్టాభి సీతారామయ్యగారు విద్యార్థి వసతిగృహమున నేర్పాటు చేయబడిన విందులో పాల్గొని మధ్యాహ్నము గుంతకల్లు ప్యాసెంజరులో బందరుకు వెళ్లిపోయిరి. శ్రీ సుబ్బరావు మున్నగువా రనంతపురము వెళ్లిరి.

ప్రకటన

మా ఆంధ్రదినపత్రిక సచిత్రవారపత్రిక మరి భారతి మాసపత్రికలను గిడ్డలూరు పట్టణమున వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు మా మార్కాపురం నూన్ సెండరు శ్రీయుత వోరుగంటి వెంకటరమణయ్యగారినే మా నూన్ సెండరుగ 21-10-40 తేదినుండి నియమించామని తెలియగోరెదము.

మేనేజరు.

ఆంధ్రవ్యక్తిత్వము

ఆంధ్రసంస్కృతికి చారిత్రకాధారములు

పరిశీలన

డా॥ మా. రామారావుగారి ఉపన్యాసము

ఆంధ్ర విశ్వకళాపరిషత్ సంఘ ఆంధ్రవారమహోత్సవములు

వాల్తేరు, అక్టోబరు 22:—

ఆంధ్ర విశ్వకళాపరిషత్ సంఘ గూజ మాన్యము క్రింద ఆంధ్ర విశ్వ విద్యాలయములో 19 వ తేదీనుండి ఆంధ్రవార మహోత్సవములు జరుగుచున్నవి.

19 వ తేదీన శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి గారు ప్రారంభోపన్యాసము నొసంగిరి.

హిందూదేశచరిత్ర-ఆంధ్రులు

20 వ తేదీ శ్రీబుట్టా శేషగిరిరావుగారి అధిపత్యమున నొకసభ జరిగెను. శ్రీ మారేమండ రామారావుగారు (యం. ఏ. పి.హెచ్. డి. బి. ఇడి) "హిందూదేశచరిత్ర - ఆంధ్రులు" అను శీర్షికపై నుపన్యసించిరి.

ఋగ్వేదములో నుండియు ప్రశంసింపబడిన మన ఆంధ్రజాతికి ఒక ప్రత్యేకసహజ లాభముండెడిది. ఆర్యనాగరకతా భూయిష్ఠమగు ఉత్తర దేశమునకును, ద్రవిడసాంప్రదాయముల కొలపట్టయిన దక్షిణదేశమునకును మధ్యగా ఆంధ్రదేశముండుటచే, ఇరువురి నాగరకతలలోగల మహోన్నతవిషయములను గ్రహించి ఒక ప్రత్యేకవిశిష్టత వానికిగూర్చి ఆంధ్రులు తమ వ్యక్తిత్వమును నిలబెట్టదగిన స్వంతిసంస్కృతిని అభివృద్ధి చేసికొన గల్గిరి. ఆంధ్రులు తమ ప్రత్యేక సంస్కృతాబలముచే దక్షిణమున నున్న ఆనాగరకజాతులకు నాగరకతను ప్రసాదించిరి.

ఆంధ్రరాజుల ప్రతిభ

పురాణ ప్రశంసితమయిన ఆంధ్రరాజుల పరిపాలనా చాతుర్య ప్రతిభలను గూర్చి శేష చెప్పనక్కరలేదు. 3-6 శతాబ్దములలోని శాసనములన్నియు మనరాజుల విజయవంత పరిపాలనలను చాటుచునే యున్నవి. రాజపుత్ర సరిహద్దుల వరకును మనము చేసిన దిగ్విజయ యాత్రలు మన కీర్తిపతాకికలు పల్లవ రాజవంశమును దక్షిణదేశములో ప్రసాదించిన దాంధ్ర ప్రతిభయే. చోళ రాజ్యయుగములో పన్నెక్కినది. ఆంధ్రచక్రవర్తి కులోత్తుంగుడీ మధ్యయుగమునాటి తురుష్క దండయాత్రా ప్రవాహమును దక్షిణములో నాపి అరికట్టి మన భారత సంస్కృతిని కాపాడిన దాంధ్రులే! 13, 14 శతాబ్దములలో గణపతిదేవుడు, రుద్రమదేవి పరిపాలించినవాటి విస్తీర్ణాంధ్ర సామ్రాజ్యము నేడు తిరిగి రాష్ట్రరూపమున మన సొత్తయినవాడే మనఆశలు తీరివన్నమాట!

మత సేవ

భారతదేశపు మతచరిత్రలో ఆంధ్రులపాలు ఎక్కువ. ప్రాచీన హిందూమతమున కాంధ్రులు అండగా నిల్చినారు. "వర్ణాశ్రమ ధర్మాణాం పరిత్రాతా" అని బిరుదును శిలాశాసనములపై చెక్కించికొన్న గౌతమీపుత్ర శాతకర్ణి హిందూమతమునకు చేసిన మహాసేవ అమోఘమే. తిరుగాత బౌద్ధమత ప్రాభవమునకుగూడ ఆంధ్రులే ముఖ్యకారణము. శ్రావస్తిలో కొందరు నివాసమేర్పరచుకొని, వివిధ దేశములలోగూడ మతవ్యాప్తి చేయుచుండెడివారు. ఆంధ్రదేశములో దొరికిన బౌద్ధ శిథిలములకు లెక్కలేదు. ఒక్క గుంటూరుజిల్లాలో 42 శిథిల చిహ్నములు కన్పట్టినవి. ఇంకను ఎన్నోఉన్నవి. ఇంతటికుక్కట దూరములో ఎక్కువగా బౌద్ధచిహ్నములు మరే యితర రాష్ట్రములలోను దొరకవు.

బసవేశ్వరుడు స్థాపించిన వీరశైవ మతముగూడ ఆంధ్రులే వ్యాపింపజేసిరి. ఈ ప్రచారకులలో ముఖ్యుడు పాల్కురికి సోమనాథుడు. వీరశైవములోగూడ మనవారు ముఖ్యులే. దాసికిని పల్నాటి బ్రహ్మనాయుడులకునుగల సన్నిహిత సంబంధమే యీ విషయమును వేనోళ్లచాటగలదు. మధ్వాచార్యుల అనంతర మాతని మతమును కొపాడిన పద్మనాభతీర్థులు గోదావరి ఆంధ్రుడు కళింగతీర్థులు కళింగాంధ్రుడు ఈవిధముగ భారతదేశపు మతచరిత్రలో ఆంధ్రుల స్థాన మద్వితీయము.

వాఙ్మయము

భారత వాఙ్మయచరిత్ర తిలకించు నెడ సంస్కృతభాషా ప్రాముఖ్యము మరువలేము. అట్టి సంస్కృతియందు నుత్తమములయిన లక్షణ గ్రంథములనువ్రాసిన ఆంధ్రులు పెక్కురుగలరు. విద్యానిధుడు, మల్లినాథ సూరి, జగన్నాథ పండితరాయలు మొదలయిన వారందరను భారత వాఙ్మయచరిత్రలో చిరస్మరణీయులు.

కళలు

ఇక కళలు తీసుకొన్నచో లలితకళలలో ఆంధ్రులకి పెట్టినది పేరు. ముఖ్యముగ శిల్పవిషయములో ఆంధ్రులను చెప్పి మరొక్కరిని చెప్పవలెను. అమరావతి, నాగార్జున కొండలోని నాశములేని శిల్పచాతుర్యము ఆంధ్రుల చాతురీ ఫలితమన్నచో భారతకళా ప్రపంచమున నే కాదు. విశ్వప్రపంచ కళాసీమలో కూడ ఆంధ్ర శిల్పి పేరు చిరస్థాయి కదా!

నాగరికతను వ్యాపించినవారు

అన్నిటికన్న ముఖ్యమయిన దేమన భారత నాగరకతా విశేషములను పరదేశములలోచాటుటలో కూడ అందునిదే యెక్కువజవాబుదారీ. మంగోలియా, కొరియాలలో మన నాగరికతా చిహ్నములున్నవి. బర్మాలో లైలింగభాష, విపులు తెలుగును పోలి ఉండును. విదేశములలో (ఉ॥ బర్మా) మన ఊళ్ల పేర్లున్నవి. మరే ద్వీపకల్పములో కంచుతో చేయబడిన విగ్రహములున్నవి. ఇవి అమరావతిలోని బుద్ధవిగ్రహములకు మాతృకలు కావచ్చును. ఇండోచైనాలోని శాసనములు, లిపి, భాష, మొదలగునవి 5, 6 శతాబ్దములలోని మనవిపులను పోలియుండును. ఇవ్వటి "వర్మ" బిరుదు మన పూర్వపు పల్లవరాజుల సంప్రదాయానుకరణమే.

ఈవిధముగ భారతదేశపు చరిత్రలో, కళలలో, వాఙ్మయములో, మతములో, వివిధదేశములకు భారత సంస్కృతిని వ్యాపింపజేయుటలో, మిగతరాష్ట్రీయులకన్న ఆంధ్రులిపాలు ఎక్కువ. ఇట్టి మనము నేడు ఏలకొనుటకు రాష్ట్రమును, మాదనుకొనుటకు తెలుగుసీమ యును, లేనిస్థితిలోనికి వచ్చుట శోచనీయము.

సుఖముగా
నిద్రపట్టుటకు
రాత్రిళ్లు
"ఓవల్టీను" త్రాగుడు

పరుండుటకు ముందు ఒక కప్పు "ఓవల్‌టిన్" త్రాగినచో సుఖముగ నిద్రపట్టును. తెల్లవారి నిద్రనుండి లేచునప్పుడు ఉత్సాహముగ నుండును.

అదియు గాక మంచి బార్లీ, మాల్టు, శ్రేష్ఠమైన ఆవుపాలు విటమినులు, పాస్ఫరైడ్స్ చేరిన "ఓవల్‌టిన్" ఆహారము నిద్రించునప్పుడు మీకు శక్తి, బలమును కలుగజేయును. పని బాగుగ చేసికొనుటకు మీకు తోడ్పడుచున్నది. నకలు పానీయములను తీసికొనవద్దు.

'ఓవల్‌టిన్'
'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము'

కెమిస్టులందరి యొద్దను, స్టోరులలోను అమ్మబడును.
డిస్ట్రిబ్యూటర్లు:—
గ్రహామ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
కేత్ నెస్‌హౌలు, 3 వ అంతస్తు, 310-311 లింగిచెట్టివీధి, మద్రాసు
మరియు కలకత్తా — బొంబాయి — కరాచీ.

"ఓవల్‌టిన్" విపక్షత్తును. రుచికరమైనవి. తేలికగా జీర్ణమగును. పోషణ నొసగును. వాటిలో "ఓవల్‌టిన్" చేరియున్నది. 4 ఔన్సులు, 8 ఔన్సులు ప్యాకెట్లలోను, 1 పౌను డబ్బాలలోను అమ్మబడును.

OV/66/39



ఆఫ్రికా షాపు, బెజవాడ.

డా॥ పట్టాభి సీతారామయ్యగారి పర్యటన కార్యక్రమము

మదరాసు, అక్టోబరు 23:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ ప్రధానకార్యదర్శి యిట్లు వ్రాయుచున్నారు:—

శ్రీయుత డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు 27-10-40 తేదీనుండి 1-11-40 తేదీ వరకు తూర్పుగోదావరిజిల్లాలోని అమలాపురం, రాజోలు, కొత్తపేట తాలూకాల గ్రామములలో సంచారము చేసెదరు. ఇదివరకు వారెన్నడును ఆప్రాంతములలో సంచారముచేసి యుండలేదు. కార్యక్రమ నిర్ణయముకొఱకు అచ్చట తాలూకా కాంగ్రెస్ సంఘములకు వ్రాసియున్నాను. నిర్దిష్టములైన ప్రదేశములను కాంగ్రెస్ సంఘములవారు స్థానికముగా ప్రచురించెదరు. కావున పదరు ప్రదేశములకు ప్రజలు చేరి వారి గంభీరోపన్యాసముల వినగోరుచున్నాను.

తక్షణమే
జలుబును
నిర్మూ
లించుము

జలుబును ఉపేక్షించిన క్లిష్టములైన శ్వాసావయ వ్యాధులు కల్గును. వెంటనే ఎలెంబిక్ గ్లైకోడిన్ టెర్ప్ వసాకాను ఉపయోగించి జలుబు, దగ్గును నివారించుకొనుము.

ఎలెంబిక్
గ్లైకోడిన్
టెర్ప్ వసాకా
పడిశెమును దగ్గును కుదుర్చును.

కట్టించుకొనిన పండ్లు మురికిగా ఉంటే

అపాయము
కలుగవచ్చును



కట్టించుకొనిన పండ్ల విషయమై శ్రద్ధ తీసికొనక పోయినచో ఆరోగ్యమునకు చేటు కలుగవచ్చును. మురికిగా ఉండు పండ్ల సందులలో క్రిములు చేరును.

ప్రతిరోజు బ్రష్‌పెట్టి తోమినను క్రిములు పూర్తిగ నశింపక పోవచ్చును. కట్టించుకొనిన పండ్లను శుభ్రపరచుటకు, క్రిములను నశింపజేయుటకు 10,000 మందికి పైగా వైద్యులచే సిఫారసు చేయబడిన "స్టెరడెంటు"ను ఉపయోగించుడు. కొంచెము స్టెరడెంట్ పొడరును వెచ్చనినీటిలో కలిపి కట్టించిన పండ్లను రాత్రిళ్లుగాని గుడ్డలను ధరించునప్పుడు 20 నిమిషములు గాని దానిలో నుంచుము. ఉదయం నిద్రనుండి లేచిన వెంటనే వాటిని కడిగి శుభ్రముచేయుము - అవి అప్పుడు పరిశుభ్రముగా ఉండును. క్రిములు ఉండవు. మరకలు కూడ పోవును. నల్లని పుగాకు మరకలు కూడ మాయమగును.

స్టెరడెంటువలన పండ్లకు చెడుపు కలుగదు. అది తప్పక తృప్తికలిగించునని పూచీ యివ్వబడినది.

ఇంగ్లండులో చేయబడినది.

ఏజెంట్లు:—

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్.
20-1, చెట్లారోడ్, కలకత్తా.

Steradent
REGD.
కట్టించుకొనిన పండ్లను శుభ్రపరచును.

ఈస్టరన్‌గ్రూపు సమావేశం

భారత సలహాదార్ల పేర్లు ప్రకటింపబడుట

భారత రాయబారవర్గ నాయకుని సంప్రదింపులు

న్యూఢిల్లీ, అక్టోబరు 22:—

అక్టోబరు 25 తారీఖు, శుక్రవారము 11 గంటలకు రాజప్రతినిధి ఈస్టరన్‌గ్రూపు కాన్ఫరెన్సును ప్రారంభించుచు ప్రసంగించును. ఆల్ ఇండియా రేడియో స్టేషనువారు ఈ సమావేశమును బ్రాడ్‌కాస్టు చేయుదురు.

భారత రాయబార వర్గమునకు సలహాదారులుగా నుండ నంగీకరించినవారి పేర్లు కొన్ని యిదివరకు ప్రకటింపబడియుండెను. ఈ దినమున పేర్కొనినవారు గూడ సలహాదారులుగా నుండ నంగీకరించిరని యిప్పుడు ప్రకటింపబడుచున్నది. దివాను బహద్దూర్ సి. ఎస్. రత్నసభాపతి మొదలియార్‌గారు. ఈయన వాణిజ్యమహామండలి అగ్రాసనాధిపతిగా పనిచేయుచుండెను సర్ అబ్దుల్ హాలీమ్ గజ్నవీ. ఈయన భారతశాసనసభ్యుడు. ఖాన్ బహద్దూర్ సయ్యద్ మూర్తియాజ్ అలీ; ఈయన లాహోరులో గొప్పవర్తకుడు. మేజర్ జనరల్, ఎమ్. వెంకటనారాయణప్ప, ఖాన్ ఇబ్రహీం రహిమతుల్లాగారు. వీరితో కలిసి 17 మంది సలహాదారులుగా నుందురు. ఇతర రాయబారవర్గముల సలహాదారుల కెట్టి హోదా యుండునో భారతసలహాదారులకు గూడ అట్టిహోదాయే యుండును సభకు వీరు హాజరగుదురు. కమిటీలలో పనిచేయు వారికి హక్కుండును. మందుసుండుసామగ్రి ఉత్పత్తికి ప్రత్యేక యేర్పాటులు గావించిన సంస్థాన ప్రతినిధులుగూడ కొందరు భారతదేశ ప్రతినిధులతో చేర్పబడుదురని తెలియుచున్నది ప్రారంభోపన్యాసమైనతరువాత సభవారు కమిటీలగా చేర్పడుదురు. బ్రిటిషు ఇండియన్ రాయబారవర్గ నాయకుడు ఇతర రాయబారవర్గ నాయకులతో నేడు యిష్టాగోష్ఠిగా మాట్లాడెను. సభ కార్యదర్శి జంకిన్సుగారు గూడ వివిధరాయబారవర్గ సభ్యులతోను, కార్యదర్శులతోను సంప్రదించుచున్నారు. మందుసుండుసామగ్రి ఉత్పత్తి డైరెక్టరు జనరలగు సర్ గఫ్రీ రసెల్‌గారు యిచ్చటికి ఆదివారము వచ్చిరి. నేడు ఆయన సైనికాధికారులను చూచి మాట్లాడెను. (అ. ప్రె)

పంజాబులో భారత కాంగ్రెసు మహాసభ

భరపుటకు యేర్పాట్లు

లాహోరు, అక్టోబరు 22:—

భారత కాంగ్రెసు మహాసభను పంజాబులో జరపడానికి తగిన స్థలమును నిర్ణయించేందుకు నియమించబడిన పుష్పసంఘంవారు యీ నెలఖరులోగా నివేదికను పంపుతారు. దీనిని గురించి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు రాష్ట్రమందంతటా ప్రచారం చేస్తాడు. నవంబరునెల 16-17 తేదీలలో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ జరుగుతుంది. ఆ సభలో యేదో ఒక స్థలమును నిర్ధారణగా స్థిరపరుస్తారు. పంజాబులో కాంగ్రెసువారికి, సిక్కులకు కలిగిన వివాదమును గురించి రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘంలో సభ్యులుగావున్న ఆకాలీలందరు కలిసి త్వరలోనే ఒక ప్రకటన చేస్తారు. (అ. ప్రె.)

బెంగాలు రాష్ట్రీయ ప్రొవిన్షియలు బ్లాకు

శరత్‌బోసుగారిపైని విశ్వాసమును ప్రకటించుట

కలకత్తా, అక్టోబరు 22:—

ఈవారాళ యిక్కడ సర్దారు శార్దూలసింహగారి అధ్యక్షతక్రింద బెంగాలు ఫార్వర్డుబ్లాకు కార్యసంఘసభ్యులున్నూ, వర్కరులున్నూ సభను జరిపారు. "భారతకాంగ్రెసు పార్లమెంటరీ సంఘంవారు శరతుచంద్రబోసుగారి పైని చర్య జరపడం చాలా అన్యాయమే. భారతస్వరాజ్యం నిమిత్తమున్నూ, భారతప్రజల అభివృద్ధి నిమిత్తమున్నూ, భారతకాంగ్రెసు కార్యసంఘంవారు యేమీ శ్రద్ధపుచ్చుకోవడంలేదు. ఈ సభలవారు శరత్‌చంద్రబోసుగారి మీద సంపూర్ణ విశ్వాసమును ప్రకటిస్తున్నారు బెంగాలు శాసనసంఘాలసభ్యులు కూడా బోసుగారి పక్షమునే నిలువవలెను." అనే తీర్మానం ఆమోదించబడెను. (అ. ప్రె.)

ఎం. ఎన్. రాయిగారి క్రొత్త రాజకీయపక్షం

సంయుక్త రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గం

ఎం. ఎన్. రాయిగారి ప్రయత్నం

డేరాడూను, అక్టోబరు 22:—

ఎం ఎన్. రాయిగారు యీవారాళ రాత్రి యిక్కడినుంచి లక్నో జిల్లాకు, సంయుక్త రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గమును యేర్పరచవలెనని రాయిగారు కోరుతున్నారు. రాష్ట్రీయ శాసనసభల ఆమోదముతోనే దీని నేర్పరుస్తారు. అగునిమిత్తం మందుగా నేమనలు "డెమోక్రటిక్ బ్లాకు" అనే పేరుతో ఒక క్రొత్తరాజకీయపక్షమును రాయిగారు నేర్పరుస్తారు. ఇప్పుడు జర్మనునాజీలతో పోరాడుతూవున్న డెమోక్రటికు దేశాలవారికి భారతీయులు అధికమైన సహాయం చేయుడం నిమిత్తం మిశ్రమ మంత్రివర్గం యేర్పడవలెనని రాయిగారు ప్రచారంచేస్తున్నారు. రాయిగారు లక్నోలో ఛత్తవాబు చౌదరి ఖాలీఖుజ్జమాను, సర్ జ్వాలాప్రసాదు, శ్రీ దత్తవ్ సీటు, మహేశ్వరదయాలుగార్లు మొదలైనవారితో మాట్లాడుతారు. (అ. ప్రె.)

జవహరలాలుగారికి మోటారు ప్రమాదం

తలమీద చిన్నగాయం తగులుట

లక్నో, అక్టోబరు 22:—

జవహరలాలుగారు బారాబాంకినుంచి యీవారాళ రాత్రి లక్నోవచ్చారు. "నా మోటారు ప్రమాదం గురించి పత్రికలలో చాలా అతిశయోక్తులను ప్రకటించారు. నాతలమీద మిక్కిలి చిన్నగాయం మాత్రమే తగిలింది" అని జవహరలాలుగారు చెప్పారు వీరు రేపు లక్నోనుంచి అలహాబాదు వెళతారు. (అ. ప్రె)

డా॥ రాజేంద్రప్రసాదుగారికి చాలా ఆరోగ్యం కలుగుట

పాట్నా, అక్టోబరు 22:—

డా॥ రాజేంద్రప్రసాదుగారికి ఆరోగ్యస్థితి కలగడంవల్లనే వారు కొన్ని నెలలనుంచి జమపూరు సంస్థానంలో సుక్కూరులో నివసిస్తున్నారు. ఇప్పుడువారికి చాలా ఆరోగ్యం కలిగింది. ఈ నెల 30 వ తేదీని వారు సుక్కూరు నుంచి బయలుదేరి అలహాబాదు వెళతారు. అలహాబాదునుంచి బయలుదేరి నవంబరునెల 8 వతేదీని పాట్నా చేరుతారు. (అ. ప్రె)

భారత ఫార్వర్డు బ్లాకు కార్యాలయమును సోదాచేయుట

కలకత్తా, అక్టోబరు 22:—

ఈవారాళ పోలీసువారు యిక్కడ భారత ఫార్వర్డుబ్లాకు కార్యాలయమును రెండు గంటల సేపు సోదాచేశారు ఫార్వర్డుబ్లాకులో సభ్యులుగావున్న స్త్రీలపేర్లు అడ్రెసులు గల పుస్తకమును చాలా ఉత్తరాలను తీసుకొనిపోయారు. పోలీసువారక్కడికి వచ్చేసరికి అక్కడ సభజరుగుతూవుంది. ఆ సభలో చాలామంది స్త్రీలు కాంగ్రెసు వర్కరులు, బ్లాకు వర్కరులుకూడా వున్నారు. ఆ సభకు శార్దూలసింగుగారధ్యక్షులుగా వున్నారు. (అ. ప్రె.)

మహమ్మదీయ రాజ్యాల అపాయస్థితి

బాదుషాహీగులుగారి ప్రకటన

పెషావరు, అక్టోబరు 22:—

ఇటలీ జర్మనీ దేశాలవారు ముస్లిం రాజ్యాల మీద దాడి వెళలడమునుగురించి సరిహద్దుప్రాంతంలో మహమందు తెగవారి నాయకుడు బాదుషాహీగులుగారిలాగు వక్రప్రకటన చేశారు.

"ఇప్పుడు ప్రపంచంలో ముస్లిమురాజ్యాల స్వాతంత్ర్యానికి భంగం కలిగించాలని ఇటలీ జర్మనీ దేశాలవారు కోరుతున్నారు. ఈ రాజ్యాల స్వాతంత్ర్యమును కాపాడడం ప్రపంచంలో ముస్లిములకందరికి ముఖ్యకర్తవ్యంగా వుంది గనక సరిహద్దురాష్ట్రంలో ముస్లిం తెగలవారు పరస్పర కలహాలను కట్టిపెట్టి ముస్లింరాజ్యాల స్వాతంత్ర్యమును కాపాడడానికి యేకీభావంతో పనిచేయగోయతాను. ఇది పవిత్రమైన మతయుద్ధమని ముస్లిములందరు తెలుసుకోవలెను." (అ. ప్రె)

ఒక జూరరుకు నిమిషానికి ఒకరూపాయి జుర్మానా

కొలంబో, అక్టోబరు 22:—

కొలంబోలో హైకోర్టులో జూరరులుగా నియమించబడినవారిలో ఒకడు 20 నిమిషాలు ఆలస్యంగా వచ్చాడు. మీకోసం 20 నిమిషాల సేపు కేసు విచారణ ఆగిపోయింది గనుక మీకు ఒక నిమిషానికి ఒకరూపాయి వంతున జుర్మానా వేశానని జడ్జీ జూరరుతో చెప్పాడు. మోటారు కారు నడిపేవాడు వేళకు రాలేదని జూరరన్నాడు. మీరు మరికొకకారులో రావలసి వుండును. మీరాలా చెయ్యలేదు. అని జడ్జీ చెప్పాడు. (అ. ప్రె.)

సింధులో దోపిడులు హత్యలు హెచ్చగుట

సావర్కరుగారితంతికి గవర్నరుప్రత్యుత్తరం

మ్యునిసిపలుసంఘాధ్యక్షుడు ఇద్దరినిచంపుట

బందిపోటుదొంగలు పోలీసుస్టేషనుపైదాడిసలుపుట

కరాచీ, అక్టోబరు 22:—

సింధుదేశంలో సుక్కూరుజిల్లాలో ఘోటికీ తాలూకాలో జమానుపూరు గ్రామములో 12 గురు బందిపోటు దొంగలు పోలీసు స్టేషనుమీద దాడిసలిపారు. దొంగలు గ్రామస్థులలో యేడుగురిని చంపేశారు. ఇద్దరు పోలీసు కనిస్టేబులు బలమైన గాయములను కలుగజేశారు అటు తరువాత దొంగలు ఆగ్రామానికి చేరువగావున్న అడవిలోకి పారిపోయారు. పోలీసువారిని గాయపరిచిన తరువాతనే దొంగలు గ్రామవాసులను చంపేశారు. పోలీసువారు దొంగలనుపట్టుకోవడానికి వారి వెంట వెళ్లారు. అన్నవార్త నిజమేనని ప్రభుత్వాధికారులు ప్రకటించారు. (అ. ప్రె.)

ఒక మ్యునిసిపలుచేర్మను యిద్దరిని హత్యచేయుట

కరాచీ, అక్టోబరు 22:—

సింధులో తాండో మహమదుఖాను అనే గ్రామములో మ్యునిసిపలు ఛైర్మెనుగారు సింధు అసెంబ్లీలో సభ్యుడుగా వున్న మీరుకులాం అల్లాఖానుగారికిన్నీ, సేటుహాజీమహమదుమెమనుగారికిన్నీ భూములనుగురించి వివాదకలిగింది. మెమనుగారు కోర్టులో దావాచేశారు. ఆఫూమిలోకి అల్లాఖానుగారు వెళ్లగూడదని కోర్టువారు యినుజంక్షను ఉత్తరువుచేశారు. ఖానుగారు నిన్నరాత్రి ఆవుత్తరువును వుల్లంఘించి తనపక్షంవారితో ఆ భూమిలో ప్రవేశించారు. అక్కడ రెండు పక్షాలవారికి కొట్లాట జరిగింది. ఆ కొట్లాటలో ఖానుగారు సేటు హాజీమహమదుమామనుగారిని, ఆయన నవుకరును హత్యచేశారని తెలిసింది. అల్లాఖానుగారు ప్రధానమంత్రి బందహాలీఖానుగారికి జ్ఞాతి. అందువల్ల ప్రధానమంత్రి కరాచీ నుంచి వెంటనే ఆ గ్రామానికి వెళ్లాడు. (యు. ప్రె.)

సావర్కరుగారి తంతివార్తకు సింధుగవర్నరు ప్రత్యుత్తరము

సింధులో చాలా హత్యలు మొదలయినబిజరుగుతున్నాయి గనక ప్రజలను కాపాడడానికి దొరతనంవారు గట్టి యేర్పాట్లను చేయవలెనని విడి. సావర్కరుగారు సింధుగవర్నరుకు తంతివార్తను పంపారు. దొరతనంవారు తగిన యేర్పాటులన్నిటి చేస్తునేఉన్నారు. ఇటుపైకూడా యీ ఏర్పాట్లు చేస్తూనేవుంటారు. అని గవర్నరు సావర్కరుగారికి తంతిని పంపాడు.

గవర్నరు తన ప్రత్యేకాధికారాలను ఉపయోగించవలెను

సింధులో ఘోరకృత్యాలు చాలా అధికంగా జరుగుతూ వున్నందున ప్రజలకు ప్రాణభయం అధికమయింది. దానితోపాటు యితరులయందు నమ్మకం కూడా తగ్గిపోయింది. అందువల్ల ధనవంతులు వాణిజ్య వ్యాపారాలు చేసేవారికి బహు లియ్యడానికి భయపడుతున్నారు. అందువల్ల వాణిజ్య వ్యాపారాదులు నిలచిపోయే స్థితి కలిగింది. గనక గవర్నరు వెంటనే తన ప్రత్యేకాధికారాలను వుపయోగించి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పవలెను." అని కరాచీకొటను ఆసోసియేషనువారు గవర్నరుకు వకవిజ్ఞప్తి పంపారు.

చాకు గ్రామంలో 144 వ సెక్షను

సింధులో సుక్కూరుజిల్లాలో చాకు అనే గ్రామంలో 144వ సెక్షనును అమలులో పెట్టారు. (అ. ప్రె)

రిక్రూటుమెంటు ఉపసంఘము

సైనికోద్యోగములకు దరఖాస్తుపెట్టువిధము

మదరాసు, అక్టోబరు 22:—

రిక్రూటుమెంటు ఉపసంఘము అత్యవసర సమావేశం నేడు కర్నూలు డి. ఎం. రీడుగారి అధ్యక్షతనజరిగెను. సైనికోద్యోగములకు దరఖాస్తులు పైకొను విధానము నిర్ణయించబడెను. విమానశాఖయందు సానుకవిమానము ఉద్యోగములకు దరఖాస్తుపెట్టువారు మందుగా జిల్లా రిక్రూటుమెంటు ఉపసంఘములకు పంపవలెను. ఆ సంఘము వాటన్నింటిని పరిశీలించి కలక్టరు ద్వారా పక్షమున కొకసారి కొన్ని దరఖాస్తులను శిఫార్సుచేసి మదరాసు పురుషేపటలోనున్న విమానదళం రిక్రూటుమెంటు ఆఫీసరుకిపంపెదరు. ఆతను వాటిని పరిశీలించి, అవసరమని తోచిన వారిని సందర్శనార్థం పిలిపించి కొందరిని యెంచి, ఉత్తీర్ణులైనవారి పేర్లను విమానదళ కేంద్రమునకు పంపెదరు.

కమిషన్లు ఉద్యోగాలకు దరఖాస్తులు సరాసరి పురుషేపటలో ఎయిరుఫోర్సను రిక్రూటుమెంటు ఉద్యోగికి పంపవచ్చును.

FREE
FANCY WRIST WATCHES

Our Medicine genuine "JOHRA HUSNA" (Regd.) removes hair from any part of the body. By its use no hair will grow there in your life time. The skin becomes smooth, soft and, beautiful like silk. Price per bottle Rs. 2/-

To make this medicine famous, a fancy wrist watch is given free with every bottle as a present. This watch is strong and beautiful for which we give a guarantee of ten years. Guarantee receipt is sent with every watch.

IMPORTANT NOTE:— If the goods are not approved the price will be refunded. Buyers of 3 bottles at a time will get 3 fancy wrist watches and free postage.

LONDON COMMERCIAL COMPANY
P. O. Box No. 27 (A. P.) Amritsar
(India)

ట్రెయినరు తన టీముకు
క్రూషెన్‌సాల్టు ఇచ్చుట
ఫుట్‌బాల్ ఆటగాండ్రకు
ప్రతిదినము ఒక మోతాదు

ఫుట్‌బాల్ పందెమును చూచిన పక్షమున అందు పాల్గొనుచుండు ఆటగాండ్రసామర్థ్యము, దేహదార్ఢ్యమునకు మీరు ఈర్ష్యచెందరా? వారున్నంతటి చురుకుగాను, ఉత్సాహముగాను మీరుగూడ ఉండవలెనని వాంఛించెదరా? అటులైన ప్రొఫెషనల్ ట్రెయినరు తనటీములోని వారినందరిని ఆరోగ్యవంతులుగాను ఉత్సాహముతో కూడినవారుగాను చేయుటకు ఏమిచేయుచుండెనో తెలుసుకొనుడు:—

"ఫుట్‌బాల్ ఆటలో ప్రతిభాశాలురని ప్రసిద్ధిగాంచిన ఆటగాండ్రకు ప్రస్తుతము నేను ప్రొఫెషనల్ ట్రెయినరుగానున్నాను. ఈపని యందు 14 సం॥ ల నుండి నిమగ్నుడనై యుంటిని. క్రూషెన్ సాల్టు అద్భుతగుణ మొసంగును. మలబద్ధకమును తొలగించుటయే గాక శక్తిసామర్థ్యి మొసంగును. నా టీములో నున్న వారికందరికి ప్రతిదినము ఉదయము క్రూషెన్ సాల్టు యొసంగుచుందును. అది వారి కాలేయము, మూత్రపిండములు క్రమముగా పని చేయుటకు సహాయపడును. వివిధరకముల ఆటలను ఆడుచుండు వారికి నేను క్రూషెన్ సాల్టు ఇచ్చుచుంటిని. నా రోగులకు గూడ ఎక్కువగా వాడితిని. ధాతుపుష్టి తగ్గినవారికి, కీళ్లనొప్పులు, నాడీవ్యాధియున్నవారికి గూడ ఇదే వాడితిని."

— J. J. J. (Certified Masseur)

ప్రతిదినము క్రూషెన్ సాల్టు సేవించుచుండిన శరీరములోని వివిధ అవయవముల నిత్యకృత్యములను సక్రమముగా నిర్వర్తించును. కాలేయము, మూత్రపిండములు, జీర్ణకోశము ఆరోగ్యముగా నుండి ఎక్కువ సమర్థతతో పని చేయునట్లు పలిపి శరీరములోని విషజన్యపదార్థములను, విషపదార్థములనుపూర్తిగా బయటికి వెడలగొట్టును.

కావలెను

పట్టు, నూలు, ఉన్నిగుడ్డలకు యేజంట్లు కావలెను. సరసమైన ధరలు. జీతము 100/- ప్రయాణపు బత్తాలేరు. వివరములకు శాంపిళ్లుకు వ్రాయుము. పూర్తి సెట్టుతో పాలోజైకీ మాదిరీలు గూడ పంపబడును.

GIRSON KNITTING WORKS,
Dept. 82, LUDHIANA.

ఆంధ్ర సెనేటు ఎన్నిక

ఆంధ్ర పట్టభద్రులకు విజ్ఞప్తి

శ్రీమతి పెద్దాపు కామేశ్వరమ్మ బి. ఏ. గారు ఖ్యాతిగాంచిన ఆంధ్ర సారస్వతమణి రిజిస్టర్డు పట్టభద్రుల నియోజకవర్గమునుండి ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటుకు ఎన్నికోబడుటకు అభ్యర్థిగా నిలిచియున్నారు. ఆమె దేశమునకును, స్త్రీల అభివృద్ధి, ఉద్యమమునకు చేసిన సేవ అందరికి బాగా విదితమే.

పట్టభద్రులు తమ సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యపట్లు యీమెకిచ్చి యీమె అభ్యర్థిత్వమును బలపరచి జయము లభింపజేయవలెనని కోరుచున్నాను.

సంగి జి. దుర్గాబాయి, టి. యస్. రామకృష్ణారెడ్డి, చిత్తూరు టి. విశ్వనాథం, విశాఖపట్నం ఏ. కాశీశ్వరరావు బెజవాడ బి. ఎస్. మూర్తి మదరాసు, కస్తూరి శేషగిరిరావు మదరాసు కే. చంద్రమౌళి, గుంటూరు కే. కోటిరెడ్డి ఉపయం, బాసినీడు, మదరాసు తిక్కవరపు శ్యామలాదేవి నెలూరు.

మదరాసు, అక్టోబరు 23:—

సింధు ప్రభుత్వం విశ్వవిద్యాలయ విచారణ సంఘంవారు ఆదివారం సాయంత్రం మదరాసువచ్చి, సోమవారము మదరాసు విశ్వవిద్యాలయంచూచి, నిన్నరాత్రి చిదంబరం వెళ్లిరి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే కంపెనీ, లిమిటెడ్.

ఈ రైల్వేకు చెందిన కాకినాడ టౌన్ - కోటిపల్లి - సోమగుండం బ్రాంచి 1940-వ సంవత్సరము నవంబరు 6-న తేది బుధవారమునుండి అన్నిరకముల ట్రాఫిక్ పనులకు రద్దు చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

గంజాం పంచాంగం

శ్రీవిక్రమ సం॥ ఆశ్వయుజ బ॥ అష్టమి అక్టోబరు 24 గురువారం

సు॥ ఆ సా 5-50 పుష్య రా 11-21 వర్జ్యం ఉ 7-34 మొ 9-9 కు.

బ॥ నవమి అక్టోబరు 25 శుక్రవారం

సు॥ న సా 4-30 ఆశ్రే రా 10-36 వర్జ్యం వ 11-45 మొ॥ 1-18 కు.

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ అక్టోబరు నెల 23-వ తేదీ

బుధవారము

జాతీయ ప్రభుత్వము

యుద్ధము ప్రపంచమునంతను ఆవరించుచున్నటుల గాన్పించు నీ సమయమున నన్ని దేశములును ఆత్మరక్షణకు ప్రయత్నముల జేయుట సహజము. అందుకు జాతీయ ప్రభుత్వ నిర్మాణ మవసరమని బ్రిటను సాదృశ్యమే చాటుచున్నది. బ్రిటిషు సామ్రాజ్యము నందు అధినివేశ స్వతంత్ర రాజ్యములుగనున్న దేశములన్నియును తత్రాముఖ్యమునుగనుగొనినవి. ఆ ప్రజాప్రతినిధి సభలందు ప్రతిపక్షమున నున్నవారు సైతము దేశరక్షణాంశమను ముఖ్యముగనెంచి యుద్ధ ప్రయత్నములందు యే విధముగ దేశమంతయును గలసి పాటుబడవలయునో యోచించుట అవసరమని యెంచుచున్నారు. ఆస్ట్రేలియాలో నేడట్టి ప్రయత్నములు జరుగుచున్నట్లును, ప్రధాన మంత్రి మెంజీసుగారు ప్రతిపక్ష కార్మికపక్షముతో గలసి ప్రభుత్వమునందు పని చేయుటకు నేర్పాట్లను జేయుచున్నట్లును దెలియుచున్నది.

ఆస్ట్రేలియా కామనువెల్తు పార్లమెంటులో కమ్యూనిస్టు పక్షముతో సంబంధములేని కార్మికపక్షనాయకుడు కర్టెనుగారు తమ పక్షము యొక్క యుద్ధ విధానమును మున్ను వివరించుచు గ్రేటు బ్రిటనుకు సహాయము జేయుటయు, ప్రధానముగ ఆస్ట్రేలియాను రక్షించుటయు, ముఖ్య మని యెంచిరి. నిర్బంధసైకనివిధాన మును ప్రవేశపెట్టి విదేశములకు సేనలను బంపుట యిష్టములేదనిరి. యుద్ధము నకై దేశము నప్పులపాలుజేయక దేశమునకు గల పరపతినుంచియే యుద్ధమునకు సహాయము చేయవలెననియు ప్రకటించిరి. ఆయాశయముల నాచరణలో బెట్టుటకే యిప్పటికిని సిద్ధముగ నుండి న్యూజీలాండులో వలెనే జాతీయప్రభుత్వమునందును, యుద్ధనమాలోచక సంఘమునందును దమపక్షము పాల్గొని యుద్ధప్రయత్నములకు దోడ్పడునటుల నామవారం జరిగిన పార్టీమానేజర్ల సభలో జెప్పిరి. ప్రధాన మంత్రి యు జాతీయప్రభుత్వమునందు కార్మికపక్షమునకు సగము ఉద్యోగముల నిచ్చునటుల సిద్ధముగ నున్నట్లును సూచించెను. ఉభయపక్షములును జాతీయ ప్రభుత్వ నిర్మాణమునకు దగిన సమన్వయమార్గమును జేరెదరనుటకు సందియము లేదు.

ఈ సందర్భమున జాతీయప్రభుత్వ ప్రాముఖ్యమునుగూర్చిన్యూసౌతువేల్సు ప్రధాని మేయరుగారు సిడ్నీలో మాట్లాడుచు జెప్పినమాటలు గమనింపదగియున్నవి. "ఫెడరలు పార్లమెంటునందు ప్రజాభిప్రాయము ప్రతిఫలించవలెనన్న జాతీయప్రభుత్వ మేర్పడుట అత్యవసరము. మనము మహాప్రమాద స్థితిలోనున్నాము. దేశరక్షణావసరములను గురించి వెంటనే ఆలోచింపవలసియున్నది. అందుకు దేశమునగల పక్షభేదములను పరిష్కరించుకొని యేకము కావలెను. ఫెడరలు పార్లమెంటులో సభ్యులెవరైనను యీ ఐకమత్యము దూరమగునట్లు చేయుచున్నయెడల అది చాల శోచనీయమగువిషయము." ఈ మాటలను భారతీయులు చదివినపుడెట్టి భావములు గలుగునో బ్రిటిషు ప్రభుత్వము యోచించుకొనవచ్చును. భారతీయ ప్రజాభిప్రాయమును ప్రకటించుచున్న దేశీయమహాసభ జాతీయప్రభుత్వ నిర్మాణమునే గోరియుండెను. దేశరక్షణ ప్రాముఖ్యమును దెలుసుకొని అందు సహకారము జేయుటకు సిద్ధముగనున్నటుల ప్రకటించెను. బ్రిటనులోను, ఆస్ట్రేలియాలోను, న్యూజిలాండులోను, ప్రభుత్వములు ప్రతిపక్ష వర్గమువారిని సమాధానపరచుటకు ప్రయత్నములజేసి దేశరక్షణముయొక్క ప్రాముఖ్యమును గనుగొని ప్రయత్నముల జేయుచుండ యీ దేశమున కట్టి స్వాతంత్ర్యమెందు కీయరాదు? ఈ దేశమునకు గావలసిన యంశముల నన్నింటిని బ్రిటనే నిర్ణయించును, ఈ దేశమునుండి పొందగల యుద్ధసహాయము నంతను యీ దేశీయుల యిష్టముతో నవసరములేకుండ పొందగల మనుధీమాయొక్కటియే వారి నావరించెను, కాని అది ప్రజాస్వామ్యప్రభుత్వక్షణము గాదనుయోచన మాత్రము వారికి గలుగుటలేదు. భారత స్వాంత్ర్య ప్రభుత్వ విధాన మే విధముగ నుండవలెనో పర్యాయతీ యోచింపవచ్చుననియు, యిపుడున్న శాసనసభలకు బాధ్యతవహించు కార్యనిర్వాహక ప్రభుత్వమును నిర్మించవలెననియు గోరుటకు భారతీయులకు హక్కులేదా? దానిని తిరస్కరించుచు తాము కోరిన విధమున వైస్రాయి కార్య నిర్వాహకవర్గ విస్తరణమును యుద్ధ సమాలోచకసంఘ నిర్మాణమును జరిగిన జాతీయప్రభుత్వనిర్మాణ మగునా? న్యూసౌతువేల్సు ప్రధాని చెప్పినట్లు "ఫెడరలు పార్లమెంటునందు ప్రజాభిప్రాయమును నిజముగ ప్రతిఫలింపవలెనన్న, జాతీయప్రభుత్వమును నిర్మించుట అవసరము." ఈ దేశమున కాంగ్రెసు కోరిన దదియే. అందుకు మతభేదములను, అల్పసంఖ్యాకపక్ష భేదములను, సంస్థానముల సమస్యను అడ్డుపెట్టి జాతీయాభివృద్ధికి రాజకీయాభివృద్ధికి అనవసరముగ నాక్షేపణల గల్పించుచున్నారు. ప్రస్తుత యుద్ధనమయమున నన్నిపక్షములను యేకము జేయుట యెట్లను నాలోచనయే బ్రిటనుకు తట్టుటలేదు. ఇపుడు సహకారముచేయని రాజకీయ పక్షములనుగూడ అట్లే అభిశంసింపవచ్చును గాని యియ్యవి కోరునంశములు నిజముగా జాతీయ లక్షణములతో గూడిన వని ప్రజాస్వామ్యప్రభుత్వము లంగీకరింపక తప్పదు. ఇప్పటికైను 'కాంగ్రెసు కోరినటుల జాతీయప్రభుత్వమును నిర్మించి భారత దేశ రక్షణమునకును, యుద్ధప్రయత్నములకును ప్రజాసమ్మతిమార్గముల బ్రిటిషు ప్రభుత్వము సంచరించుననియు, నిర్బంధవిధానమును విడనాడుననియు నాశించుచున్నాము.

కాంగ్రెసు: ఢిల్లీ అసెంబ్లీ

రాష్ట్రములందు కాంగ్రెసు మంత్రివర్గముల విరమణముతోబాటు కేంద్ర శాసనసభ యందలి కాంగ్రెసు సభ్యులును, కాంగ్రెసు ఆదేశముల ననుసరించి ఆ సమావేశములకు వెళ్లుటలేదు. ప్రజాప్రాతినిధ్యము వహించు సభ్యుల అభిప్రాయములనుగాని, సూచనలనుగాని ప్రభుత్వము లెక్కచేయనపుడు వారు కేంద్ర శాసనసభయందలి చర్చలలో పాల్గొని ప్రయోజన మేమియు నుండనిమాట నిజమే. భారతదేశము గూడ జర్మనీపై యుద్ధమునుజేయు దేశముగ ప్రకటించినపుడు ప్రజా ప్రాతినిధ్యము వహించునటులజెప్పి కేంద్ర శాసనసభల యంగీకారమును బొందియుండవలసినది. అట్టి ప్రతిపాదనము గెల్చుటయు కష్టముగాదు. అయినను వాని యిష్టముతో నిమిత్తము లేకుండ ప్రభుత్వము ప్రవర్తించుటవలన కాంగ్రెసు సభ్యులు తమ అసమ్మతిని దెల్పుటకై శాసన సభలను నిషేధించిరి. ఈ అసహాయ వైఖరి నిరంకుశ ప్రభుత్వ దృక్పథము నందీషణ్మాత్రమైన సుభేదమును గలుగజేయ లేదు.

ఇంకను యెంతకాలమీ నిషేధమును సాగించుటయను ప్రశ్న కొందరు రాజకీయ వేత్తలను బాధించుచున్నది. నిన్న దేశముఖుగారొక ప్రకటన జేయుచు కాంగ్రెసు వర్కింగు కమిటీ యీ బహిష్కార ఆజ్ఞాపత్రము నుపసంహరించుకొనుట ఉత్తమమని సూచించిరి. శ్రీ సత్యమూర్తిగారును అట్టి అభిప్రాయమునే వెల్లడించుచుండిరి. పార్లమెంటరీ కార్యక్రమము ననుసరించవలెనను వాంఛగల వారందరును యిట్టి అభిప్రాయమునే దెల్పెదరు. కాంగ్రెసు అధ్యక్షుడుగూడ, కాంగ్రెసు సభ్యులు ఢిల్లీ అసెంబ్లీకి వెళ్లుటకు ననుజ్ఞనిచ్చుటయే తమవ్యక్త్యభిప్రాయమనియు నీ మధ్య సూచించిరి. వర్కింగుకమిటీ మాత్ర మీవిషయమున నెట్టి నిర్ణయమును జేయలేదు.

నవంబరులో ఢిల్లీలో సమావేశము కానున్న అసెంబ్లీ కార్యక్రమమును గాంచినయెడల ముఖ్యమగు నంశములు చర్చకు రానున్నవని తెలియగలదు. ప్రభుత్వమువా రనుసరించుచున్న విధానముమీదను స్వతంత్రముగ ప్రజాభిప్రాయముల దెల్పుటకు నవకాశము గలుగగలదు. దేశరక్షణకు వలయు మార్గముల సూచింపవచ్చును. వ్యయ నిర్ణయమునందు దమయభిప్రాయముల ప్రకటింపవచ్చును. వీనిని ప్రభుత్వము వారంగీకరింపకపోయినను జాతీయ ప్రజాభిప్రాయమెటులున్నదో ప్రభుత్వమునకు దెల్పుట యవసరము. కాంగ్రెసు వర్కింగు కమిటీయైనను యీ నిషేధము సర్వకాలము నుండవలెనని యుద్దేశించి యుండలేదని తలంచెదము.

ప్రభుత్వదృష్టిలో మార్పురానపుడు, పరిస్థితు లేమియును మారనపుడు, కాంగ్రెసు సూచించిన జాతీయ ప్రభుత్వ నిర్మాణ సూచనను తిరస్కరించినపుడు కాంగ్రెసు సభ్యులను కేంద్ర శాసన సభలలోనికి పొమ్మనుట యెట్లు అనుశంక కలుగవచ్చును. జాతీయప్రభుత్వ నిర్మాణమును సారాంశముగ గొని దానిపై ప్రజాభిప్రాయమును ప్రకటించుటకుగాను కాంగ్రెసుసభ్యులను రాజీనామా నీయవలసినదిగా కోరి యుండవలసినది. అటుల చేయకయు, వారిని శాసనసభలలోనికి పోనీయకయు పార్లమెంటరీ కార్యక్రమమును స్తంభింపచేయుట సముచితముగ లేదు. నవంబరు సమావేశమునకు కాంగ్రెసు సభ్యులు హాజరగునటుల వర్కింగుకమిటీవా రుత్తరువుచేయుచు నిషేధాజ్ఞను తొలగించెదరని ఆశించెదము.

రాయలసీమ—ఆంధ్రదేశము

తెలుగు అభివృద్ధియైన విధము

తెలుగుమండలముల ఐక్యతావశ్యకము

తెలుగునకు జన్మభూమి రాయలసీమ

బళ్లారి ఆంధ్రసభా వార్షికోత్సవ ఉపన్యాసములు

(స్వకీయనిలేఖిని)

బళ్లారి, అక్టోబరు 21:—

"రాయలసీమ"— ఆంధ్ర దేశమును గురించి, పలోస్పీట టీచర్సు ట్రైనింగుస్కూలు ప్రధానోపాధ్యాయులైన, కె. వెంకటనారాయణరావు ఎం. ఏ., గారు, నిన్నరాత్రి జరిగిన ఆంధ్రసభ వార్షికోత్సవ సందర్భమున స్థానిక మ్యూనిసిపల్ హైస్కూలులో ఉపన్యసించిరి. కడప జిల్లా బోర్డు అధ్యక్షురాలైన శ్రీమతి కె రామసుబ్బమ్మగారధ్యక్షపీఠము నలంకరించిరి.

కృష్ణదేవరాయలు తెలుగువారు

కె. వెంకటనారాయణరావుగారుపన్యసించుచు, ఇట్లు చెప్పిరి:— బళ్లారిమండలములో ఆలూరు తాలూకా రెవెన్యూలెక్కలలో వేములవాడ భీమకవి స్మారకోత్సవమునిమిత్తము జాగీరులు ఇటికిని ఏర్పాటు చేయబడియున్నవి. కృష్ణదేవరాయలు తెలుగువాడనుట కుదాహరణగా, తరిమేల, జొకు, కంభిమెట్టలలోనున్న రాజవంశము వారలకు తెలుగే మాతృభాషగా నున్నది. కృష్ణదేవరాయలే "దేశభాషలందు తెలుగు లెస్స" అని చాటినాడు. తెనుగునాయకులను దక్షిణదేశములకు ప్రతినిధులునుగా బంపెననియు, తన కూతుండ్రను తెనుగరాజులకు రామరాజాదులకిచ్చి వివాహమొనర్చెననియు, ఆంధ్రభోజుడనిపించుకొని అష్టదిగ్గజముల కండగానుండి ప్రతి సంవత్సరమూ వసంతోత్సవములలో కవిసమ్మేళనము జరిపెననియు, తెనుగువారైన శాతవాహన చక్రవర్తులు రాయలసీమ ప్రాంతమువారేననియు కర్ణాటకరాజులపాలనములోనే అనంతపురం బళ్లారి, కడప, చిత్తూరు, కర్నూలు, కోలారు, నెల్లూరు మండలము లొక రాజ్యవిభాగమై ప్రత్యేకపాలనా సౌకర్యము లనుభవించెననియు ఆదినుండియు అనేక రాజుల విజృంభణలకాలవాలమైన యీ దేశము రాయలసీమయనుట సార్థకమనియు, 'రాయ' శబ్దము కర్ణాటకమేయైనను అందు న్యూనతలేదనియు, ఏనన, కంపభూపతికాలమునుండి, కర్ణాటకమనియు, తెలింగానాయనియు యీసీమకు నామాంతరములున్నవనియు, దాక్షిణాత్యభాష ద్రావిడ దేశములో శీతోష్ణాది భేదములననుసరించి, తమిళము, కన్నడము, తెలుగుగా మారినదనియు, వాఙ్మయాకారము మొదట తమిళమునకు, పిమ్మట కన్నడమునకు, చివర తెనుగునకును ఏర్పడినను, అన్నిటి లో తెలుగే సువర్ణపర్యాంగ సంపన్నమనియు, చెప్పి

ఇకనూవెంకటనారాయణరావు గారిట్లుపన్యసించిరి:—మహారాష్ట్రులలోని తిలాంగు సమాఖ్యను జాచియు, గోండులలోని తెలుంగు దెవుడు స్మరించియు, తెలుంగు, పశ్చిమోత్తరభాగము నుండి మన దేశమునకును, ఆతర్వాతి మన తెలంగాణానుండి ఉత్తరాంధ్రసీమకును వ్యాపించినదనుల నిస్సందేహము. ఇట్టి విషయమునే "కణ్మారెయాద కన్నడ" మను పరిశోధనాత్మకగ్రంథరత్నమున శ్రీ జోషిగారు రుద్ఘోషించినారు. ఈ గ్రంథము నవీన కన్నడభాషా పరిశోధకుల యగాధ కృషిని సూచించుచు, నాంధ్రు లందరికి పఠనీయమైయున్నది. తేకుమళ్ల వారుకూడ ఆంధ్రశబ్దము జాతి వాచకమే కొని, దేశ భాషా వాచకము కాదని సిద్ధాంతీకరించినారు. ఆంధ్ర పదము నంటగట్టుకొని వ్రేలాడుటకంటె, ప్రాచీనమగు తెలుంగు పదమును, తత్తుల్యముగ ప్రాచీన వైభవమును దలపించు రాయశబ్దమును ఉత్తరోత్తరము ప్రముఖములైనవని దెలసి, రాయలసీమ యనుటయే లెస్సయని, మనముదరము నిశ్చయాత్మకుల మగుటయే, సమంజసము గదా!

రాయలసీమ వ్యక్తిత్వము

ఇంతకు లేలిన దేమన, నిజామాంధ్ర కర్ణాట కాభిఖ్యలదనరారిన తెలింగానా, రాయలసీమలు, ఉత్తరాంధ్రములను మూడుభాగములే యాంధ్ర దేశమున ముఖ్యవిభాగములు. ఈత్రివిధ్యమూన త్రిలింగ దేశమున రాయలసీమలో నెల్లూరు, కడప చిత్తూరు, అనంతపురము, కర్నూలు, బళ్లారి మండలములును, గుండ్లకమ్మ ప్రాంతమును, కోలారును చేరినవి. శ్రీశైల కాళహస్తీశ్వరుల యనుగ్రహలతలల్లు కొన్న పావన క్షేత్ర పరిసరారణ్య జనపదసీమయంతయు, లేక తుంగభద్రా సుండ్లకమ్మా పినాకినీ శీతలోర్మి దోలికల నోలలాడు సుగంధమారుతము లాలయు, శేషాద్రి పలనాడు మొదలగు వీర ప్రసవావనీ తలంబులెక్కగొన్న దక్షిణమండలములన్నియు, రాయలసీమయనియు, రాయలసీమ కర్ణాటప్రాంతమును, శుద్ధకన్నడ కర్ణాటసీమనుండి, శ్రీపాంపీ పంపాపతి తనకరుణాప్రాంగదృద్ధ్వయ ప్రసారణంబున వేలు ఇరవు మన్నాడనియు, నిశ్చితార్థ మేర్పడు నన్నది. పొడుగయిన బొన్నదంట్లచేలతో పాంద్రారణ్యముల నిబిడీకృతములగు నల్లకనుమలతో, బంగారు వజ్రపుగనులతో, అవమాన పన్నకినినీ రక్తపాతమునకు వెన్వెంటనే యొడిబట్టి నిల్చుకటికమానిసులతో, అపూర్వమేధాంపదకు వాసములైన మోక్షగుండ (విశ్వేశ్వయ్య) సర్వేపల్లి (రాధాకృష్ణన్) ప్రభృతిధీరగత్తనుల వంశముల కాది జన్మభూములగు పల్లెలతో నొప్పారు రాయలసీమ వాగంకతకు, జీవిత భాషావేషములను నుత్తరాంధ్ర జనాంగ జీవనములకు నంతర మవంతరముగ జూపట్టుటచే, రాయలసీమ ప్రత్యేక వ్యక్తిత్వమును బోషించుకొనుటయు, తెలింగానా ప్రజలతో నేకీభవించుటయు, స్వభావోచితంబు సహజంబని రాయలసీమవాగు తెలిసికొనుటమేలు. ఇదను సారిగనే, రాయలసీమ వారి భాషాసేవయు ప్రత్యేకవ్యక్తిత్వమును జాటుచున్నది. కదిరీ నారసింహుని పాదముల మ్రోలబయలుదేరి, పలనాటి బ్రహ్మయ్యరకు సెగడు నుడుకుర క్తపు దుందుడుకు, కృష్ణకవ్వలి యొడ్డునుండి, సివిలు వ్యాజ్యముల యుక్తిప్రయోగ వైశద్యములో, గోదావరి వేదఘోషములో, లీనమై చల్లారిపోవు క్రమ మరసిన వారికి పరమార్థము గ్రాహ్యము గాక పోదు." తెలుగునకు జన్మభూమి రాయలసీమే యైనను, భాషను సంస్మరించి సారస్వతస్థితికి దెచ్చినకీర్తి యుత్తరాంధ్రులదేనియు, గ్రామకక్షలుమాసి రాష్ట్రకూటక్షత్రవంశజులగు రెడ్లందరు రాయలసీమలో నేకమై వారిదృష్టిని తెలుగుదేశముపైకి త్రిప్పిన ఎడల యీ ఆరుజిల్లాలకు ఐకమత్యమును చేహత్తెడి మేధావులు బయలుదేరిన రాయలసీమ గొప్పఅభివృద్ధికి రాకతప్పదనియు, రాయలసీమ వీరులు తొల్లిటివలె ఇప్పటికూడ యుద్ధసహాయమును బ్రిటిష్‌వారికి మనచక్రవర్తికిచేసి గౌరవ స్థానమును సంపాదించి రాయలసీమకు మంత్రి పదవిని లభ్యపరచు కొందురని తామాశించుచుంటిమనియు, ఇవెప్పుడూ వెంకటనారాయణ రావుగారు, తమ విద్వదుపన్యాసమును చాలించిరి.

అధ్యక్షురా లంత్య వచనములలో, ఆంధ్ర జిల్లాల ఐక్యీకరణము వాంఛనీయమనియు, అందులో వెనుకబడిన జిల్లాలకు రక్షణలు కల్పించుకొన వచ్చుననియు ఉద్బోధించిరి.

ఆంధ్ర సభాధ్యక్షులైన కరూరు నరసింహశాస్త్రిగారంత్య వందనార్పణ చేయుచు, యీ పథకు మతముతో గాని, రాజకీయములతో గాని సంబంధము లేదని చెల్లుబాటు చేసిరి.

★ వ్యాఖ్యలు-విమర్శలు ★

"అధికారం (మనిషిని) చెడుస్తుంది. సంపూర్ణాధికారం సంపూర్ణంగా చెడుస్తుంది" (Power corrupts; absolute power corrupts absolutely) అన్నాడు హెచ్. జి. వెల్సు. సాధారణపరిస్థితుల్లో సాధారణచట్టం కింద ప్రభుత్వానికి కొలవలసినంత అధికారం వుండనేవుంది. యుద్ధసమయంలో డిఫెన్సుచట్టం ద్వారా ప్రభుత్వంవారికి సంక్రమించిన అధికారాలు అసాధారణమైనవి. ఇలాంటప్పుడే నిరపరాధులు నిర్బంధచర్యలకు గురికాకుండా వుండేందుకు ప్రభుత్వం ఎక్కువ జాగ్రత్తపడాలి.

* * *

యుద్ధసమయంలో, డిఫెన్సు చట్టం అవకాశంగా పెట్టుకొని పోలీసువారు గౌరవనీయులైన ప్రజాప్రతినిధుల న్యాయసమ్మతమైన విధి నిర్వహణానికి ఎలా అడ్డు తగులుతున్నారో శ్రీ డి రామలింగారెడ్డిగారిపై తేబడ్డ అభియోగమూ, విచారణా, తీర్పులవల్ల విశదమవుతూంది. రామలింగారెడ్డిగారు కాంగ్రెసుసభ్యులూ, విద్యావంతులే కాక చెన్నపురి అసెంబ్లీ సభ్యులుకూడాను. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో దేశీయులకు, ముఖ్యంగా మన నియోజకవర్గంలో వుండే ప్రజలకు కర్తవ్యాకర్తవ్య నిరూపణ చేయవలసిన బాధ్యత వారిపైనవుంది. ప్రజల కర్తవ్యం బోధింపతగిన శాసనసభ్యులు తమ బాధ్యతను గుర్తించే ప్రజాప్రబోధం చేస్తారని భావించవలసి వుంటుంది. డిఫెన్సు నిబంధనలను వుల్లంఘించటం తమ వుద్దేశంకాదని విచారణ ఆరంభంలోనే శ్రీ రెడ్డిగారు స్పష్టం చేశారు.

అయినా ప్రాసిక్యూషన్ వారువారి మాటల్లో కంటె తమ తాబేదారులైన పోలీసువారి మాటల్లోనే యెక్కువ విశ్వాసం ఉంచారు. చివరకు విచారణలో ప్రాసిక్యూషన్ సాక్ష్యం పూర్తి నిరాధార మని రూఢి అయింది. రామలింగారెడ్డిగారి నిర్దోషిత్వం రుజువైంది.

* * *

శ్రీ రామలింగారెడ్డిగారు నిర్దోషులని నిర్ణయింపబడటం కేవలం వ్యక్తిగతంగా వారి విజయమే కాదు. ఇంకా ఎన్నో ఇతర విధాల ఈ తీర్పు చాలా ప్రాముఖ్యమైంది. డిఫెన్సుచట్టంకింద దేశంలో అనేకమంది నిర్బంధంపాలై జైళ్లలో మగ్గుతున్నారు. వీరందరిపైన మోపబడ్డ నేరం ఏమిటో, వీరిని నేరస్థులుగ నిర్ధారణ చేయటానికి పోలీసువారికిగల ఆధారం ఎలాంటిదో ఈ నిర్బంధితులకుగాని, ప్రజలకుగాని ఏమాత్రం తెలియనే తెలియదు.

శ్రీ రామలింగారెడ్డిగారే గనక డిఫెన్సు పెట్టుకోకుండా వుంటే, ప్రాసిక్యూషన్ వారు హోదాపెట్టిన సాక్షుల మాటే—అబద్ధమో సుబద్ధమో—ఖాయమయ్యేది. అనవసరంగా శ్రీ రెడ్డిగారు అపరాధులుగ నిర్ణయింపబడి, దండింపబడేవారు. ఇందుకు సందేహంలేదు. డిఫెన్సు చట్టం క్రింద నిర్బంధింపబడి ప్రస్తుతం కారాగృహవాసం చేస్తున్న వేలకొలది దేశసేవకులకు రుజువుచేయటానికి నామమాత్రమైన విచారణకూడా జరిగివుండలేదు. వీరిలో వాస్తవంగా ఎంతమంది దోషులో చెప్పటానికి ధైర్యమూ, విచారణా, సాక్ష్యం, తీర్పూ ఇలాంటి తంతేమీ లేనేలేదు. ఈ విధంగా చూస్తే రామలింగారెడ్డిగారి విచారణ దేశానికి గొప్పమేలు చేసిందని చెప్పవచ్చు.

* * *

తమ పైఅధికారుల మెప్పు సంపాయిద్దామనే అభిలాషతో పోలీసు వుద్యోగస్థులు ఎక్కువ మందిపైన ప్రాసిక్యూషనులుమోపటం సహజమే. పర్యాయము, అహింస ప్రధానంగా పెట్టుకున్న కాంగ్రెసువాదులు శాసనోల్లంఘనం చేయుదలచినప్పుడు బహిరంగంగా చెప్పివేస్తారే గాని అందులో రహస్యప్రవర్తనమంటూ వుండదు. కాబట్టి కాంగ్రెసుప్రచారకులపైన చర్య వుచ్చుకోవలసివచ్చినప్పుడు ప్రభుత్వంవారు కొంతజాగరూకతను కనబరచవలసివుంటుంది. రామలింగారెడ్డిగారి విచారణ పోలీసుఅధికారులకూ, ప్రభుత్వంవారికీ ఈమాత్రం గుణపాఠాన్ని గలిపినట్టయితే ఈవిచారణ ఫలితం వృథాకానట్టు సంతోషించవచ్చు.

* * *

న్యాయస్థానాల్లో జూరరులుగ నియమింపబడేవారు ప్రభుత్వంవారి తాబేదారులు కాకపోయినా చట్టంప్రకారం కోర్టువారికి బాధ్యంచేయటంలో కొన్నివిధాలను నిర్వర్తించవలసివున్నారు. అంతమాత్రంచేత న్యాయాధిపతులు వీరిని కేవలం తమ కింది వుద్యోగస్థులుగ పరిగణించి చిన్న చిన్న లోపాలకోసం వారిని శిక్షించటం చాలా అసాధారణమనే చెప్పాలి. కొలంబో అపైజు కోర్టులో ఒకానొక జూరరు యిరవైనిమిషాలు కోర్టుకు ఆలస్యంగా వచ్చాడన్న కారణంపైన నిసిపాని కొక రూపాయి చొప్పున యిరవైరూపాయల జుల్మానా విధించాడటన్యాయమౌతుంది.

* * *

అంతేకాదు; తన మోటారుకారు డ్రైవరు మయానికి లేక పోవటంచాత ఆలస్యం జరిగిందని ఆ పెద్దమనిషి సంజాయిషీ చెప్పకున్నా "కారు లేకపోతే మరోవిధంగా టైముకు వచ్చియుండవలసింది" అని న్యాయమూర్తి కతినంగా అతణ్ణి మందలించాడట. ఒకవేళ జూరరుగా నియమింపబడిన పెద్దమనిషి ఆలస్యంగా రావటంవల్ల కోర్టుపనికి భంగంకలిగిందనుకున్నా అతనిపై జాయిషీ ఆమోదించి వుండవలసింది. లేదా, మరొకతూరి ఆవిధంగా జరగకుండా హెచ్చరించి వుండవచ్చు. అంతేగాని ఏదో మహాపరాధం చేసినట్టు జుల్మానా విధించటంలో—న్యాయమూర్తికి అధికారం వున్నప్పటికీ-వివేకం మాత్రం ప్రదర్శించలేదని చెప్పక తప్పదు.

* * *

చెన్నపట్టంలో అమ్మబడే ఆహార పదార్థాల్లో ఎంతెంత కల్తీ కలుస్తున్నదో పరిశీలిస్తే ఈ నగరవాసుల ఆరోగ్యం హీనస్థితిలో వున్నందుకు ఆశ్చర్యపడ నవసరం లేదు. పట్లికు అనలిస్టు యొక్క 1939 సంవత్సరపు నివేదికను బట్టి ఒక్క సెయ్యి అమ్మకం లోనే 516 కేసుల్లో 161 కేసులు కల్తీ కలిసినట్టుగా తేలింది. కల్తీ సెయ్యి అమ్మకం చట్టప్రకారం నిషేధింపబడినప్పటికీ ఈ అమ్మకం నిరాఘాటంగా సాగుతూనేవుంది. ఈ 161 కేసులు కూడా దాదాపు సెత్తిమీద డబ్బాపెట్టుకొని బజారుల్లో తిరిగి అమ్మకంచేసే చిల్లరబేరగాళ్లవే. కార్పొరేషను అధికారులు తరుచూ తనిఖీ చేస్తూండటంచాత దుకాణాల్లో కల్తీ అమ్మకం చాలావరకు తగ్గించని నివేదికలో సూచింపబడింది. ఈ చిల్లర బేరగాండ్లను పూర్తిగ తొలిగించటం వుంచిది కాదుగాని, పీళ్లందరి వద్దనూ లైసెన్సులు పుచ్చుకొని, కల్తీ అనేదిలేకుండా ఎప్పటికప్పుడు తనిఖీచేస్తూ ఉండటం చాలా అవసరం.

* * *

కాంగ్రెసు టికెట్టుపైన సంయుక్తరాష్ట్ర అసెంబ్లీకి ఎన్నుకోబడిన శ్రీఖన్వర్ ఆనందసింగ్ గారిప్పుడు కాంగ్రెసునుంచి తొలిగిపోయి, ప్రత్యేకంగా మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయటానికి ప్రయత్నిస్తున్నారు. ఒరిస్సాలో ఇలాగే కాంగ్రెసును ధిక్కరించి మంత్రివర్గాన్ని నిర్మించబోయిన గోదావరిమిశ్రాగారికైన సన్మానమే వీరికీ జరగవచ్చు. ఏనా, కాంగ్రెసుబలంతో ఎన్నుకోబడిన సింగ్‌గారు తమ సభ్యత్వానికి రాజీనామాయివ్వను అనటం ఇదెక్కడి రాజనీతి? పైకెక్కింతర్వాత నిచ్చెన తన్నేసే మహనీయుల కందరికీ ప్రత్యేక నైతికసూత్రాలుంటవి కాబోలు!

హిట్లరు-లావాలు సమావేశం

ఇంగ్లండుపై ఫ్రాన్సు యుద్ధము ప్రకటించునా?

ఫ్రెంచిరాయబారి అమెరికాప్రభుత్వకార్యదర్శితో సంభాషించుట

చర్చిలుప్రసంగం హర్షింపతగినదని ఫ్రాన్సురాయబారి అభిప్రాయం

బర్లిను, అక్టోబరు 22:—

ఫ్రెంచి వైసు ప్రధానమంత్రిగా నున్న లావాలు మంగళవారంనాడు హిట్లరుతోడ్డకు వెళ్లి మాట్లాడెనని జర్మనురేడియోలో చెప్పబడెను. ఈ సమావేశమునకు జర్మను విదేశాంగమంత్రి వాన్‌రిబ్బెనుట్రాపుకూడా హాజరయ్యెను. హిట్లరు ప్రస్తుతం ఫ్రాన్సులోనే ఉన్నాడు. కాని ఏ వూళ్లో సమావేశం చేసియున్నాడో తెలియదు. అందువల్ల యీసమావేశం ఎక్కడ జరిగెనో తెలియదు.

న్యూయార్కు, అక్టోబరు 22:—

వాన్‌రిబ్బెనుట్రాపుగారు బర్లినునుండి నేడు బయలుదేరి వెళ్లిరి. కాని, ఫ్రాన్సులోని విచీనగరమునకే వెళ్లిరో, లేక స్పెయినులోని మాడ్రిడు నగరమునకే వెళ్లిరో తెలియదు. అని బర్లినునుండి అమెరికాకు వార్తవచ్చెను.

సమ్నర్ వెల్సుగారితో ఫ్రెంచిరాయబారి సంభాషణ

వాషింగటను, అక్టోబరు 22:—

అమెరికా సం॥ రా॥ లలో ఫ్రెంచి రాయబారిగానున్న హెన్రీహేగారు అమెరికా ప్రెసిడెంటుయొక్క కార్యదర్శియగు సమ్నరువెల్సుగారితో మాట్లాడిరి. సంభాషణ ముగిసినపిమ్మట బయటకువచ్చి పత్రికా ప్రతినిధులతో యిట్లు చెప్పిరి.

జర్మనీ పక్షమునచేరి ఇంగ్లాండుపై ఫ్రాన్సు యుద్ధమును ప్రకటించుననే విషయమై నాకు ఏ విధమైన వార్తయును తెలియదు

అమెరికాలోనున్న మార్టినీకు అనే ఫ్రెంచి ద్వీపము కలదు. అక్కడ ప్రభుత్వచర్యలను వ్యవహార పరిస్థితులను కనిపెట్టి చూచుచుండుటకై అమెరికా సం॥ రా॥ ప్రభుత్వము తరపున కొందరు తనిఖీదారులను పంపిరి. ఇంకను మరికొందరు తనిఖీదార్లను పంపుటవిషయమై వెల్సుగారును, హేగారును సంభాషించిరి.

విమానవాహక ఫ్రెంచి యుద్ధనావయగు "బెర్ను" అను నావమీద అమెరికాలో తయారు చేయబడిన 100 విమానాలు అచటకు పంపబడెను. ఆ విమానములను ఏమి చేయవలెనను విషయమునుగూర్చి అమెరికా ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వంతో కలిసి ఆలోచించుచున్నది.

చర్చిలు సందేశముపై అభిప్రాయము

బ్రిటిష్ ప్రధానియగు చర్చిల్లుగారి ప్రసంగమును గూర్చి ఫ్రాన్సులోని విచీనగరమందున్న ప్రస్తుత ప్రభుత్వము ఏమని అభిప్రాయ పడుచున్నది అని ప్రశ్నింపగా నాకు తెలియదు అని హేగారు జవాబుచెప్పిరి. చర్చిలుగారు చెప్పినది వామనస్సుకుకూడా నాటినది. ఫ్రెంచి ప్రజలుకూడా ఆహార వస్తువులను దిని బ్రతుకవలెనుగనుక, సముద్ర వ్యాపార బంధనము తగ్గించవలసినదిగా వారి అభిప్రాయమును తెలియచెప్పినయెడల ఫ్రెంచి ప్రజలకు కూడా వారి ప్రసంగం హర్షింపదగినదిగా ఉండేది. అని హేగారు చెప్పిరి.

ఫ్రెంచి సోషలిస్టులు ఇంగ్లాండును అభినందించుట

లండను, అక్టోబరు 22:—

స్వతంత్ర ప్రభుత్వంగల ఫ్రాన్సు భాగములో నున్న ఫ్రెంచి సోషలిస్టుపార్టీవారు యీక్రింది రీతిగా ఒక అభిప్రాయప్రకటన గావించిరి. తమ ప్రకటనపత్రమును ఇంగ్లాండులోనున్న ఫ్రెంచి సోషలిస్టుల యూనియనుయొక్క కమిటికి పంపిరి. ఆ ప్రకటన పత్రములో యిట్లు వ్రాయబడెను.

అఖిలప్రపంచమును తమకు బానిసరాజ్యముగా చేసికోవలెనని హిట్లరున్ను మనులోనియున్ను యత్నించుచున్నారు. వారి ప్రయత్నములను ప్రతిఘటించుచు అఖిలప్రపంచ స్వాతంత్ర్యరక్షణకై ఇంగ్లాండు ఏకాకిగా పోరాడుచున్నది. బ్రిటిషువారి ధైర్యసాహసములను ఫ్రెంచి సోషలిస్టుపార్టీవారు కొనియాడుచున్నారు. ఈ ప్రశంసా విషయములో ఫ్రాన్సులోని ప్రజలందరును ఏకాభిప్రాయులైయున్నారు.

జర్మను ఆక్రాంతఫ్రాన్సులో ఫ్రెంచివారికిగల బ్రిటిషుఅభిమానం

లండను, అక్టోబరు 22:—

ఫ్రాన్సులోని లా ఆవ్రే అను పత్రికలో మార్సెడీయట్ అను నాజీపక్షాభిమాని యిట్లు వ్రాసెను. ఈ వాక్యములు ఫ్రాన్సులో జర్మను అధికారంక్రిందనున్న ప్యారిసునగరపు రేడియోలో మంగళవారంనాడు చదివి వినిపింపబడెను:-

జర్మనీలో బ్రిటిషువారుబాంబులను వేయుటవల్ల కలిగిన నష్టములను సినిమాలు లండు ఫిల్ములుగా ప్రదర్శించడంగాని, అట్టి ఫిల్మును చూచి ప్రజలు ఆనందించడంగాని మేలిభోను తీగెలను ఛేదించెడివారిని కొనియాడుటగాని చాలా చెడ్డపని. అందువల్ల ఫ్రెంచి ప్రజలకందరికి ముప్పునాటిల్లును. ఇంకను జర్మనిని ఎదిరించి పోరాడుటకు అవకాశం కలదని భ్రమించెడి ఫ్రెంచివారు స్వదేశ క్షేమాభిలాషులుకారు.

గాలీసేనానితో ఫ్రెంచి ఇండో-చైనా గవర్నరు సంభాషించుట

డుఆలా, అక్టోబరు 22:—

ఆఫ్రికాఖండమధ్య ప్రాంతాలలోని ఫ్రెంచి కాలనీలను గాలీ సేనాని తనిఖీచేయుచున్నాడు. కామెరూన్సుబాద్ ప్రాంతమును సందర్శించిరి. కామెరూన్సుకు ముఖ్యపట్టణము యాండీ-చాడ్ ప్రాంతానికి ముఖ్యపట్టణము లామే. ఈ ముఖ్యపట్టణాలకు ఇంకను అనేక పట్టణములకు విమానంమీద గాలీసేనాని వెళ్లెను. అచటి ప్రజలు అచటి స్వదేశాధిపతులు ఆయనకు స్వాగత మిచ్చిరి.

లామేకోటవద్ద గాలీసేనానిని ఫ్రెంచిఇండోచైనా గవర్నరగు జనరలు కౌట్రూ కలిసికొని మాట్లాడెను. ఫ్రెంచిఇండోచైనాగవర్నరు లండనుకు వచ్చియున్నాడు. లండనునుండి యిచటకు వచ్చి గాలీసేనానితో మాట్లాడి తిరిగి ఇంగ్లాండుకువెళ్లెను. గాలీసేనాని డూఆలాకు వెళ్లెను.

గాలీసేనాని బలము వృద్ధియగుట

లండను, అక్టోబరు 22:—

గాలీసేనాని పక్షము చేరుచున్నవారి సంఖ్య హెచ్చుచున్నది. అన్నికేళాలలోని ఫ్రెంచిప్రజలును గాలీసేనానిపక్షమున చేరుచున్నారు అని నేడు కామన్సుసభలో బట్లరుగారు ఒకప్రశ్నకు జవాబుగా చెప్పిరి.

జపానులోని ఆంగ్లేయుల నిర్గమనం

వెడలిపోవలెనను నిర్బంధము లేదు

జపానులోని బ్రిటిషు రాయబారి సలహా

లండను, అక్టోబరు 22:—

జపానులోని బ్రిటిష్‌పౌరులు జపానువిడిచి వీలైనంత త్వరలో వెడలిపోవుట మంచిదని అచటనున్న బ్రిటిషు రాయబారివారికి సలహాయిచ్చెనని తెలియుచున్నది కాని నిర్బంధవిధిగా వెడలిపోవలెనని చెప్పటలేదు.

• పాంగైలో నున్న బ్రిటిషు పౌరులును, చైనాలో జపానువారిచే ఆక్రమింపబడిన ప్రాంతాలలోను గల బ్రిటిష్ పౌరులుకూడా వెడలిపోవుట మంచిదని సలహా యివ్వబడెను. ఆ దేశంలో యే చైనా జమీందారైనా వ్యాపారవ్యవహారములు లేనివారందరు వెడలిపోవలెనని చెప్పబడెను. ఇంతలో జరూరుగా అచటినుండి బ్రిటిషుపౌరులు వెడలిపోవలసిన అవసరంలేదు. అచట వర్తకవ్యాపారం చేసికొనుచున్న పౌరులు యథాశక్తిగా వ్యాపారము చూచుకొనుచునే యున్నారు.

పాంగయి, అక్టోబరు 22:—

చైనాలోని బ్రిటిషుపౌరులు వెడలిపోవుట యుక్తమని చెప్పబడినప్పటికిని ఇచటి బ్రిటిషు పౌరులు భయపడుటలేదు. కాని ప్రస్తుతం భారీగా ఏకమొత్తంగా జనాన్ని పంపివేయడం జరగదు. ఇంగ్లాండునుండి నిర్ధారణగా ఉత్తరువులు వస్తేనేగాని ఆపని జరగదు. టీన్సినులోని 90 మంది అమెరికనులు అచటినుండికొలదిమాసాలలో వెడలిపోనున్నారు. టీన్సిను ప్రాంతంలో 700 మంది అమెరికా సం॥ రా॥ పౌరులు కలరు.

అమెరికను పౌరుల నిర్గమనం

టోకియో, అక్టోబరు 22:—

మాంటెరీ అను స్టీమరు జపానులోని యోనే పోమా రేవుకు రాబోవు మంగళవారం చేరును. జపానులో నున్న 425 అమెరికను పౌరులకుటుంబములు ఆ స్టీమరుమీద వెడలి పోవుదురు. ఆ స్టీమరు చైనాలోని పాంగై రేవుకు నవంబరు 2 తేదీకి వెళ్లి అచట కూడ సుమారు అంతమంది అమెరికనులను ఎక్కించుకొని పోవును. ఆస్ట్రేలియాకు, న్యూజీలాండుకు కూడా వెళ్లి అమెరికాకు చేరును. మారిపోసా అను మరొక స్టీమరు నవంబరు మాసారంభములో పాంగైకు చేరును. కొరియాలోని అమెరికను పౌరులను ఎక్కించుకొని పోవును.

తాయిలాండు తగాదా

ఫ్రెంచి యిండోచైనాతో పోరాటంలేకుండా పరిష్కారంకావలెను

ప్రధానమంత్రి కోరిక

లండను, అక్టోబరు 22:—

సయాములోని తాయిలాండుకు ఫ్రెంచి యిండోచైనాలోని సరిహద్దుభాగము రావలసియున్నది. ఈ ప్రాంతమునుగూర్చి ఫ్రెంచి ఇండోచైనాతో రాయబారములను సంప్రతింపులనుజరిపి వ్యవహారపరిష్కారము చేసికోవలెనని కోరుచున్నామనియు అవసరమైతే యుద్ధానికి కూడా సర్వసంసిద్ధుల మనియు తాయిలాండు ప్రధానమంత్రి చెప్పెనని జపానురేడియోలో చెప్పబడెను.

పెద్దబారు ఫిరంగులు మార్మోగుట

3 రోజులనుండి ప్రతిరోజు పనిచేయుచున్నవి

లండను, అక్టోబరు 22:—

మంగళవారముదయం బ్రిటిషు కోస్తానుండి పెద్దబారు ఫిరంగులు ఫ్రెంచికోస్తాపై గుండ్లు ప్రయోగించెను. మూడురోజులుగా రోజుతప్పకుండ ఈ ఫిరంగు లుపయోగింపబడుచున్నవి. ఈ ఫిరంగులు పనిచేయుధాటికి బ్రిటిషుకోస్తాలో భూమి అదరిపోయెను. మంచు ఆవరించియుండుటచేత ఈ గుండ్లెక్కడ పడియుండునని ఊహించుటకు సాధ్యపడుటలేదు. ఫ్రెంచి కోస్తాలో కాలైగ్రస్ నెజ్‌నుండి జర్మనుల పెద్దబారు ఫిరంగులు బ్రిటిషుకోస్తాలో డోవరుపైకి పంపిన గుండ్లవలన కొన్ని ఇళ్లు పాడైనవి. కొద్దిమందికి స్వల్పమైన గాయములు తగిలెను.

జపానుకు యాస్టు ఇండీసు కిరసనాయిలు సప్లయి

విమానములకు వినియోగింపబడే స్పిరిట్ అమ్మబడదు

బటేవియా, అక్టోబరు 22:—

డచ్చి యీస్టుఇండీసు దీవులలోని కిరసనాయిలును కొంత జపానుకు సప్లయిచేయుటకు అచటి కిరసనాయిలు కంపెనీలు అంగీకరించినవి. కాని ప్రస్తుతం అమలులోనున్న వ్యాపారపు కంట్రాక్టుల ప్రకారము ఇతరదేశాలకు సప్లయి చేయవలసిన ఖరకును తగ్గించి జపానుకు హెచ్చుగా చేయుటకు వీలులేదన్నారు. ఈ విషయమై వర్తకవ్యవహారములనుగూర్చి మాత్రమే మాట్లాడవలచినయెడల వచ్చి మాట్లాడవచ్చునని డచ్చి యీస్టుఇండీసు ప్రభుత్వం జపాను ప్రభుత్వానికి తెలియజేసెను. జపానుతో సఖ్యతగా ఉంటూ ఉండడమే డచ్చి యీస్టుఇండీసు ప్రభుత్వ సంకల్పమని తెలియజేయబడెను.

చౌకరకపు బాంబులు

(*)

ఇంగ్లండుపై దాడులు సాగించుచున్న రీతి

కాంక్రీటుతో బాంబులు తయారుచేయుచున్నారు

ప్రజల ఆవాసములకు స్వల్పమగు నష్టము

లండను, అక్టోబరు 22:—

సోమవారంరాత్రి ఇంగ్లాండుపైజరిగిన దాడిని గురించి బ్రిటిషువిమానమంత్రి కార్యాలయమువారిట్లు ప్రకటించుచున్నారు:—

"లండను మిడ్లెండ్సు మెర్సిసైడుల మీద రాత్రి దాడి జరిగినది. ఒంటిగంటకు ఒకటిన్నర గంటకు దాడి ఆగిపోయెను. ఆ తరువాత అప్పుడప్పుడు జర్మనువిమానము లెగిరివచ్చుచుండెను. మిడ్లెండ్సుప్రదేశములో ఒకపట్టణము ముఖ్యముగా దాడికిగురియై కొన్నిఇళ్లకు పెద్దపెద్దపాపులకు నష్టముకలిగినది కొన్నిచోట్ల బయలు దేరిన మంటలు అచిరకాలములోనే ఆర్పివేయబడెను. కొద్దిమంది మరణించిరి. కొందరు గాయపడిరి. లండనునగరములో ఇళ్లకు ఫ్యాక్టరీలకు పాపులకు కొంతనష్టము కలిగినది కొందరు మరణించిరి. మెర్సీసైడులో ఎక్కువనష్టము ఇళ్లకే. ఇక్కడ కూడ మంటలు మండినవిగాని, భటసముదాయముయొక్క కృషివల్ల త్వరలోనే ఉపశాంతి పొందెను. కొన్నిచోట్ల మంటలు పూర్తిగా వెంటనే ఆరిపోకపోయినను, వాటి వ్యాప్తి మాత్రము వెంటనే నిరోధింపబడినది. ఇంగ్లాండు ఈశాన్య భాగములో ఒకపట్టణములో ప్రజల ఆవాసములు మొత్తముగా ధ్వంసమయ్యెను. ఇంగ్లండు ఆగ్నేయభాగములోను వేల్సు దక్షిణభాగములోను కొద్దిమంది మరణించినప్పటికి నష్టము చాలా స్వల్పమనియే చెప్పవలసియున్నది. లండను నగరముమీద మొదట కనబడిన ధాటి నడిరాత్రి దాటినతర్వాత తగ్గిపోయినది. రాత్రియంతయు దట్టముగా మంచుకురియుచుండెను. మొత్తంమీద లండనుమీద శత్రుధాటి చాలా తక్కువ అనియేచెప్పవలసి యుండును.

చాలా తక్కువ విమానములు వచ్చుటకు కారణము

ఇంగ్లండులో కన్న ఫ్రాన్సులో ఎక్కువ దట్టముగా మంచు కప్పియుండుటవలన మంచులో తమ విమానాశ్రయమును గుర్తు పట్టుటకు వీలుసన్నో వీలుకాదో అను సందేహము చేతను, గుర్తుపట్టనిచో దాడివెడలి తిరిగివచ్చిన తర్వాత నైనను దిగుటకు వీలుండదను భయము చేతను, సాహసించి దిగిన విమానాశ్రయములో గాక వేరెక్కడనైన దిగబడి అపాయమునకులోను గావలసివచ్చునేమో అను ఊహచేతను తమ విమానాశ్రయములనుండి బయలుదేరనే బయలుదేరక పోవుటే ఇంగ్లండు మీద కొద్ది విమానములు మాత్రమే కనుపించుటకు కారణమని ఊహింపవలసి యున్నది.

రెండు రాత్రులనుండి దాడులకు సరియగుచున్న ఒకమిడ్లెండు పట్టణముమీద సోమవారం రాత్రి మరల దాడిజరిగి ఒక సినిమాహాలుకు, ఒకహోటలుకు మూడు పాఠశాలలకు పాపులకు నిప్పంటుకొన్నది. ఒకభవనము కూలుటచే ఒకడు మరణించెను. 6 గురు చిక్కుకొనియున్నారు.

మంగళవారము

మంగళవారం పగలు దాడులు తీవ్రమైనవి కావు. అప్పుడప్పు డొక్కొక్క విమానమువచ్చి ఆగ్నేయకోస్తా పట్టణములలో బాంబులు పడవేయుటవల్ల కొద్దిగానష్టము కలిగినది. రెండుపట్టణములలోను ఇళ్లుపాడైనవి. కొద్దిమంది మరణించిరి. మధ్యాహ్నం డంగెర్‌నెస్ దగ్గరకోస్తా దాటికొన్ని శత్రువిమానములు లోపలకువచ్చెనుగాని మధ్యదారిలోనే బ్రిటిషు విమానము లెదుర్కొనుటవలన లండను చేరగలుగలేదు.

8 జర్మను విమానములు నష్టమైనవి. 6 బ్రిటిషు విమానములు నష్టమైనవి. కాని ఈ ఆరింటిలో రెంటికి సంబంధించిన చోదకులు క్షేమముగా నున్నారు.

మిడిల్ టెంపిల్ హాలుకు నష్టము

ఇటీవల విమానదాడి జరిగినపుడు మిడిల్ టెంపిల్ హాలుకు ఒక బాంబు తగిలి పెద్దకన్నముబడి ఊడివచ్చినమట్టి, రాళ్లుపడి హాలుమధ్యననున్న నుందరమగు కొయ్యచెక్కడమును పాడుచేసెను. కిటికీలకు నుంచి విలువగల అద్దపు తలుపులుండెడివి. వాటిని యుద్ధప్రారంభమునాడే తీసివేసిరి. లేకున్నచో అవికూడపాడైయుండెడివి.

కాంక్రీటుతోచేసిన బాంబులు

మాస్కో, అక్టోబరు 22:—

లోహముతో బాంబులు తయారుచేయుటకు చాలాఖర్చుపట్టును గనుక, ఆఖర్చు భరింపజాలక జర్మనులు కాంక్రీటుతో బాంబులు తయారు చేయుచున్నారు. ఇట్టి బాంబులను ఇంగ్లండు మీదవాడుచున్నట్లు మాస్కోరేడియో వార్తారూపముగా ప్రకటించెను. సాధారణభవనమునుచోరెండు మూడంతస్థులను ఈ బాంబుదూసుకొని పోగలదు. పెట్రోలు లోపలనుంచు చిప్పబాంబులనుగూడ కృత్రిమపద్ధతుల నూలంగాని తయారుచేయుచున్నారు. ఎక్కువగా దహింపచేయుశక్తిగల, ఇతర వస్తువుల బదులుగూడ పెట్రోలే వాడుచున్నారు. కాబట్టి ఈబాంబులకు శక్తి చాలాతక్కువ.

జర్మను నౌకా విమాన బలములను క్రుంగదీయుట

నిర్మితమగుచున్న యుద్ధనావలపై బాంబులు

వెట్రోలు అల్యూమినియం యంత్రాగారములపై దాడి

బ్రిటిషు విమానముల సాహసచర్యలు

లండను, అక్టోబరు 22:—

బ్రిటిషు విమానమంత్రికార్యాలయమువారిట్లు ప్రకటించుచున్నారు:—

నిర్మితమగుచున్న యుద్ధనావలపై బాంబులు

హాంబర్గురేవులో యుద్ధనావలు నిర్మించు ప్లాం, వాసుషిఫ్‌యార్డులమీద సోమవారంరాత్రి బ్రిటిషుబాంబువిమానములు దాడిసలిపి, కొన్నిటన్నుల ప్రేలుడుబాంబులు వెయ్యి చిచ్చుబాంబులు వర్షము కురిసించెను. నావలు మరమ్మతుచేయు స్థానముమీద గూడ బాంబులుపడినవి. దాడి రాత్రి 8 గంటలకు ప్రారంభమై సుమారు గంటసేపు విడువకుండ కొనసాగెను. నేల, మంచుచేత కప్పబడి విమానములకు గుర్తు తెలియకుండుటచేతను, క్రిందినుండి ప్రసరించు సర్చిలైటుకొంతలు విమానములగుర్తు తెలుపగా విమానవిధ్వంసక ఫిరంగులు గురిపెట్టి కాల్చుటవల్లను దాడి సలుపుచున్న విమానములపని కష్టమైనప్పటికి, ఒకేవైపునుండి గాక నాలుగుమూలలనుండి వచ్చియు, చాలా ఎత్తున ఎగిరియు, ఫిరంగిగుండ్లను తప్పించుకొని సందు చూసి బాంబులు వేయగలిగినవి. యుద్ధనావలు నిర్మించు స్థలములో ఒకచోట, అంతరము కొనరాకుండ మంటల మొత్తముమాత్రమే కనుపించుచుండెను.

పెట్రోలుయంత్రాగారముపై దాడి

సాయంత్రం 6-30 గంటలకు డస్సెల్డార్ఫు దగ్గర రెయిషాల్లులో పెట్రోలు శుద్ధిపరుచు యంత్రాగారములపై పదినిమిషముల పాటు వరుసగా బాంబులు పడవేయగా 14 చోట్ల మంటలు ఉద్భవమయ్యెను.

రైలుమార్గమునకు నష్టము

డస్సెల్డార్ఫు డిరెక్ డార్ఫులలో రైల్వే యార్డులలో పవరీతమగు ప్రేలుడుధ్వనులు వినవచ్చెను. డస్సెల్డార్ఫుకు వైరృతిదిక్కుననుండు ప్రధానమగు రైలుమార్గముమీద బాంబుబులవేయుటవలన కొంత నష్టముకలిగినది.

బాలోనుపై దాడి

సోమవారం దాడి తీవ్రమైనదనియే చెప్పవచ్చును. సోమవారంపగలు బాలోను గ్రెవెలైన్సు రేవులమీద దాడిజరిగినది. బాలోనులో సరుకులుదింపు స్థలములమీదను, గిడ్డంగులమీదను బాంబులుపడి కొంతభాగమును నాశనముచేసెను. సోమవారం రాత్రి జర్మనీలో పారిశ్రామిక ప్రాముఖ్యముగల స్థలములమీద బ్రిటిషు విమానములు బాగా విజృంభించినవి.

జర్మను విమానబలమును క్రుంగదీయు యత్నము

పెట్రోలు నిలువలను, పెట్రోలు తయారుచేయు యంత్రాగారములను అల్యూమినియం ఫ్యాక్టరీలను ధ్వంసముచేయుటవల్ల జర్మనువిమాన బలము క్షీణించుచున్నది. పెట్రోలులేక విమానములు నడువవు అల్యూమినియం లేకున్నచో విమానములు నిర్మించుటకు వీలుండదు గెల్సెన్‌కిర్చెన్‌లోను కలోను దగ్గర వెస్సెడింగులోను పెట్రోలుయంత్రాగారములు, దెబ్బలు తినినవి.

అల్యూమినియంఫ్యాక్టరీపైదాడి

గ్రెవెన్‌చార్టిఅల్యూమినియం ఫ్యాక్టరీపైన ఒకటిన్నరగంటసేపు దాడి జరిపినపుడు వినబడిన ప్రేలుడు ధ్వనులతోపాటు కనబడిన బహుళాండమగు మంటలువల్ల నిప్పాగల మొత్తములను పెలిగ్రక్కుచుండెను.

నావలకు దెబ్బతగులుట

ఫ్రెంచిపోస్తాదగ్గర యుద్ధనౌకలసహాయముతో పోవుచున్న జర్మనువర్తకనావలలో ఒకదానికి బ్రిటిషువిమానములువేసిన బాంబులవల్ల మంచి దెబ్బతగిలి నావ నిరుపయోగమైనది. హాలెండు కోస్తాదగ్గర 2వేలటన్నుల జర్మనువర్తకనావమీద మంగళవారమునాడు ఒకవిమానము మబ్బులలో నుండి 900అడుగుల యెత్తునుండిదిగివచ్చి, బాంబులు వేసినపుడు నావయొక్క ముఖభాగమునకు దెబ్బతగిలినది.

ఆస్ట్రేలియాలో యుద్ధమండలి

"ఆస్ట్రేలియాకు ప్రమాదము సంభవింపగలదు అన్నిపార్టీలు ఏకము కావలెను"-న్యూ సౌతువేల్సు ప్రధాని

కాన్బెరా, అక్టోబరు 22:—

యుద్ధములో ఆస్ట్రేలియా సమర్థంగా పనిచేయగల్గుటకై ఆస్ట్రేలియాలోని భిన్నపక్షముల వారు ఏకీభవించి పనిచేయవలెను. అందుకొరకై ఇప్పుడు ఆస్ట్రేలియాలో యుద్ధసచివ మండలియొకటి ఏర్పాటు చేయబడుచున్నది. దీనిలో భిన్నపక్షముల ప్రతినిధులు మంత్రులుగా చేరవలెను. అని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి మెంజీసుగారు తెలియజేసిరి. ఈ యుద్ధమండలికి మెంజీసుగారు అధిపతులుగా నుందురు. ఈ యుద్ధమండలి త్వరగా ఏర్పాటు చేయబడును. ప్రభుత్వ కార్మికపక్షములోని వారు ముగ్గురును కమ్యూనిస్టులుకాని కార్మికపక్షములోని వారు ఒకరును యీ యుద్ధమంత్రివర్గములో వుంటారు. ఈ కార్మికపక్ష సభ్యులకి సగంసంతు వ్యవహారాధికారములు ఒప్పజెప్పబడును. అనిప్రధాని ఇదివరలో చెప్పెను కాని అవసరమైతే తిరిగి చర్చింపబడలేదు.

ఆస్ట్రేలియాలోని సైన్యము యొక్క జీతభత్తెములు వగైరా యావత్తు పూర్తిగా మార్చివేయబడవలెను అని కార్మికపక్షమువారుకోరిరి.

కార్మికపక్షనాయకులను కర్టిసుగారు అరితిగా మెంజీసుగారికి (ప్రధానికి) ఉత్తరము వ్రాసిరి.

కార్మికపక్షనాయకులను కర్టిసుగారు ఇట్లు చెప్పిరి.

ఆస్ట్రేలియాలోని అన్నిపార్టీలును ఏకీభవించిఆస్ట్రేలియాను యీ యుద్ధసమయమందు యీ విషమపరిస్థితిలో రక్షింపబూనుకొనుట చాలా ముఖ్యమైనవిషయము. ఈ యుద్ధమండలిలో 4 గురు మంత్రులుందురు. ప్రభుత్వపక్షమువారును, ప్రభుత్వ ప్రతిపక్షమువారును ఉందురు. అందువల్ల కార్మికపక్షము వారు ప్రభుత్వ పక్షంతో కలిసి తోడ్పడుటకు సిద్ధముగానున్నారు.

ఆస్ట్రేలియాలోని న్యూసౌతువేల్సు పరగణా ప్రధానమంత్రి యగు మెయురుగారిట్లు చెప్పిరి:—

జాతీయ ప్రభుత్వ మంత్రివర్గము ఏర్పడుట చాలా జరూరయిన విషయము. ఆస్ట్రేలియా యిప్పుడు చాలా ప్రమాదావస్థలోనున్నది. కాబట్టి అన్నిపార్టీలవారును ఏకీభవించి దేశరక్షణకై దీక్షవహించవలెను. ఆస్ట్రేలియా ఫెడరలు పార్లమెంటు సభ్యులు యీభిన్నపక్ష అయికమత్యమును సమకూర్చుటలో కాలహరణముచేయుట శోచనీయము ఇదియే ఆస్ట్రేలియాలో జనసామాన్యాభిప్రాయమయియున్నది.

అమెరికా సైనిక బలాభివృద్ధి

అమెరికాకు పసిఫిక్కు మహాసముద్రంలో మరికొన్ని రేవులు కావాలి

న్యూయార్కు, అక్టోబరు 22:—

అమెరికా సం॥ రా॥ ప్రభుత్వపు నౌకాశాఖా కార్యదర్శి యగు కర్నలు నాక్సుగారు యిట్లు చెప్పిరి.

పసిఫిక్కు మహాసముద్రములో అభేద్యమైన నౌకాశ్రయములు అమెరికాకు కలవు హవాయి దీవులలో పెరల్ రేవు చాలా కట్టుదిట్టముగా బందోబస్తుగా నిర్మింపబడినది. పసిఫిక్కు మహాసముద్రములో అమెరికావారికి యిప్పుడున్న రేవులు నౌకాశ్రయములు చాలవు. ఇంతకన్నను యింకా అనేకముకావలెను. అని తప్పక సంపాదింపబడును. చాలా దూరస్థప్రదేశాలలో ఆ రేవుస్థలములు ఆ మహాసముద్రంలో విస్తరించియుండవలెను.

అట్లాంటిక్కు మహాసముద్రములో కొన్ని నౌకాస్థావరములను ఇంగ్లాండువద్దనుండి తీసికోబడినవి. వాటికి సరిపోయినయుద్ధనావలు అచట ఉంచబడెను. ఎప్పుడుసిద్ధంకావలెనంటే అప్పుడు అమెరికా ప్రభుత్వపు యుద్ధనావలు సిద్ధమై సముద్రమార్గములను రక్షింప బూనుకొనగలవు. గత పెక్కుసంవత్సరముల నుండియు అమెరికా ప్రభుత్వము వృథాగా కాలహరణము చేసెను. కాని యిప్పుడు దానికి పరిహారముగా పెక్కురెట్లు వేగంతో ఆయుధబలమును వృద్ధి చేయవలెను.

ఈసభలోనే అమెరికా సం॥ రా॥ ప్రభుత్వ యుద్ధశాఖా కార్యదర్శి రాబర్టు పాటర్సను గారు ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి:-

అమెరికాయొక్క ఆయుధ పునర్నిర్మాణము వేగంగా సాగుటలేదని అసంతృప్తి చెందవద్దు. రాబోవు మార్చిమాసంనాటికి తయారయ్యెడి ఆయుధబలము నేడున్నదానికంటె విశేషం అధికంగా ఉండజాలదు. రాబోవు సెప్టెంబరుమాసంనాటికి మన సైనికబలము చాలా ప్రశస్తతరంగా ఉండగలదు. అప్పటికి మన ప్రధానసైనికబలము సర్వాయుధబల సంపన్నమై యుండును. ప్రపంచములోకెల్ల బలిష్ఠమై యుండును. 1942 సం॥ మార్చిమాసం నాటికి ఏరాజ్యం మనమీద సవాలుచేసినా ఎదిరింపగల సమర్థులమై యుందుము.

అమెరికా యుద్ధమునకు చేరువలో నున్నది

వాషింగటను న్యూసు అను అమెరికనుపత్రిక ఇట్లు వ్రాసెను:—

అమెరికా యుద్ధంలోకి దిగుతుందా అని క్రిందటి సంవత్సరం యెవరైనా అడిగితే అట్టిది అసంభవం అని ధిక్కరించే వాళ్లము. కాని, నేడు అమెరికా యుద్ధరంగానికి చేరువలోనే ఉన్నదని ప్రతివారును అంగీకరిస్తున్నారు. యుద్ధం మనవరకు రాకుండా మనము ఇతర చోట్ల చిక్రాలు నొక్కితేనే తప్ప అమెరికా కూడా యుద్ధంలో దిగడం తప్పదు.

మధ్య ప్రాచ్యమున బ్రిటిషు విమానచర్యలు

ఒక ఇటాలియను డిస్ట్రాయరుపై బాంబు వేయుట

లండను, అక్టోబరు 22:—

నిన్న సోమవారం ఎర్ర సముద్రములో ఒక ఇటాలియను డిస్ట్రాయరు వెనుకభాగముపై బ్రిటిషు బాంబర్లు నేరుగా బాంబు తగిలించినవి. ఇది మధ్య ప్రాచ్యమున నిన్న బ్రిటిషు విమానములు జరిపిన చర్యలలో ఒకటని విమాన మంత్రివర్గమువారు తెలుపుచున్నారు. సోలం-బగ్ బగ్ మధ్య, శత్రు కార్మికజట్లు బోటారు బండ్లపై బాంబులు వేయబడినవి. అనేక సైనికబండ్లు మండి నాశనమైనవి. ఇంకా అనేకములు చాలా చెడిపోయినవి. ఎరిట్రియాలోని అస్మారా, సురాపైవేసిన బాంబులవల్ల అక్కడి భవనములు తునలుబడినవి. ఇటాలియను తూర్పు ఆఫ్రికాలోని బహార్దారు పైరెండు దాడులు జరుపబడినవి. ఒక విమానాశ్రయముపై బాంబులు వేయబడినవి. మూడు ప్రేలుళ్లు జరిగినవి. టెస్సినీ జిల్లాలో భవనములపై నేరుగా బాంబులు తగిలించబడినవి. ఒక ఇటాలియను విమానమును 30 మైళ్లు తరిమి దానికి దెబ్బ తగిలించబడినది. ఆ బాంబరు ఎత్తు తగ్గిట్టమైనవల్ల పొగ వదలుచుండెను. ఇటీవల కెనియా- అబిసీనియా సరిహద్దున ఒక ఇటాలియను బాంబరును దక్షిణాఫ్రికా విమానములు కూల్చినవి. అందులోనివారు ఖైదు చేయబడిరి.

సోమవారంనాడు శత్రు విమానములు మాల్టా దగ్గరకు వచ్చి, బాంబులువేయకుండవెళ్లిపోయినవి

110 వేలు విమానాలను అమెరికా స్వాధీన పరుచుకొనుట

స్వీడెను ఆక్షేపణ

వాషింగ్టను, అక్టోబరు 12:—

స్వీడెనుకుగాను తయారుచేయబడిన 110 వేలు బాంబరు విమానాలు దేశరక్షణకు కావాలన్న కారణంమీద యునైటెడు స్టేట్సుప్రభుత్వం తనస్వాధీనం చేసుకొన్నది. స్వీడెనునుండి వాటిని కొనడానికి అధికారులు ప్రయత్నించారు కాని, అది జాగనంబున తమ అధికారాన్ని వినియోగించి తమకు వప్పచెప్పరలసినదని ఆజ్ఞాపించినట్లు స్టేటుశాఖవారు తెలిపారు. దీనికి స్వీడిషు రాయబారమువారు ఆక్షేపణ తెలిపారు.

కల్నల్ బెక్ అరెస్టు

వార్త ధ్రువపడుట

బర్లిను, అక్టోబరు 22:—

పూర్వము పోలెండు విదేశాంగమంత్రిగా నుండిన కల్నల్ బెకును అరెస్టుచేసారని బుకారెస్టువార్త ధ్రువపరిచింది. అతనిపేరుతో బ్రిటిష్ పాసుపోర్టు అతనిదగ్గర దొరికిందట. అతనిని అరెస్టుచేసిన ఐరన్ గార్డువానికి అతడు లంచమివ్వ ప్రయత్నించాడట.

బుకారెస్టులోని పోలీషు రాయబారమునకు చెందిన అనేకులుకూడ అరెస్టుచేయబడినారట.

జపానులోని బ్రిటిషు రాయబారి

లండను, అక్టోబరు 22:—

జపానులోని బ్రిటిష్ రాయబారి సర్ రాబర్టు క్రేగి అచటనుండి వెడలిపోవుట మంచిదని అచటనున్న బ్రిటిషు రాయబారివారికి సలహాయిచ్చెనని తెలియుచున్నది కాని నిర్బం

సింహళంలోని భారతీయులు

విదేశీయులుగ పరిగణింప బడుచున్నారు

భారతీయులకు ప్రభుత్వమునకు సిలోను కాంగ్రెసు రాయబారి నాయకుని విన్నపము

మదరాసు, అక్టోబరు 23:—

సింహళంలో సుమారు 8 లక్షలమంది భారతీయులు గలరు. వారిలో 6 లక్షలవరకు తమిళులే. వీరిలో అధికసంఖ్యాకులు కార్మికులు. సింహళద్వీపమునందు అడవులన్నీ పొలాలుగా మార్చి ఫలవంతమును నివాసయోగ్యమునను ద్వీపంగా మారుట వీరి కష్టంయొక్క ఫలమే. మూడు తరములనుండి అనాట స్థిరనివాస మేర్పరచుకొని యున్న వీరి నిపుడు సింహళప్రభుత్వంవారు విదేశీయులుగ నెంచి తరిమివేయు జూచుట అన్యాయము. మానవసహజమగు హక్కులను సౌకర్యములను కోరుచున్నాము. అవి సంపాదించుటకు మాకు ఇండియాప్రజలును ప్రభుత్వమును తోడ్పడవలెను.

అని సింహళకాంగ్రెసు రాయబారవర్గము నాయకుడగు పెరియసుందరంగారు అదివరకు ఐదేండ్లు అక్కడి కార్మికమంత్రిగ నుండినవారు నిన్న సాయంకాలం పురుషులెడ్సులో మదరాసు పెద్దలసంఘ మొసంగిన విందులో ఉపన్యసించుచు తెలిపిరి. సభకు సర్ పి. శివస్వామయ్యరుగారు అధ్యక్షతవహించిరి. వి.వి. గిరిగారు అతిథులందరికి సన్మానించిరి. గౌ॥ వి. శ్రీనివాసశాస్త్రి, సర్ రాధాకృష్ణన్, సర్ అన్నామలై చెట్టి, సర్ టి. విజయరాఘవాచారి, సి. రాజగోపాలాచారి, వి. రామదాసుపంతులు, బి. ఎస్. మూర్తి గార్లు మున్నగువారు సేసలు సభకు వచ్చియుండిరి.

ఫలహారానంతరం అధ్యక్షులు సింహళం భారతదేశముల మధ్య సభ్యత సామరస్యము పెంపొందవలసియుండ ఏలకో నైమ్మనులు పెరుగుచున్నవనియు యిట్టి దుస్థితికి ఆర్థిక కారణములే యుండునవియు, అచటస్థితిని అతిథులు సవిస్తరంగా ఎరింగింతురనియు తెలిపిరి.

రాయబారవర్గ నాయకులకు పెరియ సుందరంగారు తొలుదొల్త తమకు సన్మానం చేసినందుకు మదరాసు పెద్దలకు కృతజ్ఞతెల్పుచు, పండిత జవహరిలాలు నెహ్రూగారు భారత కాంగ్రెసు తరపున సింహళమునకు సద్భావ సందేశమును గొనివచ్చిన దానికి బదులుగ తమ కాంగ్రెసువారు తమను యిపుడు పంపిరనియు, ప్రస్తుతం సింహళ భారత ప్రభుత్వ ప్రతినిధులు అన్యోన్య సంబంధములగూర్చి చర్చింపనున్న యీసమయమున, అచటి భారతీయ ప్రజాభిప్రాయమును నిజస్థితిని భారతదేశమున కెరింగించుటకును తాము వచ్చితి మనిరి.

సింహళములోని ఆకిని కాఫీ తరువాతి తేయాకు యిటీవల రబ్బరుతోట లన్నింటిలో పనిచేయుటకు అధికముగా కార్మికులను చేరవనున్న భారతదేశమునుండి తీసుకొని పోవుచుండిరనియు, గత 125 సం॥ల నుండి యిట్లు జరుగుచున్నదనియు, సింహళం దేశీయులకు భారతీయులంటే ద్వేషంలేదనియు, తోటల యజమానులు లాభమే ముఖ్యంగా ఎంచువారుకనుక కార్మికులను హింసించుచు ప్లాంటరులరాజ్యంగా కొంతకాలముండెనియు తెలిపిరి. కార్మికులను తామే వారంటుల నొసంగి తామే శిక్షలువిధించి జెయిళ్లలోనుంచుటకు ప్లాంటరులకు అధికారముండెడిది. ఒక ఆంగ్లేయ అడ్వకేటు జనరలు యీ స్థితిగాంచి అచ్చెరువొంది యీస్థితి తప్పించెను. కాని అప్పటికిని మాస్టరు అండు సర్వెంటు ఆర్డినెన్సు తిరిగి అమలులోనికి వచ్చెనని, ఇది తొలగించుటకు తాముచేసిన ఆందోళనకు సింహళ శాసనసభ్యులు గూడ తోడ్పడిరనిరి.

1921 లో ఇండియా ప్రభుత్వంవారు సింహళంలో ఏదో అన్యాయం జరుగుచున్నదని గుర్తించి, తమ దేశంనుండి కూలీలను తగు రక్షణ సౌకర్యములు ఒసంగునిఅంటే, అపుడు సింహళంలోని యూరోపియనులు కొందరు ఇండియాకువచ్చి బ్రతిమాలుకొని, భారతీయ కార్మికులకు కనీసకూలి నియమము, ప్రయాణఖర్చులు మున్నగువన్ని యిస్తామని చెప్పి, తిరిగి కూలీల ఎగుమతికి ఇండియాప్రభుత్వంవారిని అంగీకరింపజేయగల్గిరి. 1924 లో అట్టిచట్టంకూడా ఒకటి చేసిరి.

ఈచట్టమువలన సింహళం ప్రజలకు ఒక్కటోటే యుండగ భారతీయులకు ప్యూయ్యేటివు వోటు పద్ధతివలన 8 వోట్లు, ఇరువురు ప్రతినిధులను ఎన్నుకొనవలసివచ్చెను. ఈ సౌకర్యములు ఎంతోకాలం ఉండలేదు. డనుమోరు కమిషను వచ్చివిడవ దాని నిరేక ఫలితంగా తిరిగి చిక్కులు సంప్రాప్తించినవి.

డనుమోరు కమిషను అన్యాయం

డనుమోరు కమిషనువారు నియమించిన ప్రజాసంఘంవారు ఓటింగుహక్కు 5 సం॥ నివాసమున్నవారికి ఉండవలెనని నిర్ణయించిరి. ఒకే స్థలమునందు 6 నెలలు నివాసముండినపుడే ఆ స్థలమునందు ఓటింగు అధికారం ఒసంగబడునని. ఈ నిర్ణయం భారతీయులకు చాల కష్టం కలిగించుచున్నది. డామినైలు హక్కులు రెండేండ్లనివాసముండిన లభించునని అంతర్జాతీయ కార్మికసభలు తీర్మానించియుండ, 5 సం. నియమము అనవసర ప్రతిబంధకము కలిగించు మన్నది. భారతీయులకు ప్రత్యేక సౌకర్యములు ఎక్కువ అధికారములు యిమ్మని నేను కోరను. క్రొత్తగ రాబోవు కార్మికులగూర్చి ఎట్లాంటి నియమములున్న నేను కాదనను. ఇదివరకు తరాలనుండి ఉన్నవారి హక్కులు పోగొట్టరాదనియు, భారతీయ నివాసులనుగూడ దేశీయులతో సమంగ చూడవలెననియు కోరుచున్నాను. ఈ న్యాయమును సమాన హక్కులను కార్మికుల విషయమున భారతీయులు మాకు తోడ్పడవలెను.

భారతీయ కార్మికుల కష్టములగూర్చి దుఃఖము, కార్మికులు ఒక తోటనుండి యింకో తోటకు మారకుండా అనేక ప్రతిబంధకములేర్పరచిరనియు, యిష్టంలేని వానిని పొమ్మని, వాని జీతం ఇంకియూ ఏ జేబుటుకి పంపి, డబ్బు చెల్లించలేక వాడు పోజాలకుండేటి, క్రిమినలు ట్రెసుపాసు క్రింద ఖైదుచేయుచున్నారనియు తెలిపిరి.

మదరాసులో కాంగ్రెసుప్రభుత్వంవారు ఎమిగ్రేషను నిలుపుచేయుచు ఉత్తరువు గానించినందుకు సంతసం దెల్పుచు, అది అనుసరించుటలో తరువాతప్రభుత్వంవారు తగు శ్రద్ధవహించవలె ననిరి.

రాయబారవర్గం సభ్యులలో తిక్కిసవాను శ్రీ॥ పెరాయురాగారు, హెచ్. ఎం. నేశాయిగారు, అజీజుగార్లు తిరువాతి విరుసగ నుపన్యసించిరి. దేశాయిగారు సింహళంలో కొందరు రాజకీయక్షత్రులు బయలుదేరి యీ భారతీయ ద్వేషం పెంపొందించుచున్నారనియు, ప్రస్తుతము మంత్రిగానున్న భండారనాయకుగారు, సింహళంనుండి అఖరుభారతీయుడు వెడలిపోతే గాని తాను సుఖంగా నిద్రించలేనని అన్నారనియు, వారి పుత్రుడు నెలక్రిందటనే వివాహమాడ సుఖయాత్రకు ఇండియాకే వచ్చుచున్నారనియు తెలిపిరి. ఇండియా సింహళమునకు మాతృదేశం వంటిది. చవుకగా ఇండియానుండి అన్ని సరకులు సింహళం కొంటు, ఇండియా కార్మికులను పూర్తిగ వినియోగించుకొంటు, వారికి సౌకర్యములుచేయుటకు కినుకుగా వారిని విదేశీయులుగ నెంచుట అన్యాయ మనియు తెలిపిరి. అజీజుగారు అచటి కార్మికుల దురవస్థం చిపులంగా దెలిపిరి.

జి. ఎ. నటేశనుగారు అధ్యక్షులకు అతిథులకు వందనము లర్పించుచు, యీ సన్మానసభ ఎక్కువగా వి. వి. గిరిగారి శ్రద్ధకృషి ఫలితంగా జనుప్రదంగా కొనసాగినదనియు, కొన్నేండ్లక్రిందట దక్షిణాఫ్రికాలో భారతీయులను గూర్చి గాంధిగారు ప్రారంభించిన ఉద్యమమును యీ సింహళకథనము జ్ఞప్తికి తెచ్చుచున్నదనియు, అచట భారతీయులకు తగురక్షణ ఒసంగే బాధ్యతని భారత ప్రభుత్వమునకు గలదనియు తెలిపిరి.

మదరాసు హైకోర్టు

ఏ. సి. హోవెల్ గారు తాత్కాలిక జడ్జిగా నియమింపబడుట

న్యూఢిల్లీ, అక్టోబరు 22:—

మదరాసు హైకోర్టు జడ్జి గౌ॥ న్యా॥ పాండురంగరావుగారికి నవం 21 వ తేదీ నుండి ఒక నెలరోజులు సెలవు యివ్వబడినందున వారికి బదులుగ జిల్లా సెషన్సు జడ్జి ఏ. సి. హోవెల్ బి. సి. యస్. గారిని మదరాసు హైకోర్టు తాత్కాలిక జడ్జిగా సెలవుకాలము పర్యంతము కర్నూలు జనరలు నియమించిరి. (అ. ప్రె.)

తపాలా సెలవుదినము

బొంబాయి, అక్టోబరు 22:—

మంగళవారము అక్టో 30-వ తేదీ దీపావళి పండుగ యగుటచేత దేశమంతటను తపాలా తంతి ఆఫీసులకు ఆరోజు సెలవుదినముగా పరిగణింపబడును. ఆరోజున సాధారణ తంతివార్తలు అంగీకరింపబడవు. (అ. ప్రె)

కార్పొరేషను మీటింగ్

వాయిదా వేయబడుట

శ్రీ వినోబభావే అరెస్టుకు అసమ్మతి

కొందరు ప్రతిపక్షసభ్యుల నిర్గమనము

చెన్నపురి, అక్టోబరు 23:—

శ్రీ వినోబభావే అరెస్టుకు ప్రతిఘటనగ తెంపుటకుగాను మద్రాసు కార్పొరేషను సమావేశము నిన్న సాయంత్రము వాయిదా వేయబడెను.

డా॥ పి. వి. అనంతాచారిగారు పైతీర్మానమును ప్రతిపాదింపగ, యుక్తముగ బలపరుపబడినవిధాన తీర్మానమునకు ఆల్డర్మన్ జేసువాసన్, అల్డర్మన్ నామినేట్ ఖాన్ గారలు తమ ఆక్షేపణల దెలుపుచూ దానిమీద సంప్రసంగించిరి.

ఆర్. వెంకటస్వామినాయుడుగారు సభను వాయిదా వేయుమని కోరితీర్మానము పరిపూర్ణముగ పరిశ్రమమునను, సహేతుకముగ నున్నదనిరి.

శ్రీ కె. జగన్నాథదాసుగారు ఇతరపార్టీల వారుకుల సంప్రదాయ ఆచారము అనుసరణీయమనవలెనని నిన్నటివేళలందునూ అది అవలంబనీయము కాదనిరి.

శ్రీ టి. ఆర్. కోదండరామ మొదల్యారుగారు ప్రతిపాదన నెదర్చిరి.

మేయరుగారు, ప్రతిపాదన సిటీమునిసిపల్ యాక్టు 126 వ సెక్షను ననుసరించి సక్రమమైనదని సెలవిచ్చుచూ ఏ సభగాని, ఏ విషయముగాని, చర్చలో ఏ సమయమునందుగాని, వారు వాయిదా వేసుకోవచ్చునని యు, రాష్ట్రపరచిన సంప్రదాయము, చర్చకీయ విషయములకేగాక, సభలకు గాదని దెలుపుచు ఆక్షేపణను త్రోసివేసిరి.

యునైటెడ్ మున్సిపల్ పార్టీ చీఫ్ విప్ నాయకుడు కె. మహమ్మదు, ఇబ్రహీం, ఎం. బాలసుబ్రహ్మణ్యం, ఎం. దామోదరం, టి. ఆర్. కోదండరామ మొదల్యారు, గోపాలానన్, సి. వాసుదేవ్ అబ్దులహమీద్ ఖాన్, తాడులింగ మొదల్యారు, ఎన్. శివరాజు గారలు మేయరునిర్ణయము కసమ్మతి తెలుపుచూ సభనుండి నిర్గమించిరి. 86 మంది సభ్యులు హాజరైరి. అందు 19 మంది కాంగ్రెసు సభ్యులు. తీర్మానము ఆమోదింపబడి సభాసమావేశము వాయిదా వేయబడెను.

రంగాగారికి శిక్ష ఖాయమగుట

రివిజనుపిటిషనును కొట్టివేసిరి

(న్యా॥ లక్ష్మణరావుగారివిడుదల)

మద్రాసు, అక్టోబరు 23:—

న్యాయమూర్తి, శ్రీ ఎన్. జి. రంగాగారికి ఆయన కాశీబుగ్గలో గావించిన యుపన్యాసమునకు భారతరక్షణ నిబంధనలక్రింద చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు విధించిన శిక్షసందర్భమున దాఖలుచేయబడిన రివిజనుపిటిషనును కొట్టివేసిరి.

అఖిలభారత కిసాన్ సభల సందర్భమున శ్రీ ఎన్ జి. రంగాగారు కాశీబుగ్గలో మార్చి 26 వ తేదిన గావించిన యుపన్యాసమొకటి. ఆక్షేపణకరమై భారతరక్షణ నిబంధనలక్రింద వచ్చుటచే వారిపై ప్రాసిక్యూషను కేసు దాఖలుచేయగా, చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు విచారణానంతరము ఆయన నేరముచేసెనని నిర్ణయించి 4 నెలలు విత్ హార్డు విధియచూ ఈ శిక్ష అదివరకు మరియొక కేసులో ఆయన అనుభవించుచున్న 1½ సం॥ల శిక్షతో కలసియే అనుభవింపవలె నని తీర్పు చెప్పిరి.

దానిపై ఈ రివిజను పిటిషనుదాఖలు చేయబడెను. న్యాయమూర్తి రివిజను పిటిషనును కొట్టివేయుచూ భారత రక్షణచట్ట నిబంధనలు 38 (ర) క్రింద మేజస్ట్రేటు విధించిన శిక్షను సాక్ష్యము బలపరచుచున్నదనిరి.

శ్రీ ఎ. కె. పిళ్లగారు రంగాగారితరపుననూ పబ్లిక్ ప్రాసిక్యూటరు క్రొనుతరపునను వాదించిరి.



Kolynos కొలినాస్ వాడి చూచి రుచినవ్వును ప్రకాశింపజేయుడు

సినిమాలోమాదిరి చిరునవ్వు అభ్యాసము చేయుటెట్లు

తళతళ ప్రకాశించునట్టి దంతములను కనబఱచు చిరునవ్వును మించిన ఆకర్షణీయమైనది, మోహపఱచునది వేరేలేదు.

నవ్వునప్పుడు పరిశుభ్రమైనట్టియు, ప్రకాశించునట్టియు దంతములు మీరు కోరుదురు. అందుచే Kolynos కొలినాస్ "డ్రయిబ్రష్" పద్ధతి అవలంబింపుడు. బ్రష్‌పై అర అంగుళము పేస్టుమాత్రమే తీసుకొనుడు. బ్రష్‌ను తడుపవద్దు. అద్భుతగుణము కన్పించును. వెంటనే కొలినాస్ అనుకూలమైన రుచి జైబడును. ఎక్కువ నురుగువచ్చును. ఈనురుగు దంతముల లోని సందులన్నిటిలోనికి వ్యాపించును. మరకలు, రంగు వెంటనే మాయమగును.

నేటినుండియే అద్భుతమైన ఈ Kolynos కొలినాస్ "డ్రయిబ్రష్" పద్ధతి ప్రారంభింపుడు. మరుసటిదిన మీ దంతముల అందము ఈ పద్ధతివలన వెల్లడియగు విధమును చూచి మీరు ఆనందించెదరు.

పోడిమికి పెద్దట్యూబు కొనుడు

కొలినాస్ Kolynos లో జంతువుల క్రొవ్వులేదు. మానవహస్తముతో స్పృశింపబడదు. (327)

KOLYNOS
the economical
DENTAL CREAM

అత్యుత్తమమైన వజ్రములకు

నవనాగరక ఆభరణములకు నమ్మకమైన స్థలము.

"బాపలాల్"

"రామకోటి" బిల్డింగ్
రత్నక్ బజారు
పార్కు టౌన్, మదరాసు.

నూ పాపు ఆదివారములలో మధ్యాహ్నము 1 గంటవరకు తెరచియుండును.

ఇండియాలో నౌకానిర్మాణస్థానం

సత్యమూర్తిగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 22:—

సత్యమూర్తిగారు లీలాసు చెప్పారు. ఇటువంటి ఆపత్కాలంలోకూడా ఇండియా లో యుద్ధనౌకలను నిర్మించడము నిమిత్తము నౌకానిర్మాణస్థానమును ఏర్పరచగోరినవారికి బ్రిటనుదొరతనం వారు ప్రోత్సాహపరచడంలేదు. ఇందునిమిత్తం కావలసిన ధనమునంతా యిచ్చుడానికి చాలామంది సిద్ధంగావున్నారు. పనిచేయడానికి తగిన నైపుణ్యాకలవారుకూడ హెచ్చుగానే వున్నారు. సామగ్రులు కూడా సమృద్ధిగానే వున్నాయి. యుద్ధం ముగిసిన తరువాత త్వరలోనే యిండియాలో స్వపరిపాలనం యేర్పరచవలెనని దొరతనమువారు నిజంగా కోరుతూ వున్నట్టయితే నౌకానిర్మాణస్థానమును యిండియాలో యేర్పరచడానికి వారు వెంటనే పూనుకోవలెను. లేకపోతే వారికి ప్రజలమీద నమ్మకంలేదని ప్రజలు అభిప్రాయపడక మానరు." (అ. ప్రె.)

మదరాసు కార్పొరేషను సభ:— మదరాసు కార్పొరేషను సాధారణసభ రాబోవు 29 తేదీ సాయం 5-15 గం. రిప్పను భవనమున జరుగును. ఇదే మేయరు సెలవుగైకొనుసభకూడా యగును.

నెల్లూరు వద్ద దొమ్మి

పోలీసులు తుపాకుల కాల్చుట

సబ్ ఇన్‌స్పెక్టరుకు గాయములు

ఒక గ్రామస్థుని మరణము

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, అక్టోబరు 23:—

నెల్లూరుకు 20 మైళ్ల దూరములోనున్న పాదలకూరుకు సమీపంగా ఉన్న అయ్యవారి పాలెములో దొమ్మి జరిగెను.

కామాక్షి పచ్చిక బీడులలో పశువులను మేపుకొనుటకు యెవరికి హక్కు కలదనే విషయమై చిట్టేపల్లి గ్రామస్థులకును అయ్యవారిపాలెం గ్రామస్థులకును ఈనెల 21 తేదిని తగాదావచ్చెను. ఆ బీడులలో మేయుచున్నట్టి చిట్టేపల్లి గ్రామస్థుల పశువులు బందెల దొడ్డిలో బంధింపబడెను. ఆ పశువులను బలాత్కారముగా బందెలదొడ్డిలోనుండి తోలుకొని పోవుటకు చిట్టేపల్లి ఆసాములు యత్నించిరి. అట్టివారిని అరెస్టు చేయుటకై నిన్న పోలీసుఇన్‌స్పెక్టరు వచ్చెను. పరిచెర్ల వెంకయ్య అరెస్టుచేయబడెను. కాని అతనిని అరెస్టుచేయుటకుయత్నించుచుండగా కరణమునకున్ను పోలీసుఇన్‌స్పెక్టరుకున్ను దెబ్బలు తగిలెను. మరికొంత పోలీసు సహాయము వచ్చేలోపుగా ఆగ్రామములోని ఆరుఇండ్లకు వెంకయ్య నిప్పంటించెను. పాకాల శంకరయ్య అను నతనిని కొట్టెను. అతడు నెల్లూరు ఆస్పత్రికిచేర్చబడెను. కాని మరణించెను. వెంకయ్యను అరెస్టుచేయుటకు పూర్వం పోలీసువారు 7 మార్లు తుపాకులు కాల్చిరి. అతడిప్పుడు నెల్లూరు ఆస్పత్రిలో చికిత్స పొందుచున్నాడు అతని చేతిమీదను కాళ్లమీదను గాయములయ్యెను. పోలీసుసూపరింటెండెంటు అచటకు వెళ్లియుండెను.



మీ కడుపుకు అవసరమైనది నర్సులకు తెలియును

కడుపునొప్పిచే విపరీతమైన బాధ పడుచుండి ఉపశమనమునకు ఏమిచేయవలెనో మీకు తోచకుండినప్పుడు పూర్తి విశ్వాసముతో నర్సులు వాడుచుండు శ్రేష్ఠమైన మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు కొనవలెను సంగతి జ్ఞప్తికి తెచ్చుకొనుట సమంజసము.

అజీర్తి, కడుపుబ్బరము, రొమ్మున మంట, ఆమ్ల అధిక్యత, అజీర్తికి చెందిన తదితర వ్యాధులకు మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు వాడి దీని అద్భుత గుణము చూచి నర్సులు నిత్యము ఆశ్చర్య పడుచున్నారు. మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు ఉపశమనము కలుగజేయు ననియు నిరపాయ కరమైనదనియు వీరికి తెలియును. ఆమ్ల అధిక్యత విపరీతముగా నున్నను, కడుపులో కురుపులేచినను గూడ ఇది దివ్యమైనదని. ఇందులకు అనుభవము గల నర్సు వ్రాసిన ఈ దిగువ లేఖ ప్రబల నిదర్శనము:—

"కడుపులో కురుపులున్న రోసులకు కొందరికి మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు సేవించుట వలన శస్త్రచికిత్స తప్పిపోయినదని నాకు స్వయముగా తెలియును:"

(Nurse G.)

తన కార్యనిర్వహణమున విసుగు, అలసట కలిగి అజీర్తి బాధ ఏర్పడిన నర్సుకు గూడ మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరుకు మించిన మందు లేదు:—

"నేను అజీర్తిచే విపరీతముగా బాధ పడితిని. ఒక్కొక్కసారి గంటల పర్యంతము బాధపడు చుంటిని. ఎన్ని మందులో వాడితిని. లాభము లేకపోయెను. మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు వాడమని నా కొక సోదరి సలహా యొసంగెను. అది సేవించిన తర్వాత ఉపశమనము కలిగెను. క్రమ క్రమముగా బాధ తగ్గెను."

(Nurse D. W.)

అజీర్ణమునకు మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు క్రమ క్రమముగా గుణమొసంగును. ఆమ్ల అధిక్యతను తొలగించి, బాధను తగ్గించును. జీర్ణము కాక విషపదార్థముగా మారు దానిని విసర్జించును. సహజమైన జీర్ణశక్తిని జీర్ణకోశమునకు ప్రసాదించి, వివిధ రకముల బాధలను నివారణ చేయును.

సీసా, బిరడాపైన ఉండు సంతకమును చూడుడు—

Alex. C. Maclean

మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు

బిరడాపైన ఎర్రని గుర్తు ఉండును. ఇది ఉన్నది అసలురకము మెక్లీన్ బ్రాండు స్టమక్ పౌడరు. విడిగా అమ్మబడదు. బిరడాలున్న సీసాలలోనే (పౌడరు లేక బిళ్లలు) అమ్మబడును. కెమిస్టులందరివద్దను, వివిధ స్టోరులలోను అమ్మబడును. No. 16.

MACLEAN Brand Stomach Powder

LACTOPEPTINE

మీ ఆహారమును జీర్ణింపజేయును

ప్రకృతిసిద్ధముగ ఎట్లు జీర్ణించునో లాక్టోపెప్టిన్ అదేవిధముగ జీర్ణింపజేయును. సహజసిద్ధముగ మానవుల జీర్ణకోశమునకు కావలసిన పదార్థములు దానిలో కలవు. ఈకూరి భోజనానంతరము లాక్టోపెప్టిన్ వాడిచూడుడు. దాని అద్భుతగుణము మీకు ఆశ్చర్యమును కలిగించును. లాక్టోపెప్టిన్‌నకు బదులుగా మరొకదానిని వాడుటట్లు యితరులు సిఫారసు చేయనీయకండి. ఈబొమ్మలో ఉన్నమాదిరిగా ప్యాకింగు ఉన్నదీ లేనిదీ చూడుడు, లాక్టోపెప్టిన్ 3 విధములుగా దొరుకును. బిళ్లలు, పౌడరు, యిలిక్సిర్. అందరు కెమిస్టులవద్దను, స్టోరులలోను బజారులోనుదొరుకును.

లండను మార్కెట్టు

(డా॥ స్పి. కిల్)

లండను, అక్టోబరు 21:—

స్టాక్ ఎక్స్ఛేంజి మందముగా నుండెను. అమ్మకమునకు ప్రోత్సాహ మేలేకుండెను. రైలుకట్టాలలో మాత్రము కొంత వ్యాపారము జరిగెను. వాల్ స్ట్రీటు వ్యాపారము అస్థిరముగా నుండెను.

విదేశధరలు

(డా॥ ఎం. ప్రతిభాస్కర్)

లండను మిండి బంగారు

	లండను, అక్టోబరు 22:— కడపటి ధర	తటిధర
మిండి హోజరు	23-7/16	23 1 2
వాయిదా	23.8 8	23-7/16
కన్సులార్ ఖంగారు బా.	8-8-0	8-8-0

న్యూయార్కు దూది

	న్యూయార్కు, అక్టోబరు 22:— కడపటిధర	నేటిధర
డిసంబరు	9 50	9.51
జనవరి 1941	9.39	9.48
మార్చి	9.45	9.49
మే	9.34	9.38
షుద్ధరకము } Staple	9 56	9.16
హోజరు } 15/16 ,,	9 76	9.76

December (Highest) 9.52 at 2 49 P.M.
,, (Lowest) 9.48 at 10 06 A. M.

లివర్పూలుదూది మార్కెటు

లివర్పూలు, అక్టోబరు 22

లివర్పూలుదూది ప్రారంభధర మార్చి 7.85

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, సెప్టెంబరు 21:—

షేర్ మార్కెటులో చాలావరకు అన్ని వాటాలవెలలు నిలుకడతోనుండెను. బొగ్గులు, దూది వారమరలు విశేషముతో నుండెను. పారిశ్రామిక వాటాలు నిలుకడతో నుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు స్థిరముగానుండెను.

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, అక్టోబరు 22 —

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి మందముగా నుండెను.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, అక్టోబరు 22 —

బొంబాయి ప్రత్తిమార్కెటు నేడు త్వరగా ముగింపబడినది. ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్ న్యూ ఏప్రిల్-మే	(1941)	191 4 0
ఉమ్రా డిసెం-జనవరి	(1941)	168-4-0
,, మార్చి		170-0-0
బెంగాల్ డిసెం-జనవరి	,,	187 4 0
,, మార్చి		189 0 0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	అత్యధికధర	194-8-0
,,	అత్యల్పధర	191 4 0

దూదిధర మిల్లులు కొనుటచే నిలుకడతో ప్రారంభమై తిరిగి స్పెక్యులేటీవు అమ్మకములవల్ల మందగించెను. ముగింపు అస్థిరముగానుండెను.

కొలంబో రబ్బరు

కొలంబో, అక్టోబరు 22 —

షీట్ తుద్యా. 2-15 గం. రబ్బరు వెలలు ఇలా నిధముగా నుండెను.

బాప 57½ క్రేప్ 56½ కొంటు

నిన్నటివుగింపు ధర అదే

సింహళపు పంటలు

కొబ్బెర (భాదువ 1-8) డూ. 31 25

కొబ్బెరనూనె (యఫ్. ఎం. టి. టన్ను 1-8) డూ. 220 00 (వేరుగు జరిగెను.)

బొంబాయిపంటలు

బొంబాయి, అక్టోబరు 22:—

గోధుమలు	(మే)	రూ 4 1.0
అరిసెగింజలు	(మే)	5-6-0
వేరుసెనగలు	(ఫిబ్ర)	28 6 6

(అ. ప్రె.)

వేరుసెనగలు

చెన్నపురి, అక్టోబరు 23:—

కోరమాండల్ మెషిన్ పప్పు ఆఫీసులిమిటెడు

క్రొత్తది మెషిన్	25-2-0
పాతపంట	24-14-0

గ్రామకొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి) పొందుచ్చేరి అందు కడలూరు కడప, పొడ్డుటూరు రెడి	53-0-0
చెక్కురకం	54-8 0
టెంకాయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల	
కొలంబో	71-0-0
ఆముదము (మిల్ డెలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది	95-0-0

చక్కెర దరలు

చెన్నపురి, అక్టోబరు 23:—

ఉయ్యూరు చక్కెర కర్మాగారపు మణుసుల

బస్తా 1-కి స్టాకులేదు	
కాన్పూరు	27-2-9 28-12-9

న్యాయస్థానవార్తలు

మదరాసు హైకోర్టు

ఇన్సూరెన్సు కంపెనీని మోసగించిన నేరము

అప్పీలుపై తీర్పు

(న్యా॥ లక్ష్మణరావుగారి ఎదుట)

చెన్నపురి, అక్టోబరు 22 —

న్యాయమూర్తి, యంపైరెడ్ అన్యూరెన్సు కంపెనీని మోసగించిన ఆ కంపెనీ ఏజంటును, సత్తివాస్తవ్యుడును అయిన, కె. నరసింహారావు అను నాయన, మరి 3 దాఖలుచేసుకొన్న క్రిమినల్ అప్పీలు సందర్భమున తీర్పుచెప్పిరి.

ప్రావక్యూమను వారి కనన మిట్లున్నది:— ఏజంటు, నరసింహారావు గ్రామమునసబు అయిన వి. రంగప్పను, వి. రామప్ప అను పేరుతో 18-2-36 తేదీ కంపెనీలో యూ 4,000, భీమా చేయించి, పట్టా యిప్పించి, రంగప్ప కొడుకగు అప్పయ్యకు వి. నారాయణ అను పేరుతో పట్టా ప్రతిఫలము చెందునట్లు నిర్దేశము గావించు ఏర్పాట్లు చేసెను. ఆపంచత్సరమే సెప్టెంబరు మాసములో వి. రామప్ప చచ్చిపోయెనని వి. నారాయణ, పట్టాప్రతిఫలమునకు కంపెనీపై క్లెయిమ్ జేసెను. 1937 ఏప్రిలు మాసములో సత్తి కో-ఆపరేటివ్ బ్యాంకులో నారాయణ విచారణానంతరము కంపెనీవారిచ్చిన చెక్కును డబ్బుగ మార్చుకొనెను. ఆపై కొన్ని ఆకాశరాయన్న పుత్తరములు వచ్చినమీదట, కంపెనీవారు పోలీసులకు కంప్లయింటు దాఖలు చేయగ వారు విచారణానంతరము అనంతపురంజిల్లా సెషన్సు జడ్జి ఎదుట ఏజంటు, సాక్షి, రంగప్ప, అప్పయ్య, మరి ముగ్గురిపైనూ, కుట్ర, ఫోర్జరీ, అబద్ధ ప్రకటన (మొదలు నేరములు మోపిరి. సెషన్సు జడ్జి నేరస్థులుగ ఎంచిన ఏజంటుకు 18 మాసములు, రంగప్పకు 5 ఏండ్లు సాక్షికి 6 మాసములు అప్పయ్యకు మూడుమాసములు కఠినశిక్ష విధించుచూ, మిగిలినవారిని వదలివైచిరి. ఆ పైఏజంటు, గ్రామమునసబు, సాక్షిమాత్రమే ప్రస్తుత అప్పీలును దాఖలుచేసిరి.

న్యాయమూర్తి ఏజంటుపై శిక్షను ఖాయపరచుచునూ గ్రామమునసబు శిక్ష రెండేండ్లకు తగ్గించుచును, సాక్షి నేరముచేసెనని తగిన సాక్ష్యము దొరకనందులకు విడుదల చేయుచునూ తీర్పునిచ్చిరి.

శ్రీ బి. సీతారామారావు, పి. చంద్రారెడ్డి, ఎ. గోపాలాచారి, కె. పి. సర్వోత్తమరావు గారలు అప్పెలెంట్లుతరపునూ క్రౌన్ తరపున శివకామినాథన్ గారలును వాదించిరి.

శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారి ఉపవాసము

మద్రాసు, అక్టోబరు 22:—

మద్రాసు కార్పొరేషనులోని కార్మిక సమస్యపై చెన్నపురి హౌరులయొక్కయు, భగవంతుని దృష్టిని ఆకర్షించుటకు 28-10-40 తేది సోమవారం సంపూర్ణోపవాస మొనర్చి ఆదినమంతా ప్రార్థనతో గడుపుటకు నిశ్చయించుకొన్నారు. ఆ దినము మౌనము వహించెదరు.

మద్రాసు రేడియో

(24-10-1940)

(వి. యు. యం. 211 మీ. మరియు 41-27 మీటర్లు) ఉదయం: 7-30 గం. "స్వాగతం" (8 కౌర్డు) 7-31 గం. తెలుగువార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ శిష్టు శర్వశాస్త్రి (ఫిడేలు) 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31-35 మీటర్లు) మధ్యాహ్నం 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. కళాశాలలకై ప్రసారము. 2-0 గం. శ్రీ శిష్టు శర్వశాస్త్రి (ఫిడేలు) 2-30 గం. స్త్రీలకై కార్యక్రమం (తమిళము) 2-45 గం. తమిళ వార్తలు. 2-50 గం. తెలుగులో వార్తలు. 2-55 గం. వాద్యసంగీతం. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. బడిపిల్లలకు గాను ప్రసారము. 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ ఏలూరు రాయప్ప (క్లారియోనెట్) 5-45 గం. వాద్యసంగీతం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ యం. యస్. శెల్వపిళ్లై అయ్యంగారు (గాత్రం) 6-30 గం. తమిళ నాటిక. 6-45 గం. శ్రీ ఏలూరు రాయప్ప (క్లారియోనెట్) 7-0 గం. ప్రపంచవార్తల విమర్శ (తెలుగు) శ్రీ జి. వి. కృష్ణరావు. 7-15 గం. గ్రామఫోను రికార్డులు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. తిరుచినాపల్లిలో వలె. శ్రీహరికేశ నల్లూరు ముత్తయ్యభాగవతరు (గాత్రం) శ్రీ వి. సుందరేశన్ (ఫిడేలు) శ్రీ వాలాడి సుబ్రహ్మణ్యపిళ్లై (మృదంగం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. తదనంతరం మదరాసు 2 లో వలె. 10½ గం. ముగింపు

(60.98 మీటర్లు.) సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. గ్రామీణుల కార్యక్రమం. 6-30 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీ యం. యస్. శెల్వపిళ్లై అయ్యంగారు (గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు. 10.30 గం. ముగింపు.

మహాత్ముని నాయకత్వముపట్ల పూర్తి విశ్వాసము

అనంతపురంమండల యువజనమహాసభ తీర్మానము

యువజనసంఘములు కాంగ్రెసుతో కలసి పనిచేయవలెనని శ్రీ గోపాలరెడ్డి హితము

యువకులబాధ్యత - మహానుభాధ్యక్షుడు జి. వెంకటరెడ్డిగారి ఉపన్యాసం

అనంతపురము, అక్టోబరు 2:—

తృతీయమండల యువజన సమావేశము ఈదినం ఉదయం అనంతపురం ప్రీస్ మెమోరియల్ భవనములో అనంతపురం జిల్లాబోర్డు వైస్ ప్రెసిడెంటు శ్రీ జి. వెంకటరెడ్డి బి. ఎ. బి. ఎల్ గారి అధ్యక్షతను జయప్రదముగా జరిగెను. ఉత్సాహ పూరితులగు యువకులు, సభాభవనము పట్టక బయటకూడ కూర్చొని యుండిరి. ఆంధ్రదేశ నాయకులగు శ్రీయుతులు పట్టాభి, ప్రకాశం, కాళేశ్వరరావు, గోపాలరెడ్డి మొదలగువారును పురప్రముఖులును సభ నలంకరించిరి. యువజన సంఘమువారు సమావేశ సదుపాయము లన్నియు సక్రమముగా జరిపియుండిరి.

పతాకోత్సవము

సభాప్రారంభమునకు పూర్వము రాజమహేంద్రవరం మునిసిపల్ అధ్యక్షులగు శ్రీవిడి లింగరాజుగారు, అన్నిశుభకార్యములకు విఘ్నేశ్వరపూజవలె జాతీయధ్వజమును నెత్తిరి. పట్టణములో ఉన్నత ప్రదేశమగుటచే అచ్చట స్థాపింపబడిన ఆ పతాకము పట్టణమునకే శోభాయమానముగ ఎగురుచుండెను. జాతీయపతాక స్వరూపము ప్రప్రథమమున తెలుగువాడగు పింగళి వెంకటేశ్వరులుగారు సూచించిరనియు, గాంధిగారు దీనినొక జాతీయచిహ్నముగ మనము బహుళీకరించి దానిద్వారా త్యాగానికి మనలను పురికొల్పి ఉత్సాహము కల్గించిరనియు, దానికి ఇతర స్వతంత్రదేశముల పతాకములకు సమానమైన స్థానము కల్పించుట మన ధర్మమని వాచ్చరించిరి.

ఆహ్వానము

అనంతపురం జిల్లాబోర్డుసభ్యుడగు శ్రీ టి. రామచంద్రారెడ్డిగారు ప్రతినిధులకును, ప్రేక్షకులకును సహృదయముతో స్వాగత మర్పించుచు ఈవిధముగా తెలిపిరి.

దేశపు ఆర్థికస్థితి

జాతీయపరిశ్రమలఅభివృద్ధికి ఆటంకముకల్గుటచే జనసామాన్యపు ఆర్థికస్థితి కృంగిపోయినది. పరిశ్రమలలో తయారైన వస్తువుల ధర పెరిగినది. వ్యావసాయిక పదార్థముల ధరలు కంట్రోలు చేయబడుచున్నవి. ఇందువల్ల రైతులూ కూలీలు బాధపడుచున్నారు.

జాతీయముగా సామ్రాజ్యతత్వ వ్యతిరేకసంఘము లన్నిటిలోను సంచలనము కలిగి చక్కని నిర్మాణముతో ప్రయత్నించుచున్నారు. సంఘీన ప్రజలు కూడా తమపాత్ర నిర్వహిస్తూనున్నారు. కాబట్టి ఈ నూతనభావపరిణామాన్ని గమనించి, జాతీయశక్తులన్నిటినీ కూడగట్టుకొని కార్యక్రమం నిర్ణయించుకోవలెను. వ్యక్తిసత్యాగ్రహములో అందరికీ తావుండదు గనుక, దాన్ని ప్రజాపోరాటముగా మార్చనిపట్ల, రాజకీయ దారితీయును. కాబట్టి సమష్టిసత్యాగ్రహ మవసరమని నా భావన. మనము రైతులు కార్మికులు మొదలగువారి వాంఛలనూ, ప్రజాపరిషత్తు ఏర్పడవలెననీ ప్రచారము చేయవలెను" అని తెల్పుచూ, గోపాలరెడ్డిగారిని సభాప్రారంభము చేయగోరిరి.

ప్రారంభోపన్యాసము

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభను ప్రారంభించుచు ఇట్లు ఉపన్యసించిరి. ఈ సభ ఊహించినంతకంటే జయప్రదంగా సాగించుచున్నయువకుల ఉత్సాహమునకు ఆశ్చర్యము గుచున్నది. స్వాతంత్ర్యోద్యమ ప్రారంభముతో ప్రతిచోటా యిట్టి ఉత్సాహమే గోచరించుచున్నది.

1929-30 సంవత్సరముల నుండి యువకసంఘములు స్థాపింపబడి జాతీయోద్యమములో కాంగ్రెసునకెంతో సహాయకారిగా పనిచేసినవి. దేశము దానివల్ల బాగుపడినది. జైళ్లకు నూకటంతో దేశములో నిరాశ గలుగలేదని మనకు తెలుసును. కనుక నిర్బంధవిధానములకు జడియక సంఘసమావేశములు సాలీనా పట్టుదలతో సాగించవలెను. యువకసంఘములకు ప్రత్యేక కార్యక్రమ నిర్ణయము అవశ్యము. అవి కాంగ్రెసుసంస్థతో ఏకీభవించి స్వలింత్రసంగ్రామములో ముందుకు నడువవలెను. యువజనోద్యమము కాంగ్రెసునకు వ్యతిరేకమని బయలుదేరినభావము వీరు కాంగ్రెసు పెద్దల చర్యలను విమర్శించుటతో ఏర్పడినది. కాబట్టి కేవలము విమర్శతోనే ఊరుకొనక కార్యక్రమమును ఆచరణలోనుంచి ఆదర్శప్రాయమును పోగొట్టవలెను. కాంగ్రెసు పతాకముక్రింద కాంగ్రెసుకీర్తనలతో పనిచేయు మీరు కాంగ్రెసు నాయకులను తృణీకరించక సంపూర్ణ సహకారముతో మెలగవలెను. అదియునుగాక భావోద్రేకప్రకటనలతో స్లోగన్లతో కార్యముసాగదు. అట్టిభావమున్నిటిని ఏకముచేసుకొని ప్రతిఫలాపేక్షలేక నాయకత్వానికిలోబడి యువకసంఘములకు శిక్షణలేదను అపనిందపోల్గాక, నడుపుకొనవలెను. వృద్ధులకంటే యువకులే ధైర్యముతో ముందు నడువగలరు. మీనవ్యభావములన్నిటినీ, ప్రజలలోనికి జల్లుటకు తగిన సాహిత్యము ప్రచురించవలెను. పైవిధములుగానడుచుకొనుచు మీయుత్సాహము నింకా వృద్ధిచేసికొని స్వాతంత్ర్యమునకు పాటుపడవలెనని ఆశించుచు మీరిచ్చిన గౌరవమునకు కృతజ్ఞత తెల్పుచున్నాను."

అధ్యక్షోపన్యాసము

శ్రీ॥ జి. వెంకటరెడ్డి బి.ఏ బి.ఎల్ గారు అధ్యక్షతవహించి ఇట్లుపన్యసించిరి.

ప్రజాపరిపాలన

ప్రజలచే నెన్నుకొనబడిన యం. యల్. ఏ లు, డిస్ట్రిక్టుబోర్డు సభ్యులూ మొదలైన ప్రతినిధులను కాదని ప్రభుత్వము తన యిచ్ఛవచ్చినట్లు రాజ్య మొనర్చుచుండుట ప్రజాప్రభుత్వ విధానమా?

రైతులకుసహాయం

ఇవన్నీ యుద్ధమువలన మనల నెదుర్కొనే సమస్యలు. ఈసందర్భమున మనయువకులు రైతులకు సహకార మొనర్చవలెను. అంతకు పథ్యలనుపరింపవలసిన విధానములను కొన్నిటిని సూచించుచున్నాను. అధికారులీయుద్ధనిధులను ప్రోగుచేయునెడల రైతులపైనేయు ఒత్తిడిని గూర్చిన ప్రత్యేకవిషయములను నేకరించవలెను. జిల్లాకాంగ్రెసు కమిటీకి పంపి ఆ విషయమై తగిన యాందోళన చేయవలెను. అప్పుడు మనము ప్రభుత్వముతో వాని నాధారముగానొని సవాలుచేయుటకునీలుగుదును.

2. కేవలము స్వేచ్ఛతో బలవంతము నుపయోగించరాదని చెప్పవలెను. ఇందు మూలమున మనవారికి వైరోత్సాహములనిచ్చినవారమగుదుము.

3. ధరలకంట్రోలు పద్ధతివల్ల జరుగుచున్న అన్యాయమును వారికి బోధపరచవలెను.

రాజకీయము

ప్రజాప్రభుత్వమూ, వ్యక్తిస్వాతంత్ర్యమూ పేరుమాత్రమునైనా వుండినవి కూడా నామమాత్రావశిష్టతను కూడా కోల్పోయినవి. లాస్కీ చెప్పినట్లు ఇండియా ఒక నిర్బంధ కారాగారము కానున్నది.

జాతీయ సైన్యములోని వీరసైనికాగ్రేసరు లెందరో నిరంతరము నిర్బంధములపాలు నేరుబడుచున్నారు.

మహాత్మాజీ వ్యక్తిసత్యాగ్రహమును ఆరంభింపనే ఆరంభించినాడు. దేశము సంధిద్వారస్థలో నున్నది. ఈ పరిస్థితులు మనల నెటకు గొంపోవును? మన భావిగతి ఏమికానున్నది? మన మీ దాస్యశృంఖలములనుండి విముక్తులముకాగలమా? కాకయీ ఉద్యమము కూడ కూలిపోవునా? ఈ సమస్యలను మనమెంతో ధీరత్వమున నెదుర్కొనవలసియున్నది. ఇందు భావశబలతకుగానీ, భయమునకుగానీ తావుండరాదు. మనమీ సమస్యలను వివిధవిధముల నర్థము లిచ్చుకొనవచ్చును. కాని అది వ్యక్తి ఆలోచనాశక్తికి చిహ్నము. మన మీ విషయముల నెల్ల హృదయములనిచ్చి దాపరికములేక చర్చించుకొందము.

చర్చానంతర మొకనిర్ణయమునకుదిగి ఒక చక్కని కార్యప్రణాళిక నేర్పరచుకొని ఏకైక దీక్షతో పనిచేయుదుము.

ఇందుకై మనమిచట సమావేశమైనాము. మన మందరమూ సంపూర్ణ స్వాతంత్ర్యమే మన ఆదర్శమనుముఖ్యవిషయములో మాత్రము ఏకాభిప్రాయము కల్గియున్నాము. స్వతంత్రభారతములూ శాఖలూనునకవసరములేదు.

ఈ ఆదర్శమును మనసున నుంచుకొని అందుకు దేశము నాయత్తము సేయుటకై ప్రారంభింపబడిన స్వాతంత్ర్య ఉద్యమమునకు సంసిద్ధులము కావలెను.

మహాత్ముని కార్యవిధానము మాకు నచ్చినా నచ్చకపోయినా వ్యక్తి సత్యాగ్రహము అల్పమనో, అధికమనో భావించిననూ మనమంతరమూ యేకమై హిందూదేశమును స్వతంత్ర జాతిగా చేయగల్గుదుము గాక అని ఆశించుచున్నాము.

సభలద్వారా, ఉపన్యాసాలద్వారా, చర్చాసంఘములద్వారా, కాంగ్రెసు కరపత్రముల పంచిపెట్టుటద్వారా, కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లీ, పంచాయితీరాజ్యము, పీనినిగూర్చి ఈ యుద్ధం విషయములో కాంగ్రెసెందుకు వ్యతిరేకించుచున్నదో తెలియచేయవలెను. ఈ రాజకీయోద్యమము జనసామాన్యపు ఆర్థిక దుర్భరదాస్యము నెట్లువదలింపగలదో వెల్లడిచేయవలెను.

యువకులే యిందుకర్హులు. ఇతరదేశములవు చూడండి. స్వేచ్ఛాజ్వాల కాహుతి యవుతూన్న యువజనులను మఱచిపోకండి. దేశదేశాలా యీనాడు తమ స్వతంత్రాన్ని నిలుపుకొనుటకు యెట్లు తమ సర్వస్వ త్యాగానికి వెనుదీయకున్నారో గమనించండి.

మన జిల్లాలోని యువతీ యువకులుకూడా రాబోవు జాతీయోద్యమమున తగినపాత్రను వహించగల రను ధైర్యము నాకున్నది.

మీరిట్టి కష్టపరిస్థితిలో నన్ను అధ్యక్షుని చేసినందుకు కృతజ్ఞుడను. ఈ భారమునకు నేనర్హుడ గాకున్నను తమ యాజ్ఞాపాలనమే నాధర్మమని భావించితిని.

* * *

తీర్మానములు

మహాసభలో ఈక్రింతితీర్మానాలు ఆమోదింపబడెను:—

1. గాంధిమహాత్ముని నాయకత్వము పైననూ కాంగ్రెసువారవలంబించుచున్న పద్ధతిపైననూ సంపూర్ణవిశ్వాసము ప్రకటించుచున్నాము" అనుతీర్మానమును శ్రీ సంజీవరెడ్డిగారు ప్రతిపాదించి అభిప్రాయ భేదాలున్నా నాయకునిపై విశ్వాసం లేకపోతే ముందుకు జరుగుట కష్టము గనుక సభ్యులందరూ ఏకాభిప్రాయముగా తీర్మానము నామోదింపగోరిరి.

తీర్మానమును హెచ్. నరసింగరావుగారు బలపరిచిరి.

టి. నాగిరెడ్డి బి. ఎ. గారు తీర్మానమునకు భంగము కాకుండా "వ్యక్తిగత సత్యాగ్రహము, సమష్టి సత్యాగ్రహము గామార్చి, కార్మిక కర్షక, యువజన, విద్యార్థిసంఘములన్నీ అందులో పాల్గొనునట్లు చేయవలెనని మననాయకులద్వారా గాంధిగారికి తెలియపరచవలెనని" చేర్చగోరిరి. దానిని విశ్వా॥ విశ్వంగారు బలపరిచిరి. గడచిన ఉద్యమములనుండి చేటివరకు ప్రజలలో గల్గిన చైతన్యంవల్ల ప్రజలు ఉత్సాహముతోనున్నారు గనుక వీరినందరినీ కూడగట్టుకొని ఉద్యమము సాగించవలెనని కోరిరి.

ఆమోదము మెంటును శ్రీ. యస్. శ్రీరాం బి. ఎస్. సి, శంకర నారాయణ సప్త, యం. సి. నరసింహులు మొదలగువారు తీవ్రముగా ప్రతిఘటించియూ కేవలము జైళ్లకు వెళ్లు కుతూహలము కంటే ఆయన చూపిన కార్యక్రమము నిర్వహించుటతోగూడ స్వతంత్ర పోరాటము సాగుననియు, వ్యక్తిసత్యాగ్రహము సమష్టిగా మారవచ్చునని ఆయనయే తెల్పియున్నాడుగాన అమోదుమెంటు అనవసరమని తెల్పిరి.

తీర్మానముపై నాలుగు కాలము చర్చ జరిగిన తర్వాత సంజీవరెడ్డిగారి తీర్మానమే అధిక సంఖ్యచే ఆమోదింపబడెను.

(2) అనంతపురం కాలేజి లోకల్ డిస్ట్రిక్టు కాలేజి అను నామము తొలగించి రాయల సీమ కళాశాలయని నామకరణము చేయవలసి నదిగా కోరుచు మరియొక తీర్మానము చదివెను.

NEW BED ROOM PHOTOS

Real Bed Room Photos of most charming young girls of French, English and Indian ages between 15 and 18, liable to be seen in loneliness. Now at half price Rs. 5/8/- per hundred and Rs. 1/10/- for 25 photo cards. Postage extra. Orders for 100 photo cards at a time postage free.

A HUNDRED WAYS OF KISSING GIRLS: contains history of the kiss with 16 full plate photos with a picture of a girl who has never been kissed. Price Rs. 1/4/- Postage extra.

FRENCH PHOTO MART
P. O. Box 12 (A. P. D.) AMRITSAR (India.)

సొగసై ఆరోగ్యమైన



వెంట్రుకలను పొందుటకు సులభసాధనము

1 తలదువ్వుకొనుటకు ముందు కొంచెము "వాస్‌లైన్" పొమేడు రాచుకొని, మీవెంట్రుకలను పొగసుగా నుంచుకొనుడు.

2 "వాస్‌లైన్" వెంట్రుకలకు హాని కలిగించదు. తలపై తడిలేకుండ నెరిసిపోవు పదార్థము లేవి ఇందులేవు.

ఇది రెండువిధములుగా తోడ్పడును. లేపటి ఉదయమునుండియే మీవి వెంట్రుక లేవిధముగా అభివృద్ధిగాంచునో గమనింపుడు. నేడే "వాస్‌లైన్" పొమేడు జాడీకొనుడు.

లైంజూను,
గ్లిసెరీను

చల్లదనమునిచ్చు సువాసనగల లైంక్రీము
ఎటువంటి బిరుసు వెంట్రుకల
నైనా వంచును
సువాసనగలది - జిడ్డులేనిది

BENGAL CHEMICAL,
CALCUTTA : : BOMBAY.

మద్రాసు ఏజంట్లు:
ఎన్. దేశాయ్ గాండర్ అండ్ కో,
41, బందరు వీధి.

యీ రాత్రి
దగ్గు వచ్చునట్టి

ఛేంబర్లేన్స్ దగ్గు నివారిణితోటి ఆ దగ్గు బాధను త్వరగా, నిశ్చయముగా తొలగింపుము. ఛేంబర్లేన్ మందును వాడిన తక్షణమే, కఫము తెగి, వూపిరి తిత్తులు శుభ్రపడి శ్వాసకోశములకు చారివిడుచును. హాయిగా, గాలిని పీల్చుటకు వీలగును.

ఛేంబర్లేన్ అవుషధమును, యీరోజు ననే తప్పక కొనుడు.

మామూలు ధరలకే దొరకును.

Z56

ఛేంబర్లేన్సు దగ్గు నివారిణి.

ఫ్రాన్సు జర్మనీ పక్షమున
యుద్ధమునకు దిగునా?

ఆంధ్రపత్రిక

1940 సం. అక్టోబరు 23 తేది బుధవారము

మలబార్ వీణాసబ్బు

సత్యము - అహింస

రాజకీయములలో తారకమంత్రమైనవి

మహాత్ముని నాయకత్వము - అనంతపురంసభలో డాక్టరు పట్టాభిగారి ప్రశంస

అనంతపురము, అక్టోబరు 20:— అనంతపురములో జరుగుచున్న నివిధసమావేశములకై అనేకమంది నాయకులను, జాతీయోద్యమ విచారములను నాయకులనుండి గ్రహించుటకై మండలాంతరాభ్యాగములనుండి ఉత్సుకతతో అనేకమంది ప్రజాసామాన్యమును వచ్చియుండుటచే గాజీయవాతావరణము పెంపొందించి ప్రజలకు విజ్ఞానాభివృద్ధి కర్గించుటకు మండల కాంగ్రెసు సంఘమువారు దినదినమూ సఫలురగుచు ఉపన్యాసముల మూలముగ ప్రబోధము గర్గించుచున్నారు. అదేవిధముగ నిన్నసాయంకాలము బ్యాంకువద్ద బ్రహ్మాండమగు సభజరిగెను కాంగ్రెసు ఆఫీసు వద్ద నుండి ఉత్సవముతోవచ్చి ప్రజలు మైదానం పట్టకుండా సమావేశమైరి. జిల్లాకాంగ్రెసు కార్యదర్శి విద్వాన్ విశ్వంగారి అధ్యక్షతన శ్రీ కేసువరపు రామదాసు పంతులుగారు ఉపన్యసించిన తర్వాత డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు సమాజమును అనర్థకరభారతో నిమయములన్నియు వ్యాధిగ్రస్తమగునట్లు సవివరముగా ఇట్లుపన్యసించిరి.

పరరాజ్యపాలనలో ప్రజలకు కలిగినకష్టముల ఫలితముగా స్వాతంత్ర్య జ్వాలబయలుదేరిన నాటినుండి ప్రజాహృదయములలో రగుల్కొని యేయేసమములలో ప్రకటింపబడినయు పరదేశ నాగరకత విద్య, భావములు అనుకరించుటచే ప్రాచ్య నాగరక సౌభాగ్యములు పాడయి పల్లెలన్నియు కళాహీనములయినప్పుడు ప్రజలు మేల్కాంచి ఆదాస్యమునుండి విముక్తిబడయుటకై ప్రయత్నించు సమయమున గాంధిగారు ఆఫ్రికా నుండి వచ్చి నాయకత్వము వహించి ఈదాస్య భావములకు మూలకారణములను పరవిద్య, కోర్టులు, భాషా సభేదము అను మూడిటిని ప్రప్రథమముగ బహిష్కరించిరి. ఐకమత్యభంగమునకు కారణములను మతి వర్ణవిద్వేషములను బాపుటకై అస్పృశ్యతా నివారణకు హిందూ ముస్లిం సఖ్యతకు అనేకమార్లు ప్రాయోపవేశమునకు గూడ ప్రయత్నించి సంఘములో వారికొక స్థానము కల్పించి అభ్యుదయము కలిగించిరి.

ఖద్దరు దేశీయపరిశ్రమలను ప్రోత్సహించి నిరుద్యోగ సమస్య బోగాట్టి వృత్తివిద్యలకు పునర్జీవనమిచ్చి పల్లెలకు అన్నవస్త్రములు సులభముగ లభ్యమగు ఆస్కారము కల్గించి పల్లెలనుండి పారిపోవు ధన ప్రవాహమును అరికట్ట జూచుచున్నాడు. సత్య అహింసలను రాజకీయములలో తారకమంత్రముగా జొప్పించి ప్రపంచ శాంతి స్థాపనకే అగ్రస్థానము సంపాదించి పాశ్చాత్య దేశ ప్రముఖులు గూడ యీయన పక్ష దృష్టి నిలుపగలట్లు చేసెను. ఇతరులకు కష్టము కలిగింపరాదను కారణముతో దేశీయంతయు సత్యాగ్రహోద్యమమైయున్నను వ్యక్తి సత్యాగ్రహమునకే నిశ్చయించి మహానాయకులందరిని త్రోసిరాజుచేసి తన సిద్ధాంతములకు అణురేణువుకూడ జవదాటని, పేరుప్రతిష్ఠలులేని, భావేగారిని ఆ కార్యమునకు నియమించి తద్వారా తన సిద్ధాంత ప్రాబల్యమును విశ్వవ్యాప్తి గావించుచున్నాడు.

ఈ విధముగా జాతీయ కార్యక్రమములకు పల్లెలను పునాదులుగా చేసుకొని ప్రజలకు కూడు గుడ్డ గలిగించి, మతైక్యత ప్రతిష్ఠించుటకును, స్వదేశవస్తువులు, వృత్తివిద్యలు, మొదలగు వాటిపై అభిరుచి కలిగించి హింసాపద్ధతిపట్ల శాంతిచేకూరునని బ్రిటిషువారికై ధైర్యముతో చెప్పగల్గిన మహామహుని నాయకత్వము మన కమ్మట మహాదాభ్యగ్యము గనుక ఆయన కార్యప్రణాళికయందు విశ్వాసముంచి, ఆయన ఆజ్ఞలను శిరసావహించుచు జాతీయోద్యమమునకు యథాశక్తి తోడ్పడుచుండినయెడల స్వరాజ్య ప్రాప్తి సత్వరముగనే గల్గునని తెలియచేసిరి.

ఈదినము తెల్లవారుజామున జాతీయగీతములతో యువకులు విద్యార్థులు పురవీధులలో తిరిగి ప్రభాతభేరి జరిపిరి.

* * *

బహిరంగసభ

అనంతపురం, అక్టోబరు 21:— నేను పాయంకాలము ఏడుగంటలకు శ్రీ కె. కోటిరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను. శ్రీయుతులు కళా వెంకటరావు కాళేశ్వరరావుగారు ఇప్పుడు జరుగుచుండు యుద్ధమునకు పడిన బీజములు మొదలు నేటివరకును జరిగిన సంఘటనలను గూర్చియు భారత రాజకీయములలో గాంధిగారికి గల్గిన పలుకుబడి, ఆయన ఉద్యమములో గల ప్రత్యేకత, దానిశక్తి, ఫలితములుగూర్చి వివరించుచు అట్టివాడు మనకు నాయకుడగుట మన భాగ్యమనియు, ప్రజలందరూ ఆయన ఆజ్ఞల జవదాటక ఆయన విధించిన మేరకు ఖద్దరుధరించి దేశీయ వస్తువులను, పరిశ్రమలను ప్రోత్సహింపవలెనని కోరిరి.

మదరాసులో దీపాలనియమము

దీపాలకాంతి ఇండ్లవెలుపలకు కనుపడకూడదు

మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మదరాసు, అక్టోబరు 22:— మదరాసు, ప్రభుత్వంవారు యీదినవ ప్రకటన గావించిరి:— నవంబరు 1-వ తేదినుండి మదరాసు ఫోర్టెసు ఆవరణయందు ప్రజలందరు యీనియమములను అనుసరించవలెను. దీపాలు ఆర్పివేయడము జరుగదు. దీపాలు తగ్గించడమే జరగును. నగరంలో కాంతివెలుపలకు మారానికి అనుపడకుండుటకే యిది ఉద్దేశింపబడినది. అందుకొరకు కిటికీలు తలుపులు మూసివేయనవసరం లేదని భవనముల వెలుపలను వరండాలపైనుండు దీపములన్నింటికి ముసుపులువేసి వాటి కాంతి యింటికిమాత్రమే ఆపడి, యింటి వెలుపలకు అనుపడకుండునట్లు చేయవలెను. వరండాలపై నీలిబల్బులు పెట్టిన బాగుండును. సముద్రంలోనికి కనబడు కిటికీలన్ని తెరలతో మూసుకోవలెను. ఇండ్లలో దీపాలు తగ్గించుకొని యిబ్బందిపడ నవసరం లేదు.

దుకాణములందు ప్రదర్శనపు కిటికీలందు గూడ నీలిబల్బు లేదా దీపం కనబడకుండా కాంతియిచ్చు దీపాలు ఉంచవచ్చు.

కర్మాగారములందు పెద్దప్లాషు లైటులు ఉపయోగింపరాదు. అని. వెలిగించుట అవసరమునుబట్టి అద్దాలకు నీలిరంగు పూయవలెను. ఉత్సవాలు పెండ్లిండ్లు మున్నగువానికి మినహాయింపులేదు. అన్ని యీనియమములకు లోబడియే జరుగవలెను.

బొంబాయిలో యిట్టి నియమములే ప్రజల సహకారముపై సంతృప్తికరముగ కొనసాగుచున్నవి. కావున మదరాసులోగూడ అట్లే కొనసాగగలవు. రైళ్లలో దీపాలనియమములు ఇండియాప్రభుత్వమువారు చేయవలసియుండును. మోటారుకారు పెద్ద దీపాలకు గోధుమవర్ణం కాగితం అంటించవలెను. లేదా పోలీసు కమిషనరుకి సంతృప్తికరమగు యింకే మార్గమయిన అనుసరించవచ్చును.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము

—(*)—

కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘములను గురించిన తీర్మానము ఉపసంహరించుకొనబడెను

అనంతపురము, అక్టోబరు 20:— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు నిన్న మధ్యాహ్నము రాత్రి కూడా సంయుక్త కార్యదర్శిగారగు శ్రీ యన్. సంజీవరెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానమును తర్జనభర్జనలతో తిరస్కరించుకొనిరి. కృష్ణాజిల్లాలోనుండు రెండు కాంగ్రెసు సంఘము లనవసరము గనుక వాటి రెంటినీ కలిపివేయవలసినదిగా ఆయన కోరెను. కాని, పభ్యులకోరికమైన కడకు ప్రతిపాదనమును సంజీవరెడ్డిగారు ఉపసంహరించుకొనిరి. ఈ విషయమై నాయకుల అభిప్రాయము కూడ కనుగొనబడెను.

రాష్ట్రసంఘపు బడ్జెటు ప్రతిపాదనలో చాల భాగము తగ్గించినతర్వాత ఆమోదింపబడెను. (స్వ. వి.)

డి. రామలింగారెడ్డి విడుదలచేయబడుట

వేలూరు, అక్టోబరు 21 — శ్రీ డి. రామలింగారెడ్డిగారు కాంగ్రెసు యం. యల్. ఏ. గత జూలై 23వతేదీ భారతిపురం (చెయ్యూర్)లో ఆక్షేపణీయముగ ఉపన్యాసమిచ్చి రక్షణదేశరక్షణనిబంధనలక్రింద వారిపై వేయబడిన కేసులో చెయ్యూర్ సబుడివిజనలు మేజస్ట్రేటు శ్రీ యన్. రాజం అయ్యరుగారు శ్రీ రామలింగారెడ్డిగారిని వదలివేయుచూ కేసును త్రోసివేసిరి. మేజస్ట్రేటు నేటిమధ్యాహ్నం 2-30 గంటలకు చెయ్యూర్‌లో తీర్పు చెప్పెను. శ్రీ రెడ్డిగారు పలికినట్లు ప్రాసిక్యూషను ఆరోపణలో దెలుపబడిన పదాలు, ఋజువుచేయబడలేదని మేజస్ట్రేటు అభిప్రాయపడెను. (ఒ. వి.)

కాలపురుషుడు తన సృష్టికర్తను మరచిపోవును...

కాలపురుషుడు తన సృష్టికర్తను మరచిపోవునప్పుడే ఫేవర్‌లూబా గడియారము చెడిపోవును. ప్రసిద్ధిగాంచిన ఈ స్టోరు పూర్తి గుడి మీరు కొని ప్రతి మాడెల్ చాల నమ్మకముగా పనిచేయును. నిరాటంకముగా పెట్టి సంవత్సరములు మీకు అఖండమైన సేవచేయును.

Favre Leuba AND COMPANY LTD.

రిపేరు చేయించవలసిన గడియారము మీకుండిన దానిని ఫేవర్ లూబా కంపుడు. రిపేరు డిపార్టుమెంటు స్విస్ ప్రవీణుల పరిశీలనక్రింద జరుగును.

బొంబాయి ★ కలకత్తా ★ రంగూన్

25—10—40 విడుదల - - - అన్ని కేంద్రాలలోను ఒకేసారి విడుదల

జయా ఫిలిమ్సువారి దీపావళి కానుక

భారతనారీ పాతివ్రత్యపవిత్రతను చాటు సాంఘిక చిత్రము

జీవనజ్యోతి

కృష్ణవేణి, నారాయణరావు, కమల, కుంపట్ల, ఉషారాణి నటించినది

పాశ్చాత్య - భారత నాగరికతల సంఘర్షణ, హైందవనారీ భర్తృసేవాతత్పరతకు - నవనాగరికతావలంబన నారీమణికి వ్యత్యాసము, సుఖదుఃఖములకు పర్యవసానము, కడుపుకు కూడులేనికాలములో - - కన్నబిడ్డల పోషణకై తల్లియిక్కట్లు. భారతదేశవిముక్తికి చేతివరిశ్రమల ఆవశ్యకత - - ఇవేకాదు :

ఇంకెన్నియో, సమస్యలను సాధించిన

నవయుగ సాంఘిక చిత్రము

మీ మీ నగరములలో విడుదలతేదికై నిరీక్షింపుడు!

బెజవాడ:	-	మారుతి సినిమా
నెల్లూరు:	-	వినాయక టాకీస్
ఏలూరు:	-	రామకృష్ణ టాకీస్
రాజమండ్రి:	-	జయ టాకీస్
కాకినాడ:	-	మెజస్టిక్ టాకీస్
సికింద్రాబాద్:	-	ఇందిర టాకీస్

1—11—40 విడుదల

గుంటూరు:	-	సరస్వతీ టాకీస్
విజయనగరం:	-	శ్రీకృష్ణ సినిమా

For particulars:—

JAYA FIMS LTD.,
MYLAPORE, MADRAS.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 6 & 7, Thamou Chetty Street, Madras.